RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

గురువారం 11.04.2024 | సంపుటి : 10 సంచిక : 272 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

కల్తీ కల్లు మత్తుకు చిత్తవుతున్న జనం..

బుగ్గి పాలవుతున్న బడుగుల బతుకులు

- కృత్రిమ రసాయనాల నుంచి విముక్తం కల్పించాలి
- సొంత జిల్లావాసి సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల వేడుకోలు

రాజకీయనేతల కబంధ హస్తాల్లో విచ్చలవిడి వ్యాపారం

గద్వాల జిల్లాలో పరాకాష్ఠకు చేరిన కల్తీకల్లు

మహబూబ్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన విష్ణు ప్రకాశ్ భూత్పూర్ మండలం అమిస్తాపూర్‌లో పోస్టల్ శాఖలో ఏబీపీఎంగా ఉద్యోగం చేస్తున్నాడు. ఆయన వింతవింతగా ప్రవర్తిస్తూ జిల్లా ఆస్పత్రిలో చేరాడు. చికిత్స అనంతరం వెంటనే అతన్ని వైద్యులు ఇంటికి పంపారు. మరుసటి రోజూ అలాగే ప్రవర్తించడంతో బంధువులు మళ్లీ ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు. అప్పట్నుంచీ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ మృతిచెందాడు. జడ్చర్ల మండలం మల్లెబోనిపల్లికి చెందిన రేణుక పరిస్థితి విషమంగా ఉండటంతో నిమ్స్‌కు తరలించారు. వైద్యులు పరీక్షించి మెటబాలిక్ ఎన్సెఫలోపతి లక్షణాలున్నాయని వెల్లడించారు. ఇలా ఎందరో మరెందరో కల్తీకల్లు కాటుకు బలయ్యారు.

మహబూబ్‌నగర్/ నారాయణపేట బ్యూరో, (జనంసాక్షి) : ఉమ్మడి పాలమూరు జిల్లాలో టీసీఎస్(డీపోలు) లైసెన్సుదారులు 312, టీఎఫ్‌టీ లైసెన్సు ఉన్న కల్లుగీత కార్మికులు 772 మంది ఉన్నారు. వారు మాత్రమే కల్లు విక్రయించవచ్చు. కానీ అనుమతుల కంటే పదింతలు అధికంగా కల్లు దుకాణాలు నడుస్తున్నాయి. క్లోరో హైడ్రేట్, అల్ఫాజోలం తదితరాలతో తయారు చేసిన కల్లు కావడంతో ఒక్కసారి తాగిన వారు ఈ మత్తుకు అలవాటుపడుతున్నారు. బానిసలుగా మారి కల్లు తాగకపోతే వింతవింతగా ప్రవర్తిస్తున్నారు. ఈ మత్తు పదార్థాలను మోతాదుకు మించి కలిపిన కల్లును తాగిన వారు ప్రాణాలు పోతున్నాయి. 2020లో జడ్చర్ల

మిగతా 2లో..

ఒకప్పుడు వలసెల్లిన ప్రాంతం.. పొట్ట చేతపట్టు కుని బొంబాయి బస్సెక్కి పరాయి ప్రాంతంలో గోసపడ్డ జనం స్వరాష్ట్రంలో నెమ్మదిగా కుదురు కుంటున్న తరుణం.. అయినా పాలమూరును పట్టిపీడిస్తున్న సమస్యలనేకం! కల్తీ కల్లు అందులో ప్రధానం. రాష్ట్రంలో మూడో శాసనసభ కొలువుదీరింది. సభా నాయకుడు రేవంత్‌రెడ్డి పాలమూరు జిల్లావాడే కావడంతో ఇక్కడి ఈ ప్రధానమైన సమస్య కొలిక్కి వస్తుందా? రాజకీయ నేతల కబంధ హస్తాల్లో ఉన్న కల్లు పెంటల తాలూకు దాష్టీకాలు అరికట్టబడతాయా? అక్రమ పద్ధతుల్లో చేజిక్కించుకుని ప్రజల ప్రాణాల మీద కోట్ల రూపాయలు గడిస్తున్న మాఫియాపై ఉక్కుపాదం మోపుతారా? కండ్లన్నీ రేవంత్‌రెడ్డి సర్కారుపైనే..! ఆశలన్నీ సొంత ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రి మీదనే..!?

నారయణపేట జిల్లా కేంద్రంలోని ఓల్డ్ గంజ్ ప్రాంతంలో బుధవారం నాటి దృశ్యం

నారాయణపేట మండలం లింగంపల్లి గ్రామంలో గత నెల జరిగిన జాతర సందర్భంగా అక్కడ కల్లును తయారు చేస్తున్న దృశ్యం

గెలుపే లక్ష్యంగా పనిచేయండి

భువనగిరి నాయకులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం

హైదరాబాద్(జనంసాక్షి): భువనగిరి పార్లమెంట్ ని యోజకవర్గ ముఖ్యనేతల సమావేశం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసంలో జరగగా సిఎం రేవంత్ తదితరులు పాల్గొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం కోసం చేప ట్టాల్సిన కార్యాచరణ, ఎన్నికల ప్రచార కార్యక్రమాలపై నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈనెల 21న నామినేషన్ వేయనున్న నేపథ్యంలో అదే రోజు భువనగిరిలో బహిరంగ సభ నిర్వహించాలని సీఎం సూ చించారు. మే తొలి వారంలో నిర్వహించే సభకు ప్రి యాంకగాంధీని ఆహ్వానిస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. గెలుపు కోసం ప్రజలను కలిసి నేరుగా ఓట్లు కోరాలని అన్నారు. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగ ఆముందుకు సా గాలన్నారు. మనం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజల ముందు పెట్టాలని సూచించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజగోపాల్‌రెడ్డి, లోక్‌సభ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కు మార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, న కిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఇబ్రహీంపట్నం ఎమ్మె ల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తోపాటు ముఖ్యనాయకులు హాజరయ్యారు. భువనగిరిలో చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపు కోసం నాయకులు , కార్యకర్తలు కృషి చేయాలని సీఎం కోరారు.

ఆప్ మంత్రి రాజీనామా

9లో

నేడు 'ఈద్ ఉల్ ఫితర్'

ముస్లిం సోదరులకు సీఎం రంజాన్ శుభాకాంక్షలు

హైదరాబాద్(జనంసాక్షి):రంజాన్ సందర్భంగా రాష్ట్రంలోని ముస్లిం సోదరులందరికీ సీఎం రేవంత్ రెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల

మిగతా 2లో..

టెట్ దరఖాస్తులు పొడిగింపు

20 వరకు కొనసాగిస్తూ ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్(జనంసాక్షి): టీఎస్ టెట్-2024కు దరఖాస్తు చేయలేకపోయినవారికి తెలంగాణ విద్యాశాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. టెట్ అప్లికేషన్ దరఖాస్తు సమర్పణ గడువును ఏప్రిల్ 20 వరకు పొడగిస్తున్నట్టు ప్రకటించింది. ఏప్రిల్ 11 నుంచి 20 వరకు అభ్యర్థులకు ఎడిట్ అప్షన్ ఇస్తున్నట్టుగా పేర్కొంది. ఈ మేరకు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్

మిగతా 2లో..

ఒక్కొక్కరుగా బయటకొస్తున్న బాధితులు

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక విషయాలు వెలుగులోకి

కేసులో రాధాకిషన్ రావుకు 12 వరకు రిమాండ్

హైదరాబాద్(జనంసాక్షి):ఫోన్ ట్యాపింగ్ కేసు టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావుకు ఈనెల 12 వరకు నాంపల్లి కోర్టు రిమాండ్ పొడిగించింది. నేటితో రాధాకిషన్ రావు కస్టడీ ముగియడంతో ఆయనను ఉదయం నాంపల్లి కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. దీంతో రాధాకిషన్‌కు ఈ నెల 12 వరకు రిమాండ్ కొనసాగిస్తున్నట్ల కోర్టు తెలిపింది. జైల్‌లో లైబ్రరీకి వెళ్లేందుకు అనుమతించడం లేదని ఈ సందర్భంగా కోర్టుకు రాధాకిషన్ తెలిపారు. జైల్ సూపరింటెండెంట్‌ను కూడా కలవనీయడం లేదని ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులను కోర్టు ప్రశ్నించింది. లైబ్రరీతో పాటు జైలు సూపరింటెండెంట్‌ను కలిసేలా అనుమతిస్తూ కోర్టు ఆదేశించింది. ఇక పోతే ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టు అయిన మాజీ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధా కిషన్ రావు బాధితులు ఒక్కొక్కరిగా బయటకొస్తున్నారు. 2024 ఏప్రిల్ 4 బుధవారం నాడు టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావు పై మరో కేసు నమోదైంది. క్రియా హెల్త్ కేర్ సంస్థ డైరెక్టర్లతో కలిసి తనపై ఉన్న షేర్లు

మిగతా 2లో..

పతంజలిపై సుప్రీం ఆగ్రహం

- బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణ క్షమాపణలు తిరస్కరణ
- చర్యలకు సిద్ధంగా ఉండండి
- ఘాటుగా హెచ్చరించిన ధర్మాసనం
- కరోనిల్ ప్రచారంపై పతంజలి ఆయుర్వేదంను అప్పట్లోనే హెచ్చరించాం: కేంద్రం

న్యూఢిల్లీ(జనంసాక్షి):తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసులో పతంజలి రెండోసారి క్షమాపణలు చెప్పడాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది, బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ దాఖలు చేసిన అఫిడవిట్ ను బుధవారం సుప్రీంకోర్టు కొట్టివేసింది. బాబా రామ్‌దేవ్ కోర్టు ధిక్కార చర్యలను తేలికగా తీసుకుంటు న్నారని సుప్రీం కోర్టు పేర్కొంది. తమ ఆదేశాలను పదేపదే ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించినందకు క్షమాపణ సరిపోదని.. కోర్టు ధిక్కరణ చర్యలకు సిద్ధంగా ఉండండని హిమా కోహ్లీ, అహ్సానుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం హెచ్చరించింది. వారి క్షమాపణలను అంగీకరించబోమని, చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది. వారివురు సమర్పించిన ప్రమాణ పత్రాలను జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది. ఈ కేసులో తాము ఉదారంగా వ్యవరించలేమంటూ స్పష్టంచేసింది. పతంజలి ధిక్కరణ కేసులో బుధవారం విచారణ సందర్భంగా న్యాయమూర్తులు మరికొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. మీరు కోర్టు పట్ల ఏ విధంగా అయితే అలక్ష్యంగా వ్యవహరించారో.. అలానే మీ క్షమాపణ పట్ల మేమెందుకు వ్యవహరించకూడదు? మీ క్షమాపణ మీద మాకు నమ్మకం లేదు. దాన్ని తిరస్కరిస్తున్నాం అని ధర్మాసనం పేర్కొంది. తమకు క్షమాపణలు చెప్పడానికి ముందే వారు తమ అఫిడవిట్లనను మీడియాకు పంపారు. నిన్న రాత్రి

మిగతా 2లో..

ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అవసరం మాకు లేదు

ఫోన్ ట్యాపింగ్ కాదు..మంచినీళ్లపై దృష్టి పెట్టండి

రాముడికి మొక్కుదాం..బిజెపిని తొక్కుదాం: కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి):రాముడు మాకు కూడా దేవుడే. రాముడికి మొక్కుదాం.. ఓటుతో ఎన్నికల్లో బీజేపీనీ తొక్కుదాం అంటూ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఘట్‌కేసర్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన ఖర్మ మాకు లేదు అన్నారు కేటీఆర్. ఫోన్ ట్యాపింగ్ మీద పెట్టిన శ్రద్ధ.. మంచినీళ్ల మీద పెట్టమని హితవు పలికారు. రైతు బంధు, దళిత బంధు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్, బతుకమ్మ చీరలు సహ అన్ని రద్దు చేశారని విమర్శించారు. రాహుల్ భారత్ జోడో యాత్ర అని దేశమంతా తిరుగుతుంటే రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ నా పెద్దన్న అంటారని ఎద్దేవా చేశారు. లిక్కర్ స్కామ్ జరగలేదని రాహుల్ అంటే లేదు లిక్కర్ స్కామ్ జరిగిందని రేవంత్ అంటున్నారని చెప్పారు. కాంగ్రెస్‌లో

మిగతా 9లో..

నెతన్యాహు వైఖరి సరికాదు

- గాజా విషయంలో ఆయన తప్పు చేస్తున్నాడు
- వెంటనే కాల్పులు విరమణ అమలు చేయండి
- ఇజ్రాయెల్‌కు అమెరికా అధ్యక్షుడు బైడెన్ హెచ్చరిక



వాషింగ్టన్(జనంసాక్షి):హమాస్ యుద్ధం మొదలుపెట్టినప్పటి నుంచి ఇజ్రాయెల్ తొలిసారి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ నుంచి తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. "నెతన్యాహూ గాజాలో తప్పు చేస్తున్నారు.ఆయన వైఖరిని నేను అంగీకరించను. ఆరు లేదా ఎనిమిది వారాలపాటు తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని నేను ఇజ్రాయెలీలను కోరుతున్నాను. ఈ సమయంలో శరణార్థులకు ఆహారం, ఔషధాలను సరఫరా చేయొచ్చు" అని ఓ టీవీ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత వారం జరిగిన డ్రోన్

మిగతా 2లో..

లాస్య నందిత సోదరికే టిక్కెట్

కంటోన్మెంట్‌కు నివేదిత పేరును ఖరారు చేసిన కేసీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సాయన్న మరో తనయ నివేదిత పేరును పార్టీ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. పార్టీ ముఖ్యులు, స్థానిక నేతలతో చర్చించిన అనంతరం దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు నివేదితను అభ్యర్థిగా ప్రకటించినట్లుగా బీఆర్ఎస్ పార్టీ అధికారిక ప్రకటన చేసింది.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే లాస్య నందిత మరణంతో ఆ స్థానంలో ఉప ఎన్నిక వచ్చిన సంగతి తెలిసిందే. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే జి.సాయన్న కుమార్తె నివేదిత. 2023 ఫిబ్రవరిలో సాయన్న కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. 2023 నవంబరులో జరిగిన తెలంగాణ

మిగతా 9లో..

డీఎంకే, కాంగ్రెస్‌లవి విద్వేషపు రాజకీయాలట!

తమిళనాడు ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ వ్యాఖ్య

చెన్నై(జనంసాక్షి): తమిళనాడు అధికార పార్టీ డీఎంకేపై ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీ ఎప్పుడూ ద్వేషపూరిత, విభజన రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలోని మెట్టుపాలయంలో భాజపా ఏర్పాటుచేసిన ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. ఈసందర్భంగా అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష 'ఇండియా' కూటమిపైనా విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. డీఎంకే అహంకారంలో మునిగిపోయిందని మోదీ ఆరోపించారు. ఆ పార్టీ.. 'ఇండియా' కూటమి అజెండా ఒక్కటేనన్నారు. "రాష్ట్ర భాజపా అధ్యక్షుడు అన్నమలై గురించి ప్రశ్నించగా.. డీఎంకే నేత ఒకరు అహంకారంతో మాట్లాడారు. ఆయన అవమానకర వ్యాఖ్యలు తమిళ సంస్కృతికి విరుద్ధం. ఈ దురహంకారానికి ప్రజలు ఎప్పటికీ మద్దతు తెలపరు. డీఎంకే విభజన రాజకీయాల వైపే మొగ్గు చూపుతోంది. రాష్ట్రాభివృద్ధిపై ధ్యాసే లేదు. ఎన్డీయే ప్రభుత్వం నీలగిరి అభివృద్ధికి మరింత కృషి చేస్తుంది" అని మోదీ హామీ ఇచ్చారు.భాజపా ప్రభుత్వం రాష్ట్రంలో డిఫెన్స్ కారిడార్లను నిర్మిస్తోంది. విభజన

మిగతా 9లో..

సీబీఐ విచారణపై

కవిత పిటిషన్

26కు వాయిదా వేసిన కోర్టు

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సీబీఐ ఇంటరాగేషన్ చేయడాన్ని కవిత తరపు న్యాయవాదులు తప్పుబట్టారు. సీబీఐ ప్రశ్నించడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై బుధవారం కోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై 26న సీబీఐ ప్రత్యేక కోర్టులో విచారణ జరుగనుంది. ఇప్పటికే

మిగతా 2లో..

అరెస్టుపై సుప్రీంలో కేజ్రీవాల్ సవాల్

లాయర్లను కలిసేందుకు అదనపు సమయం కోరిన ఢిల్లీ సీఎం

కేజ్రీవాల్ అభ్యర్థనను తోసిపుచ్చిన రౌస్ అవెన్యూ కోర్టు

కేజ్రీవాల్‌ను తొలగించాలన్న పిటిషన్ కొట్టేసిన దిల్లీ హైకోర్టు

ఇదేమీ 'జేమ్స్ బాండ్' సినిమా సీక్వెల్‌కాదని ఆగ్రహం

ఢిల్లీ(జనంసాక్షి):మద్యం కుంభకోణంతో సంబంధం ఉన్న మనీలాండరింగ్ కేసులో ఈడీ తనను అరెస్టు చేయడాన్ని సమర్థిస్తూ హైకోర్టు వెలువరించిన తీర్పును దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు.ఈ మేరకు అత్యున్నత న్యాయస్థానంలో వ్యాజ్యం దాఖలు చేసినట్లు ఆయన తరఫున

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
11.04.2024

ప్రభుత్వ అధికార లాంఛనాలతో రాజీవ్ రతన్ అంత్యక్రియలు

హాజరై నివాళులర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): గుండెపోటుతో హఠాన్మరణం చెందిన తెలంగాణ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ రాజీవ్‌రతన్ అంత్యక్రియలు ముగిశాయి. జూబ్లీహిల్స్‌లోని మహా ప్రస్థానంలో ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించారు. అంతిమ సమస్కారాలకు సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు హాజరై నివాళులర్పించారు. రాజీవ్ రతన్ కుటుంబసభ్యులను సీఎం ఓదార్చారు. హైదరాబాద్ శివారులోని మహేశ్వరం మండలం తుమ్మలూరులోని మ్యాక్ బీటీఆర్ గేటెడ్ కమ్యూనిటీలో ఉంటున్న రాజీవ్ రతన్.. ఆయన కుమారుడితో కలిసి మంగళవారం ఉదయం జాగింగ్ కోసం బయటికి వెళ్లారు. 6.40 గంటల సమయంలో అస్వస్థతకు గురయ్యారు. విపరీతమైన గుండెనొప్పితో బాధపడుతున్న ఆయనకు కుమారుడు కార్డియో పల్మనరీ రిసిసిటేషన్(సీపీఆర్) చేసిన అనంతరం కొంతవరకు కోలుకున్నారు. మళ్లీ నొప్పి తీవ్రమవడంతో డ్రైవర్‌ను పిలిచి గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. అయితే తీవ్ర గుండెపోటుతో అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు. ఆయన ఆకస్మిక మరణం రాష్ట్ర పోలీస్ శాఖను తీవ్రగ్రాంతికి గురిచేసింది. రాజీవ్ రతన్‌కు పోలీస్‌శాఖలో ముక్కుసూటి అధికారిగా పేరుంది.

టెట్ దరఖాస్తులు పొడిగింపు

సర్క్యులర్ జారీ చేశారు. మార్చి 22న ప్రకటించిన నోటిఫికేషన్ ప్రకారం ఏప్రిల్ 10 అప్లికేషన్లకు గడువు ముగియాల్సి ఉంది. మార్చి 27న మొదలైన అప్లికేషన్లు బుధవారంతో ముగియాల్సి ఉంది. చివరి రోజున అప్లికేషన్లు కూడా ఎక్కువగా రావొచ్చని అంచనాలు వేశారు. అభ్యర్థి తాకిడి ఎక్కువగా ఉండొచ్చని భావించారు. అయితే గడువు పొడగిస్తున్నట్టు తెలంగాణ విద్యాశాఖ ప్రకటించడంతో ఇప్పటికే ఆలస్యమైన అభ్యర్థులు ఊపిరిపీల్చుకున్నారు. అభ్యర్థులు తెలంగాణ గవర్నమెంట్ ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. కాగా షెడ్యూల్ ప్రకారం మే 20 నుంచి జూన్ 3 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఫలితాలు జూన్ 12న వెలువడనున్నాయి. స

బీజేపీ మరో జాబితా విడుదల

చండీగఢ్ నుంచి అనుపమ్ ఖేర్ సతీమణి పోటీ

దిల్లీ(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికల నిమిత్తం మరికొన్ని స్థానాలకు భాజపా అభ్యర్థులను ప్రకటించింది. ఈ పదో జాబితాలో తొమ్మిది మంది అభ్యర్థుల పేర్లను విడుదల చేసింది. అసన్ సోల్ నుంచి ఎస్ఎస్ అహ్లూవాలియాను ఎంపిక చేసింది. అలాగే చండీగఢ్ సిట్టింగ్ ఎంపీ కిరణ్ ఖేర్‌ను తప్పించి.. ఆ స్థానంలో సంజయ్ టాండన్‌ను బరిలో నిలిపింది. కిరణ్ ప్రముఖ బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ సతీమణి. అలాగే మాజీ ప్రధాని చంద్రశేఖర్ కుమారుడు నీరజ్‌కు యూపీలోని బాలియా నుంచి టికెట్ దక్కింది. చండీగఢ్, అసన్‌సోల్‌తో సహా ఆ రాష్ట్రంలోని ఏడుస్థానాలకు అభ్యర్థులను ప్రకటిం చినట్లైంది. తొలుత పశ్చిమ్ బెంగాల్‌లోని అసన్‌సోల్ నుంచి పవన్‌సింగ్ పేరును ప్రకటించింది. అయితే ఆయన పాటలు మహిళల్ని అసభ్యకరంగా చిత్రీకరిం చేలా ఉంటున్నాయనే విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో ఆయనే పోటీ నుంచి వైదొలిగారు.

విపక్ష నేతలపై భాజపా కుట్ర

ఎన్ఐఏతో బీజేపీ నేతలు కుమ్మక్కయ్యారు
ఆ సంస్థ అధికారికి భాజపా పార్సిల్ అందజేసింది
త్వరలో ఆధారాలతో సుప్రీంను ఆశ్రయిస్తాం: అభిషేక్ బెనర్జీ

కోల్‌కతా(జనంసాక్షి): కేంద్రంలోని భాజపా ప్రభుత్వం తమ నేతలను లక్ష్యంగా చేసుకుందని తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. అందులోభాగంగా తమపై జాతీయ దర్యాప్తు సంస్థ ను ప్రయోగిస్తోందన్నారు. దానికి చెందిన ఓ అధికారితో భాజపా నాయకుడికి డీలింగ్ కుదిరిందన్నారు. ఓ పార్శిల్ చేతులు మారిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై తమ పార్టీ సాక్ష్యాధారాలతో త్వరలో సుప్రీంకోర్టును ఆశ్రయించనుందని తెలిపారు. టీఎంసీ నేతలపై కాషాయ పార్టీ కుట్ర పన్నుతోందన్నారు. "కోల్‌కతాలోని ఎన్ఐఏ అధికారి ఎస్పీ ధన్‌రామ్‌సింగ్‌ను ఇటీవల భాజపా నేత జితేంద్ర తివారీ కలిశారు. 52 నిమిషాల పాటు వారి భేటీ జరిగింది. ఆ ఇంటి లోపలికి వెళ్లే ముందు భాజపా నేత చేతిలో ఉన్న తెల్లటి పార్సిల్ ఉంది. సమావేశం తర్వాత నేత ఖాళీ చేతులతో బయటకు వచ్చారు. దీనికి సంబంధించిన ఆధారాలు మా వద్ద ఉన్నాయి. అధికారిని కలిసిన మర్నాడే ఎన్ఐఏ మా పార్టీ నాయకులకు నోటీసులు జారీ చేసింది.

సందేశ్‌ఖాలీ దుర్ఘటనలు

సిబిఐకి కేసు అప్పగిస్తూ హైకోర్టు ఆదేశాలు

కోల్‌కత(జనంసాక్షి): పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో మహిళలపై నేరాలు, బలవంతపు భూ కబ్జాల ఆరోపణలపై సిబిఐ దర్యాప్తునకు కలకత్తా హైకోర్టు బుధవారం ఆదేశించింది. సిబిఐ దర్యాప్తును న్యాయస్థానం పర్యవేక్షిస్తుందని చీఫ్ జస్టిస్ టిఎస్ వివజ్ఞానం నేతృత్వంలోని డివిజన్ బెంచ్ బుధవారం ప్రకటించింది. వ్యవసాయ భూములను చట్టవిరుద్ధంగా చేపల చెరువులుగా మార్చడంపై లోతుగా దర్యాప్తు జరిపి సమగ్ర నివేదికను సమర్పించాలని సిబిఐని డివిజన్ బెంచ్ ఆదేశించింది. మహిళలపై నేరాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై కూడా దర్యాప్తు జరిపి నివేదికను ఇవ్వాలని సిబిఐని కోరింది. కేసు తదుపరి విచారణను మే 2వ తేదీకి వాయిదా వేసిన డివిజన్ బెంచ్ ఆలోగా నివేదికను సమర్పించాలని సిబిఐని ఆదేశించింది. రేషన్ పంపిణీ కుంభకోణానికి సంబంధించిన కేసులో తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు షాజహాన్ షేక్‌ను ప్రశ్నించేందుకు జనవరి 5న సందేశ్‌ఖాలీకి వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారుల బృందంపై దాడి జరిగింది. తదనంతర పరిణామాల నేపథ్యంలో సందేశ్‌ఖాలీలో షాజహాన్ షేక్, అతని అనుచరులు అక్కడి మహిళలపై అత్యాచారాలకు, భూ కబ్జాలకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.

ఛత్తీస్‌గఢ్‌లో బస్సు బోల్తా.. 15మంది మృత్యువాత

రాయ్‌పూర్,ఏప్రిల్10(జనంసాక్షి): ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దుర్గ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కుమ్హారీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాప్రీం గ్రామ శివారులో మంగళవారం రాత్రి 8 గంటలకు ప్రైవేటు ఉద్యోగులతో వెళ్తున్న బస్సు గోతిలో పడింది. ఈ ప్రమాదంలో 15 మంది మృతి చెందగా పలువురు గాయపడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు.

జనంసాక్షి
అధికారంలో ఉన్నోళ్లదే పేటలో కల్లు దందా
• అగ్రిమెంట్ ఉన్నా లాక్కున్న అధికార పార్టీ నాయకులు
• అమోదయంలో సొసైటీ సభ్యుల
• కాంట్రాక్టర్ పునన్న రద్దయినా కొనసాగుతున్న వ్యవస్థ

జనంసాక్షి
నారాయణపేట కల్లు వ్యాపారం విచిత్రం
ఇచ్చట స్వచ్ఛమైన ఈత చెట్టు కల్లు
నీరా లభించును
• నీరా అమ్మేవి వాళ్ళే.. కల్లు అమ్మేవి వాళ్ళే
• పేరు నిజామే తెల్లబోయేలా పోతున్న కల్లు ఫైయిలు
• అనుమతులు ఉన్నవి నాలుగు కల్లు దుకాణాలు మాత్రమే
• ఫీలర్లే కల్లు దుకాణం, పల్లీలమ్మేవి ఎక్సైజ్ అధికారులు

నారాయణపేట కల్లు వ్యాపారం విచిత్రంగా సాగుతున్నది. పరిశుభ్రత లేకుండా కల్లు వ్యాపారం సాగిస్తున్నారు. నారాయణపేట జిల్లాలో అధికారుల పర్మిషన్ లేకుండా కల్లు వ్యాపారం సాగిస్తున్నారు. అంతే కాదు ఈ పేరు విచిత్రంగా గత అధికార పార్టీకి చెందిన నేతలు కల్లు వ్యాపారం సాగించగా అధికారులే స్వయం ప్రకటన లేకుండా అధికార పార్టీకి చెందిన నేతలు జనరంజకంగా లాభాలు కల్లు వ్యాపారం సాగిస్తున్నారు. అంతే కాదులెండి వారు విచిత్రమైన వ్యాపారం సాగిస్తున్నారు. వారు ప్రజలకు ప్రయోజనం చేసే స్వచ్ఛమైన నీరా అమ్మకుతున్నారు వారి రాజకీయ పార్టీ పెట్టి వ్యాపారం చేస్తున్నారు. విచిత్రంగా వారే అధికారులు కల్లు కల్లు వ్యాపారాన్ని సాగిస్తున్నారు. అసలుకే ఉన్న వారూగా దుకాణాలలో సాగిం చిన విధంగా దుకాణాలు తెరిచి మరీ కల్లు వ్యాపారం సాగిస్తున్నారు. దాంతో ఏం చెప్పిన బట్టే తెలియక కల్లు ప్రియులు అయోమయానికి గురి అవుతున్నారు. ఇలా అధిక కల్లు దుకాణాలలో కల్లు వ్యాపారాన్ని సాగిస్తున్న ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నప్పటికీ అధికారులు చూస్తూనే ఉన్నారు. అంతే కాకుండా కల్లు వ్యవస్థలో అమ్మకపడుతున్నారని చెబుతూ కల్లు ప్రియులు మత్తు కల్లు తాగి ఇంటికి వెళ్లి పడుకుంటే మత్తు కల్లు తాగిన వారు ఇంటికి వెళ్లి పడుకుంటే

మతం వ్యక్తిగతం..
జనహితమే సమ్మతం!

- చేవెళ్ల నియోజకవర్గంలో హిందూ ముస్లిం భాయి భాయి
- కన్నుల పండువగా ఉగాది, రంజాన్ సందళ్లు
- బిజీ షెడ్యూల్‌లోనూ హాజరవుతున్న ఎంపీ రంజిత్ రెడ్డి
- కార్యకర్తలు, నాయకులకు పరమత సహనం గురించి ఉద్బోధిస్తున్న వైనం

చేవెళ్ల, ఏప్రిల్ 10 (జనంసాక్షి) : భారత రాజ్యాంగం ప్రకారం మనది లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామ్య దేశం. ఇందులో మొదటిదైన లౌకిక అనే పదానికి విస్తృత అర్థాన్ని ప్రబోధించారు రాజ్యాంగకర్తలు. మతం అనేది వ్యక్తిగతం, ఎవరికి నచ్చిన మతాన్ని వారు అనుసరించొచ్చు, దాన్ని ఆచరించవచ్చు. కానీ ఇతరుల మత విషయాల్లో జోక్యం చేసుకోకూడదు. వారి మత విశ్వాసాలకు భంగం కలిగించకూడదు. ఇదే రకంగా ప్రభుత్వం కూడా అన్ని మతాలనూ సమ దృష్టితో చూడాలి. అదే సమయంలో మతాన్ని రాజకీయాలతో ముడి పెట్టకూడదు. మతం విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోకూడదు. ఇది రాజ్యాంగంలోని మౌలిక సూత్రం. ఈ సూత్రాన్ని తూ.చా.తప్పకుండా పాటిస్తున్నారు చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ, ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి. ఉగాది పర్వదినాన లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని చిలుకూరు బాలాజీ ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజలు జరపటం ద్వారా తన ఎన్నికల ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించిన ఆయన... అదే రోజు సాయంత్రం పలు ప్రాంతాల్లో నిర్వహించిన ఇఫ్తార్ వేడుకల్లోనూ పాల్గొని పరమత సహన సూత్రానికి ఉన్న గొప్పతనాన్ని చాటిచెప్పారు. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గంలోని పలు పట్టణాలు, ప్రాంతాలు, గ్రామాల్లో మంగళవారం ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి .ఆయా వేడుకల్లో పాల్గొన్న ఎంపీ రంజిత్ రెడ్డి, ఉగాది పండుగ విశిష్టతను, ఉగాది పచ్చడిలోని ఆంతర్యాన్ని వివరించారు. జీవితమంటే ఆనందం, విషాదం, బాధ, ప్రేమ, సంతోషాల సమ్మేళనమనే విషయాన్ని ఉగాది పచ్చడి చెబుతోందంటూ తెలిపారు. ఇదే సమయంలో భిన్నత్వంలో ఏకత్వం కలిగిన మన భారతదేశంలోని ముస్లింలు జరుపుకునే అతి పెద్ద పండుగ రంజాన్ అనీ, ఈ సందర్భంగా ఆస్వాదించే ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తాయని ఆయన చెప్పుకొచ్చారు. దేశంలో లౌకికతత్వానికి, మత సామరస్యానికి పెద్ద పీట వేసే కాంగ్రెస్సే... అసలు సిసలు సెక్యులర్ పార్టీ అని చెప్పకనే చెప్పారు. ఆయా వేడుకల్లో కార్యకర్తలు, నాయకులకు ఇదే విషయాన్ని ఆయన ఒకటికి పదిసార్లు చెబుతూ వారిలో అవగాహన, చైతన్యం కల్పిస్తూ వస్తున్నారు.

'చేయి' మా(జా)రిపోయే..

- మంత్రయ్యే టైంలో భవిష్యత్తు మారిపోయే..
- కండువా మార్చినందుకు ఎన్నికల్లో కనికరం చూపకపాయే..
- ఓటమి నుండి తేరుకుంటున్న సమయంలోనే చేదు అనుభవం..
- ఇది భూపాలపల్లిలో తాజా మాజీ ఎమ్మెల్యే పరిస్థితి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 10 (జనంసాక్షి) : చేయి నుండి మా(జా)రిపోయి బీఆర్ఎస్ పార్టీలో చేరినందుకు ఆ మాజీ ఎమ్మెల్యేకు చేదు అనుభవం ఎదురవుతుంది. కాంగ్రెస్ పార్టీలో యధావిధిగా కొనసాగితే ఈ పాటికి మంత్రి హోదాలో ఉండేవారు. కానీ పార్టీ మారినందుకు నియోజకవర్గ ప్రజలు కనికరం చూపలేదు. భవిష్యత్తు మార్చిపడేశారు. చివరకు ఆ మాజీ ఎమ్మెల్యేకు మిగిలింది పశ్చాత్తాపమే. ఇటీవలె జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడం కోసం విశ్వ ప్రయత్నాలు చేసినప్పటికీ, చివరికి ఓటమి వెంటాడింది. ఆ ఓటమి నుండి తేరుకోక ముందే ఎంతో బలోపేతంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ అంచెలంచెలుగా బలహీన పడుతూ ఉండడంతో ఆ మాజీ ఎమ్మెల్యే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. సుమారు రెండున్నర దశాబ్దాల పైబడి కాంగ్రెస్ పార్టీలో ఉండి, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక ముఖ్యమైన పలుకుబడి ఉన్న నేతగా ఎదిగిన లీడర్, కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ చెంతకు చేరడం తన రాజకీయ భవిష్యత్తుకు కన్నం వేసుకున్నట్లయింది. తెర వెనుక ఏమి ఆశించి నిర్ణయం తీసుకున్నారో గాని, తన రాజకీయ భవిష్యత్తుకు తానే గోతులు తవ్వుకున్నారు. ప్రస్తుతం భూపాలపల్లిలో ఈ విషయం హాట్ టాపిక్‌గా మారింది.

కాంగ్రెస్‌లో చెరగని ముద్ర వేసుకున్న రమణారెడ్డి

పరకాల ప్రాంతానికి చెందిన గండ్ర వెంకటరమణారెడ్డి తన విద్యను పూర్తి చేసిన అనంతరం రెండున్నర దశాబ్దాల క్రితమే కాంగ్రెస్ పార్టీలో చేరి క్రియాశీలకంగా వ్యవహరించారు. పార్టీలో చురుకైన పాత్ర పోషించడంతో అప్పటి వరంగల్ ఉమ్మడి జిల్లా డిసిసి అధ్యక్షునిగా గండ్ర వెంకటరమణారెడ్డి పనిచేశారు. అప్పట్లో పరకాల అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సీ రిజర్వేషన్ కావడంతో పరకాల నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం రమణారెడ్డికి లేకుండా పోయింది. అప్పట్లో కాంగ్రెస్ పార్టీ నుండి పరకాల నియోజకవర్గంలో పుల్ల పద్మావతి భాస్కర్ దంపతులు పార్టీ కార్యక్రమా లను నిర్వహించేవారు. ఆ తర్వాత 2004లో జరిగిన జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ 2009ఎన్నికలకు ముందు నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. ఇందులో భాగంగా పరకాల నియోజకవర్గంలో ఉన్న భూపాలపల్లి నూతనంగా అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు కావడం జరిగింది. ఈ అసెంబ్లీ స్థానం మొట్ట మొదటిసారిగా జనరల్ కావడంతో గండ్ర వెంకటరమణా రెడ్డి దృష్టి భూపాలపల్లి పై పడింది. అప్పటికే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2007 నుండి 2009 వరకు ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుడిగా పనిచేసిన గండ్ర వెంకటరమణారెడ్డి, 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి సిరికొండ మధుసూదనాచారి పై గెలుపొందాడు. ప్రభుత్వ చీఫ్ విప్ గా పనిచేశారు. తెలంగాణ ఏర్పడిన తరువాత 2014లో జరిగిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి సమీప తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి సిరికొండ మధుసూదనాచారిపై ఓడిపోయాడు. తిరిగి 2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ పై పోటీచేసి గెలుపొందాడు. గెలిచిన కొద్దినెలల్లోనే కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి టీఆర్ఎస్ పార్టీలో చేరాడు.

కాంగ్రెస్‌లో ఉంటే మినిష్టర్ రేంజ్..

కాంగ్రెస్ పార్టీ నుండి 2018లో ఎమ్మెల్యేగా గెలిచిన గండ్ర వెంకటరమణారెడ్డి, అదేపార్టీలో ఉండి ఇటీవలె జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొంది ఉంటే ప్రస్తుతం మంత్రి హోదాలో ఉండేవారని ఆయన సన్నిహితులు వాపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచి టీఆర్ఎస్ లో చేరడంతో పరిస్థితులు తారుమారు అయ్యాయి. టీఆర్ఎస్ లో చేరి ఆయన సతీమణి గండ్ర జ్యోతికి వరంగల్ జడ్పీ చైర్మన్, భూపాలపల్లి జిల్లా పార్టీ జిల్లా అధ్యక్షురాలుగా పదవులను చేజిక్కించుకోవడంలో సఫలీకృతుడైనప్పటికీ, అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోవడం, ఆ తరువాత పార్టీలోని ముఖ్యమైన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం గండ్ర వెంకట రమణారెడ్డి కోలుకోని దెబ్బ తగిలినట్లయింది. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ బలహీన పడడంతో గండ్ర వెంకటరమణారెడ్డి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిపోయిందని, జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లోను పెద్దగా బీఆర్ఎస్ ప్రభావం ఈ నియోజకవర్గంలో ఉండబోదని మేధావి వర్గాలు చర్చించుకుంటున్నాయి.

మోడీ ప్రభుత్వం రావాలనే
రాష్ట్ర ప్రజల తీర్పు

- నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

ఆర్మూర్, ఏప్రిల్ 10 (జనంసాక్షి) : దేశంలో మోడీ ప్రభుత్వం రావాలనే తెలంగాణ రాష్ట్ర ప్రజల తీర్పు ఉందని నిజామాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని కింది బజారులో మున్నూరు కాపు నడిపి పంథా రైతులతో చాయిపే చర్చలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అవినీతి పాలన సాగిస్తుందని,ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలం అయిందని వారన్నారు. నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో మంచి స్పందన లభిస్తుందన్నారు.కేంద్ర నుంచి వస్తున్న సబ్సిడీలు డ్రిప్ ఇరిగేషన్ మరి ఇతర పథకాలు సబ్సిడీ నేరుగా రైతులకు ఇవ్వాలని కేంద్రం యోచిస్తుం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సబ్సిడీలను పంపిణీ చేస్తే దారి మళ్ళించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమస్యలను ఎంపీ దృష్టికి తెచ్చారు.

ప్రజల సొమ్మును కార్పొరేట్లకు ధారపోస్తున్న మోడీ

- మహబూబాబాద్ ఎంపీగా బలరాంనాయక్‌ను గెలిపించాలి
- మంత్రి సీతక్క

ఏటూరునాగారం/మంగపేట, ఏప్రిల్ 10 (జనంసాక్షి) : ప్రధాని మోడీ ప్రజల సొమ్మును కార్పొరేట్లకు ధారపోస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని శ్రీ శ్రీనివాస కళ్యాణ మండపంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిటమట రఘు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కాంగ్రెస్ మండల స్థాయి విస్తృత సమావేశ కార్యక్రమానికి, మంగపేట మండలంలోని బోర్ నర్సాపూర్ గ్రామంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ బీజేపీ నరేంద్రమోడీ పాలనలో ఆర్థికంగా పేదలు వెనకబడుతున్నారని, ప్రజలందరు టాక్స్ లు కడుతుంటే మోడీ కార్పొరేటర్ లకు దోచిపెడుతున్నారు, బీజేపీ రైతులకు కనీస మద్దతు ధర చట్టాన్ని కొట్టివేశారని, కుల మతల పేరుతో ప్రజల మధ్యలో చిచ్చులు పెడుతున్నా బీజేపీ ప్రభుత్వమని, ఈ సారి బీజేపీకి ఓటు వేస్తే మోడీ రాజ్యాంగాన్ని మారుస్తా అంటున్నారు బీజేపీతో రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందని, రానున్న ఎన్నికల తరువాత తెలంగాణా రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగువుతుందని, రానున్న పార్లమెంట్ ఎన్నికలలో నాయకులు, కార్యకర్తలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే యువత ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని, ఉపాధి హామీ కూలీలకు వేతనాలు పెంపు చేస్తుందని, మహిళాలకు ఎన్నో ప్రయోజనలతో కూడిన అభివృద్ధి జరుగుతుందని, రైతులకు దేశమంతటా రైతు రుణమాఫీ జరుగుతుందని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.

రాహుల్ గాంధీ కావాలనుకుంటే యూపీఏ పదేళ్ల కాలంలోనే ప్రధానమంత్రి అయ్యేవారని,కానీ ఏనాడూ ఆయన పదవిని ప్రేమించలేదని అన్నారు. ప్రజలను ప్రేమించడం, ప్రజలందరిని కలిపి ఉంచడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నామని మంత్రి సీతక్క అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పొరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,ఎన్నికల ఇంచార్జీలు కుచన రవళి రెడ్డి,డాక్టర్ పులి అనీల్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించాలి

- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నల్లబెల్లి ఏప్రిల్ 10 (జనం సాక్షి): తక్షణమే అభివృద్ధి పనులను ప్రారంభించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే స్పందించి అధికారులతో సమీక్ష నిర్వహించి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నల్లబెల్లి మండలంలోనే 14 బీటీ రోడ్లను ప్రారంభించాల్సింది ఉండగా ఎందుకు ప్రారంభం చేయడం లేదో చెప్పాలన్నారు.

తాగునీటికి ఇబ్బందులు రావద్దు

- ట్యాంకులు, సంపులను తరచూ శుభ్రం చేయించాలి
- అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.. నిర్లక్ష్యంగా ఉండవద్దు
- ఎక్కడ సమస్య ఉన్న వెంటనే పరిష్కరించండి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- కమాన్ పూర్, చింతకుంటలో కొత్తగా వేసిన బోర్వెల్ల పరిశీలన
- తాగునీటి పరిస్థితిపై సమీక్ష

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 10 (జనం సాక్షి) : వేసవి కాలం నేపథ్యంలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. బుధవారం కొత్తపల్లి మండలం కమాన్ పూర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద, చింతకుంట లోని వినాయక నగర్ లో ఎస్డీఎఫ్ నిధులతో కొత్తగా వేసిన బోర్ వెల్లను పరిశీలించారు. బోర్వెల్లు ఎన్ని ఫీట్లు వేశారు, తాగునీటి సరఫరా ఎలా ఉందని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇబ్బందులు ఉన్నచోట వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కమాన్పూర్ లో స్థానిక మహిళలతోనూ జిల్లా కలెక్టర్ మాట్లాడారు. మిషన్ భగీరథ నీరు సరిగా వస్తున్నదా? ఎంతసేపు సరఫరా చేస్తున్నా రని ఇక్కడ తాగునీటికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ... జిల్లాలో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు సిబ్బందితో శుభ్రం చేయించాలని అధికారులకు సూచించారు. బ్లీచింగ్ పౌడర్ సైతం ట్యాంకుల్లో చల్లాలని తెలిపారు. అదేవిధంగా నాచు పేరుకు పోకుండా తరచూ సంపులను శుభ్రం చేయించాలని పేర్కొన్నారు. అపరిశుభ్రంగా ఉన్న నీరు తాగితే ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అవసరం ఉన్నచోట యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉండకుండా అప్రమత్తంగా ఉంటూ ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డీఈ సూర్య ప్రకాశ్, తహసీల్దార్ రాజేశ్, ఆర్ఐ అరుణ్, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా

- బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్

తొర్రూరు టౌన్, ఏప్రిల్ 10 (జనం సాక్షి) : దేశం సుభిక్షంగా. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే 3వసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని, అందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఉందని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ పిలుపునిచ్చారు.ఈరోజు తొర్రూరు లో స్థానిక వెంకటేశ్వర కళ్యాణ మండపం లో తొర్రూరు అర్బన్, రూరల్, పెదవంగర మరియు రాయపర్తి మండలాల బిజెపి పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల పాలనలో అవినీతి లేని పాలనను అందించి అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీ గారికి దక్కుతుందన్నారు. గతంలో ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించినవారు ఈ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి కృషి చేయకపోయినా ఈ ప్రాంత అభివృద్ధికి మోడీ గారు కృషి చేశారని, ఈసారి తనను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రధాని మోదీ గారి ఆధ్వర్యంలో వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తానని అందులో భాగంగా మామునూరు విమానాశ్రయం, వరంగల్ ఏనుమాములలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ, పాలకుర్తిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తో పాటు మోడల్ పార్లమెంట్ నియోజకవర్గంగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని, ఈ ప్రాంత అభివృద్ధిలో తన వంతు కృషి చేసేందుకు మీ ఆశీర్వాదాలు అందించాలని కోరారు.రాయపర్తి మాజీ ఎంపీపీ నాగపురి రాంబాబు, తొర్రూరు పట్టణానికి చెందిన చలువాది సత్యనారాయణ,కేవ్ సింగ్ ,లతో పాటు మరికొంత మంది పార్టీ లో చేరారు. పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు,వన్నాల శ్రీరాములు, డాక్టర్ టి రాజేశ్వరరావు, మానుకోట జిల్లా అధ్యక్షులు వైవీ రావు,, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి,మురళీధర్ గౌడ్, కుమారస్వామి, కోటేశ్వర్, మురళీ, మనోహర్, తిరుపతి రెడ్డి, దామోదర్ రెడ్డి,ధర్మారపు వెంకన్న, కొలుపుల శంకర్, పల్లె కుమార్,సాయిని ఝాన్సీ,రచ్చ కుమార్, నరేందర్, పులేందర్, అలిసేరి రవిబాబు, వడ్లకొండ రవి, బొచ్చు సురేష్, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,గడల శేఖర్,, గట్ల భరత్, కాగు నవీన్, గంధం రాజు, విజయ్ కుమార్, రాజకుమార్, జగదీష్, శ్రీనాథ్, శ్రీనివాస్, నాగేష్, సంతోష్, శివ,రాజు, అనిల్,శ్రవన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సుడా చైర్మన్‌కు వెటర్నరీ పాలిటెక్నిక్
కాలేజీ వాకర్స్ సన్మానం

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 10 (జనం సాక్షి) : విద్యానగర్ లోని వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని సన్మానిం చారు. ఈ సందర్భంగా అసోసియేన్ అధ్యక్షుడు రఘుపతి రెడ్డి మాట్లాడుతూ... గతంలో నరేందర్ రెడ్డి వాకర్స్ అసోసియేషన్ సభ్యులను డిల్లీ, ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లారని సుడా చైర్మన్ గా వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యవర్గం నరేందర్ రెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జి.సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కొండ రవీందర్, ఎ.సత్తయ్య, కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, మహాలక్ష్మి, తిరుమల, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, భరత్, రజిత రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి నియోజకవర్గ ఎలక్షన్ కమిటీ అడ్వైజర్ గా మతీన్ ఖాన్

మహదేవపూర్, ఏప్రిల్ 10 (జనం సాక్షి) : పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఐటీ శాఖ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో ధర్మపురి నియోజకవర్గ ఎలక్షన్ కమిటీ అడ్వైజర్ గా మహదేవపూర్ కు చెందిన మథిన్ ఖాన్ నియమితులైన సందర్భముగా మంగళవారం రోజున మహదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో యువజన నాయకులు కడర్ల నాగరాజు. తన్నీరు రాఘవేంద్ర. భాగం సంతోషం సిటీకేసి చక్రధర్ నిన్నెల గట్టయ్య గోల్కొండ ప్రవీణ్. హరీష్. సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

సత్యశోధక్ సమాజం స్థాపకుడు జ్యోతిరావు పూలే

భారతదేశ చరిత్రలో ఒక ప్రముఖ సామాజిక సంఘసంస్కర్త కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన మహాత్ముడు. కుల వివక్ష అంటరానితనం, బాలివివాహాలు ఉంటే సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడి సమాజంలో సమానత్వం స్థాపించడానికి తన జీవితాన్ని అంకితం చేసిన దార్శనికుడు, సంఘ సంస్కర్త.జ్యోతిరావు గోవిందరావు భారతదేశంలోని మహారాష్ట్రకు చెందిన ఒక ప్రముఖ సామాజిక కార్యకర్త, సంఘ సంస్కర్త, దార్శనికుడు, రచయిత. 19వ శతాబ్దంలో, భారతీయ సమాజంలో పాతుకుపోయిన కుల వివక్ష, అంటరానితనం, మహిళల అణచివేత వంటి దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన ఒక మహనీయుడు.



జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఒక మాలి కుటుంబంలో జన్మించాడు. అప్పటి సమాజంలో మాలీలు అంటరానివారిగా భావించబడేవారు. చిన్నతనంలోనే తల్లిని కోల్పోయిన జ్యోతిరావు, తండ్రి గోవిందరావు పెంపకంలో పెరిగాడు. చదువుపై ఆసక్తి ఉన్నప్పటికీ, కుల వివక్ష కారణంగా పాఠశాలలో చేరడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. ఒక ముస్లిం ఉపాధ్యాయుడి సహాయంతో చదువు కొనసాగించగలిగాడు.కుల వివక్ష, అంటరానితనం వల్ల బాలికలు, అణగారిన వర్గాలకు విద్య అందడం లేదని గమనించిన జ్యోతిరావు, 1848లో తన భార్య సావిత్రిబాయి పూలే సహాయంతో మొదటి బాలికల పాఠశాలను స్థాపించాడు. తదనంతరం అనేక పాఠశాలలు స్థాపించి, బాలికల విద్యాభివృద్ధికి కృషి చేశాడు. కుల వివక్ష, అంటరానితనం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడాడు. 1873లో "సత్యశోధక సమాజం"ను స్థాపించి, కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేశాడు. మహిళలకు విద్య, సమాన హక్కులు, స్వాతంత్ర్యం వంటివి ఉండాలని పోరాడాడు. వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడాడు.జ్యోతిరావు పూలే ఒక రచయిత కూడా. "గులాంగిరి", "షెట్కారి కి హిత్కారి", "బ్రాహ్మణోచ్ఛాదన" వంటి పుస్తకాలు రాశాడు. 2012లో భారత ప్రభుత్వం జ్యోతిరావు పూలే పేరు మీద నాణేన్ని విడుదల చేసింది. జ్యోతిరావు పూలే యొక్క ఆలోచనలు మరియు కార్యక్రమాలు భారతదేశంలో సామాజిక సంస్కరణలకు ఒక ములస్తంభంగా నిలిచాయి. ఆయన భారతీయ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడిన ఒక గొప్ప మహనీయుడు. అనగారిన వర్గాల పట్ల సానుభూతిని సహాయాన్ని అందించిన వ్యక్తి, కుల వివక్ష అసమానతులకు వ్యతిరేకంగా పోరాడిన స్ఫూర్తిదాత. సామాజిక సంస్కరణ కోసం నిరంక్రమ కృషి చేసిన మహనీయుడుజ్యోతిరావు పూలే 1890 నవంబర్ 28న మరణించాడు.భారతదేశంలో మొదటి సామాజిక కార్యకర్తలలో ఒకరిగా పేరుగాంచాడు. అణగారిన వర్గాలకు, మహిళలకు విద్య, సమాన హక్కుల కోసం పోరాటం చేసిన స్ఫూర్తిదాత. నేటికీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మరియు భారతదేశంలో అనేక యూనివర్సిటీలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన విద్యావేత్తలు జ్యోతిరావు పూలే రచనలను ఆయన చేసిన సామాజిక ఉద్యమం కార్యక్రమము నేటికీ అమలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. వీరిలో ప్రముఖులు కత్తి పద్మారావు. జ్యోతిరావు అంబేద్కర్ సాధన కోసం అధ్యయనం చేస్తూ నేటి సమాజంలోని విద్యార్థులను యువతను చైతన్యపరుస్తూ అనేక సామాజిక అంశాల మీద అవగాహన కల్పిస్తూ భారతదేశంలో ఉన్న వివిధ సామాజిక రుగ్మతల నుండి విముక్తి పొందాలి అంటే కుల రహిత మత రహిత సమసమాజాన్ని స్థాపించాలంటే అధ్యయ నమే ఆయుధంగా మారాలి అనే నినాదంతో నేటికీ జ్యోతిరావు పూలే ఉద్యమ రూపంలో ఇంకా బ్రతికే ఉన్నారు. ఏప్రిల్ 11 జ్యోతి రావు పూలే జయంతిని గుర్తు చేసుకుంటూ యువత మరింత చైతన్యవంతులు అవుతారని ఆశిస్తూ.

(ఏప్రిల్ 11 జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా..)

పూసపాటి వేదాద్రి
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

ప్రాసల సాము

మాటకు బలం
రాతకు కలం
మనిషి కి జలం
ఔను నిజం
ప్రాసకు సాము
రోగానికి వాము
చిలకకు జాము
ఔను నిజం
విందుకు మందు
మందకు విందు
పాటకు చిందు
ఔను నిజం
దగ్గుకు గోలి
తాపానికి గాలి
కిటికి కీ జాలి
ఔను నిజం
వంటికి తానం
దప్పికకు పానం
అమ్మకు బోనం
ఔను నిజం
దేవుడికి పూజ
పెళ్లికి బాజ
తోటకు రోజ
ఔను నిజం
నోటికి టీ
పువ్వుకి తేటీ
కల్లుకి తాటి
ఔను నిజం
నేతకు ఓటు
ఏటికి బోటు
బంతికి బ్యాటు
ఔను నిజం

రేడియమ్
9291527757

మన్‌కీ బాత్ వర్సెస్ జన్‌కీ బాత్!

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ఊపు అందుకున్నది. పీఎం 'మన్కి' బాత్ వర్సెస్ జన్కి బాత్ 'ఏది గొప్ప అనేది మరో యాభై రోజుల్లో తేలిపోనుంది! పార్లమెంట్ లోని మొత్తం 543 సీట్లలో బీజేపీ 400 సీట్లు సాధిస్తుందనే నమ్మకం ఆపార్టీ కి, పీఎం నరేంద్ర మోడీకి ఉన్నది. కాంగ్రెస్ మ్యానిఫెస్టో విడుదల అయిందో లేదో అప్పుడే తాను సేఫ్ జోన్ లోకి వెళ్లిపోయే విధంగా పీఎం మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో లో ముస్లిం లీగ్ ఛాయలు కనిపిస్తున్నాయని, వామపక్షాలు అందులో కబ్జా చేసిన అంశాలు ఉన్నాయని, ఏది బడితే అది మాట్లేదుస్తున్నారు. అందుకే మందిర్, మస్జీద్ టాపిక్ ఎత్తుతున్నారు. లిజిటమైజ్ చేయడం ప్రారంభించారు. రిలీజియన్ కార్డు, విక్టిం కార్డు లను పట్టు కోవడం పీఎం మోడీ కి కొత్తేమీ కాదు.విద్వేషాలు రెచ్చ గొట్టడం, హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయి అంటూ విభజన రాజకీయం చేయడం బీజేపీ ఎజండా గా ఉంటూ వస్తుంది.

విపక్షాలు అయోధ్యకు ఎందుకు రాలేదు, అని ప్రశ్నిస్తున్న పీఎం మోడీ వందల మంది మణిపూర్ లో ఈ దేశం పౌరులు హత్యలకు గురి అయ్యారు. యువతులు దుండగుల చే నగ్నంగా ఊరేగింప బడి, అత్యాచారాలకు గురి అయ్యారు. వేల ఇండ్లు దహనం అయ్యాయి. ఇంకా మణిపూర్ లో శాంతి నెల కొనలేదు, ఒక దేశ ప్రధానిగా అక్కడికి ఎందుకు వెళ్ళ లేదు! పీఎం మోడీజీ సమాదానం చెప్పండి!మణిపూర్ కు నిజ నిర్ధారణకు వెళ్లిన జర్నలిస్ట్ ల మీద కేసులు పెడతారు.దేశంలోని ప్రజల జీవించే హక్కును కాపాడడం ప్రధాన మంత్రి భాద్యత కాదా?ముస్లిం లీగ్ తో కలిసి హిందూ మహాసభ ప్రభుత్వం ఏర్పాటు చేయడం,1942 లో క్విట్ ఇండియా మూవ్ మెంట్ లో పాల్గొనక పోవడం లాంటి, చరిత్ర ను ఎలా మర్చిపోగలదు, దేశం, స్వాతంత్ర ఉద్యమంలో ఎవరు బ్రిటిష్ వారితో కలిసి దేశం విముక్తి కోసం పోరాడుతున్న వారి వ్యతిరేకంగా పని చేసారో, మహాత్మా గాంధీ ని చంపిన గాడ్సే వారసులు ఎవరో? దేశంకు తెలియదా?

దేశం మొదటి ప్రధాని పేరు తెలియదా?

భారతదేశం మొట్టమొదటి ప్రధాన మంత్రి పేరు కూడ, అసలు చరిత్ర తెలియని వారు బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి గా ఉంటున్నారు. సినీ నటి కంగానా రనవత్ హిమాచల్ లోని మండి నియోజకవర్గం నుంచి పార్లమెంట్ కు పోటీ చేస్తున్నారు. ఆమె దేశానికీ మొట్ట మొదటి పీఎం సుభాష్ చంద్రబోస్ అని ఓపెన్ గా చెబుతుంది. 2014 లో దేశానికీ స్వాతంత్ర్యం వచ్చిందంటున్నది. ఇంత అజ్ఞానంగా మాట్లాడుతున్న సందర్భం లోనూ బీజేపీ నేతలు నోరు మెదపరు, ఇలా వక్రీకరణల భాద్యత కంగానా కిచ్చారా! అనిపిస్తుంది, ఆమె ఇంకా ఇలా మాట్లాడుతూనే ఉన్నది. ఇతరులను అవమానించడమే ఈ సంగోల్ యుగం, అమరిత్ కాల్ లక్ష్యం కాబోలు!

పీఎం ఉపన్యాసాలు గాడి తప్పుతున్నాయి!

ఓటమి భయం పట్టుకున్నట్లు ఉన్నది. కొత్త కొత్త ఆలోచనలు వస్తున్నాయి. తన స్థాయిని మరచి పోతున్నారు. ఎన్నికల్లో గెలువాలి! మూడో సారి ప్రధాని కావాలి!ఇదే లక్ష్యం!పీఎం మోడీ ఉపన్యాసాలు గాడి తప్పుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్ కు పిర్యాదు కూడ చేయడం జరిగింది. ఇక చర్యలు జగమెరిగిన సత్యం!తాను అపాయింట్ చేసిన వారు, తనపై ఎన్ని అధికారాలు ఉన్నా, చర్యలు తీసుకొనే ధైర్యం ఉండాలి కదా! దేశంలో పౌరులందరికి సమాన హక్కులు కల్పించడం, అసమానతలను రూపుమాపే ప్రయత్నం చేయడం, రైతులకు ఎమ్మెస్పి ఇలా యువత కు ఉద్యోగాల కల్పన స్కీమ్, ఇలా ఎన్నో విషయాలు కాంగ్రెస్ మ్యానుఫాస్టో లో ఉన్నాయి! ఇవన్నీ బీజేపీ కి, ముఖ్యంగా పీఎం నరేంద్ర మోడీకి మింగుడు పట్టని పరిస్థితి వచ్చింది! అందుకే ఆయన ఇప్పుడు సేఫ్ జోన్ కార్డు ఉపయోగిస్తున్నారు.కాంగ్రెస్ మ్యానుఫాస్టో బయటకు వచ్చి జనం లో మంచి స్పందన వస్తున్న నేపథ్యంలో బీజేపీ శ్రేణుల్లో ఒక రకమైన నిర్లిప్తత కనిపిస్తున్నది. బీజేపీ ప్రచారంలో విషయం స్పష్టంగా కనిపిస్తున్నది. దీనితో పీఎం నుంచి క్రింది స్థాయి వరకు ఆందోళన ఉంది. అయితే ఈవిఎం లలోకి జన చైతన్యమా! లేక పీఎం మన్కి బాత్ ఉంటుందా? వేచి చూడాల్సిందే!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

ముస్లింలను వెంటాడుతున్న అభద్రత

భారత ముస్లింలు జమాత్‌ల వారీగా విడిపోవడం వల్లే భారీ మూల్యం చెల్లించుకుంటున్నారు. ముస్లింల ఆలోచనా విధానమే బీజేపీకి మరింత శక్తినిస్తోందని ఖచ్చితంగా చెప్పవచ్చు. అలా దేశంలో బీజేపీ మరింత బలపడుతూ వస్తోంది. అదే క్రమంలో ముస్లింల రాజకీయ ప్రాతినిధ్యం కుచించుకుపోతుంది. ముస్లింలకు సంబంధించి గుజరాత్‌లో జరిగిన ప్రయోగాలు ఆందోళన కలిగిస్తాయి. తాను చేసిన ప్రయోగాలు మంచి ఫలితాలిస్తుండటంతో మోదీ గుజరాత్ ఫార్ములాను దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్నారు. మరో వైపు కాంగ్రెస్ పార్టీ ఏమైనా ముస్లింలకు అండగా వుంటుందా అని చూస్తే అలాంటి దృశ్యాలు కనుచూపు మేరలో కనబడవు. కాంగ్రెస్ గుజరాత్‌లో బీజేపీ బీ టీంలా వ్యవహరిస్తోంది" అనిపిస్తోంది. కాంగ్రెస్ తనను తాను బీజేపీ లాగా మల్చుకుంది. "రాహుల్ గాంధీ కనబడ్డ ప్రతి మందిరం చుట్టూ తిరుగుతున్నారు. ఎన్నికల్లో గెలుపు సాధించడానికి ఆయన అనుసరిస్తున్న పద్ధతి సరిగ్గా బీజేపీ లాగే ఉంది. కాంగ్రెస్ పార్టీ కూడా గుజరాత్ ముస్లింలను పూర్తిగా పక్కన పెట్టిందనే చెప్పాలి. బీజేపీ కుల సమీకరణాల ప్రాతిపదికపై టికెట్ల పంపిణీ చేస్తుంది. అయితే ముస్లింల విషయం లేవనెత్తితే తమ పార్టీ టికెట్ల కేటాయింపులో మతాన్ని ప్రాతిపదికగా తీసుకోదని చెబుతారు. ఇక్కడ చాలా ముఖ్యమైన ప్రశ్న ఏమిటంటే? గుజరాత్‌లో ముస్లింలు ఇంత వివక్షకు గురవుతున్నప్పటికీ వారి నుంచి నాయకత్వం ఎందుకు ముందుకు రావడం లేదు? దీనికి బలమైన కారణాలే ఉన్నాయి. ఎన్నికల్లో పోటీ చేసే వాళ్ళతో ముస్లింలు పోటీ పడలేరు. ఎందుకంటే పాటీదార్లు చాలా సంపన్నులు. అంతే కాదు వారిది బలమైన సముదాయం. వాస్తవ పరిస్థితులు చూసుకుంటే ముస్లింల నుంచి నాయకత్వం ఎదిగి రాకపోవడం అంతగా ఆశ్చర్యం కలిగించదు. ఎందుకంటే. గుజరాత్‌లో అల్లర్ల తర్వాత ముస్లింలు చాలా ప్రాంతాల్లో ప్రత్యేక బస్తీలకు కుచించుకుపోయారు. ఆ బస్తీలే ముస్లింల జీవితానికి అద్దం పడుతున్నాయని చెప్పవచ్చు. మోదీ సి.ఎం.గా ఉనప్పుడు మణినగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేవారు. మణినగర్ అసెంబ్లీలో చూసినట్టయితే, అభివృద్ధికి సంబంధించి అద్భుతంగానే వుంటుంది. కానీ అదే నియోజకవర్గంలో ఉన్న షాహ్ ఆలమ్ అనే ముస్లిం బస్తీలోకి తొంగి చూస్తే ఇదసలు మనుషులు ఉండే ప్రాంతమేనా లేక మరేదైనా దేశమా అనిపిస్తుంది. నీటి పైప్‌లైన్ ఈ బస్తీ గుండా పోతుంది, కానీ తమకు మాత్రం నీళ్లు దొరకవని ఇక్కడి మహిళలు చెప్పారు. ఈ బస్తీ పక్కనే ఒక చెరువు ఉంది. 2002 నాటి అల్లర్లలో ఈ చెరువులో కొన్ని శవాలు లభ్యమయ్యాయి. అభివృద్ధిలో ఎంతటి దారుణమైన వివక్ష ఉందో మణినగర్‌లోని షాహ్ ఆలమ్ బస్తీ సజీవ సాక్షిగా నిలిచింది. ముస్లిం బస్తీల్లో ఎక్కడ చూసిన పారిశుధ్యం పరిస్థితి అధ్వానంగా ఉంటుంది. ఈ పరిస్థితుల్లో ఎలాగోలా తమను తాము కాపాడుకోవడం కోసం ప్రయత్నించడమే ముస్లింలకు నిత్యకృత్యమైంది. అలాంటప్పుడు వారి నుంచి ఇక నాయకత్వం ఎక్కడి నుంచి వస్తుంది?" అయితే దళితులతో ముస్లింలను పోల్చి చూసినపుడు..... ఇది కూడా అత్యాశే అనిపిస్తుంది. ఎందుకంటే దళితులకు ఓ భావజాలం ఉంది. గుజరాత్ పరిసర రాష్ట్రాలలో దళిత ఉద్యమాలు బలంగా ఉన్నాయి. దీని ప్రభావం దేశవ్యాప్తంగా దళితులపై ఉంది. 'బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న విభజనా విధానాలు, వివక్ష వల్ల మైనార్టీలపై హింసాత్మక ఘటనలు పెరిగాయి. ఇవి ప్రభుత్వాన్ని విమర్శించే వారిలో భయం, ఆందోళనకర పరిస్థితులను సృష్టించాయి". దారుణాతి దారుణం ఏమిటంటే బాధ్యులను శిక్షించకుండా బాధితులను వేధించడం, ప్రశ్నించే వారికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడం, వారి ఇళ్ళను కూల్చడం రొటీన్‌గా మారింది. నిజం మాట్లాడుకుంటే ముస్లింల కష్టాలు 2014లో జరిగిన సాధారణ ఎన్నికల్లో బీజేపీ గెలుపుతోనే మొదలు కాలేదు. అవి చాలా ముందుగానే మొదలయ్యాయి. కులం, మతం పేరుతో సమాజంలో అంతరాలు బహిరంగంగా కనిపించడం ఎప్పుడో మొదలైంది. ఈ అంతరాలు సమాజంలో ముందు నుంచే ఉన్నాయి. కుల, మత అంతరాలు మన సామాజిక డీఎన్ఏలోనే అంతర్భాగం. మునుపటి ప్రభుత్వాలు, ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు ముస్లింల పట్ల దయాభావం చూపాయి గానీ అవి వారిని నిర్లక్ష్యం కూడా చేశాయి. రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు ముస్లింలను ఓట్లు అడుగుతూ వచ్చాయి కానీ సమానత్వం, న్యాయం, అభివృద్ధి వంటివి వారికి ఇస్తామని మాత్రం ఎప్పుడూ చెప్పలేదు. పైగా ముస్లింలను ఎల్లప్పుడూ వారి మతం పేరుతోనే రెచ్చగొట్టాయి. ఆపై, మీ మత గుర్తింపును కాపాడుతామనే హామీలిస్తూ ఓట్లు అడిగేవి. ఈ క్రమంలో ముస్లిం సమాజపు అభివృద్ధి గిడసబారిపోయింది. విద్య, ఉపాధి, ఆరోగ్యం, ఆధునికత వంటి వాటిలో భారతీయ ముస్లింలు మిగతా వారికన్నా వెనుకబడుతూ వచ్చారని, 2006లో వెలువడిన సచార్ కమిటీ రిపోర్టు బల్లగుద్ది చెప్పింది.

అయితే 2014లో ప్రభుత్వం మారిన తర్వాత దేశంలో పరిస్థితే పూర్తిగా మారిపోయింది. ముస్లింల గురించి మాట్లాడేటప్పుడు ఇప్పుడు వారి పిల్లలు స్కూలు మానెయ్యడం గురించి గానీ, వారి ఆదాయాలు పడిపోతుండడం గురించి గానీ మాటమాత్రంగా కూడా ప్రస్తావించరు. వారి ప్రాణాలను, స్వతంత్రతనూ కాపాడడం గురించి, వారికి న్యాయం అందజేసే విషయం గురించి చర్చ జరుగుతుంది. 2014 తర్వాత ముస్లింలపై విద్వేషపూరిత నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ముస్లింలను కొట్టి చంపడం, ఇలాంటి ఘటనల వీడియోలు తీసి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం, ఏ మాత్రం సిగ్గు పడకుండా వీటిపై విజయోత్సవాలు జరుపుకోవడం వంటి ఘటనలు జరుగుతున్నాయి.

భారత్‌లో ముస్లింలపై హింస కొత్త విషయమేమీ కాదు. కానీ ఇలాంటి ఘటనలు సాధారణంగా మారిపోవడం, వీటిపై ప్రభుత్వం పూర్తిగా మౌనం వహించడం మాత్రం కొత్త విషయమే. మొదట్లో ఒకటీ, అరగా జరిగే ఘటనలు ఇప్పుడు రోజువారీగా జరిగే ఘటనలుగా మారిపోయాయి. అంతే కాదు ప్రజల్లో మరో తరహా ప్రచారం మొదలుపెట్టారు. హిందూ అమ్మాయిలను మభ్యపెట్టి, వారిని ముస్లింలుగా మార్చి ఉగ్రవాద కార్యకలాపాల్లో వారిని భాగం చేయాలనే అంతర్జాతీయ కుట్రలో ముస్లిం యువకులు భాగమయ్యారనేదే ఆ ప్రచారం. హిందూ మితవాదులు దీనిని 'లవ్ జిహాద్' అని అంటున్నారు. ఈ సంస్థలకు చెందిన వ్యక్తులు యువ జంటలపై బాహాటంగానే దాడులకు పాల్పడుతున్నారు. ముస్లిం పురుషులను పెళ్లి చేసుకున్న హిందూ అమ్మాయిలు జిహాదీ ఫ్యాక్టరీలో భాగమయ్యారంటూ వారిపై కేసులు కూడా పెట్టారు.

ఈ పదేళ్లలో ముస్లింలకు వ్యతిరేకంగా ఎన్ని ప్రయోగాలు చేయాలో అన్ని చేశారు. చేస్తునే ఉన్నారు. పుస్తకాలను తిరగరాస్తున్నారు. రహదారుల పేర్లు మార్చేస్తున్నారు. చరిత్రను బహిరంగంగా కొల్లగొడుతున్నారు. చక్రవర్తులు మంచి వాళ్లయినా, చెడ్డవాళ్లయినా, వాళ్లు ముస్లింలా, హిందువులా అనేదే చూస్తున్నారు. ముస్లిం ఉపాధి కోరినా, న్యాయం కోరినా, మాల్‌లోకి వెళ్లినా, రైల్లో వెళ్లినా, ఇంటర్నెట్‌లో చాటింగ్ చేసినా, జీన్స్ వేసుకున్నా లేక తను ముస్లిం అని చెప్పుకున్నా, తమ ప్రజాస్వామ్య హక్కులు కోరడం కూడా వారికి ప్రమాదకరంగా మారింది. సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. వారిపై దాడులకు పాల్పడుతున్నారు. భారతీయ ముస్లింలకు అతి పెద్ద దెబ్బ ఏమిటంటే, రాజకీయంగా వారి ఓట్లకు ప్రాధాన్యత లేకుండా పోవడమే.

- డా.ఫజలుల్లాఖాన్,
సీనియర్ జర్నలిస్ట్, 8309321959

భారత ప్రథమ సామాజిక తత్వవేత్త పూలే

అతను అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలంతో పాటు విద్యా వికాసాన్ని అందరికీ చేరవేయాలని ఉద్దేశంతో పాటు మహిళా ఉద్ధరణకు కృషి చేసినాడు.దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను కల్పించడానికి "సత్యశోధక్ సమాజాన్ని" ఏర్పాటు చేశారు. స్వయంగా తన భార్యకు విద్య ను నేర్పి పూణేలో 1848లో బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభించాడు వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా నిర్మించాడు. అమెరికా స్వతం త్ర పోరాటం అతన్ని ప్రభావితం చేయడమే కాకుండా మానవ త్వం విలువైన స్వేచ్ఛ సమాన త్వం మానవత్వం విలువలను గురించి ఆలోచింపజేసింది. "గులాంగిరి" పునే సత్య శోధక సమాజ నివేదిక,తృతీయ రత్న, చత్రపతి శివాజీ, వంటి ముఖ్య రచనలు చేసినాడు తన ఆప్తమిత్రుడైన బ్రాహ్మణ స్నేహితుడి వివాహంలో పూలే బిసి 'మాలి' కులానికి చెందిన వాడు కావడంతో కులవివక్ష గురయ్యాడు ఆనాటి నుంచి బ్రాహ్మణులను విమర్శించడమే కాకుండా బ్రాహ్మణాధిపత్యాన్ని వేదాలను పవిత్రంగా భావించ డాన్ని పూలే వ్యతిరేకించాడు. విగ్రహారాధనను ఖండించాడు స్త్రీ పురుషుల మధ్య లింగ వివక్షను వ్యతిరేకించడం తో పాటు ఐక్యమత్యంతో కూడిన సమానత్వ సమాజాన్ని ఆశిం చాడు. 1853లో వితంతు మహిళల అనాథ శిశువుల కోసం సేవాసదనను ప్రారంభిం చాడు.ఈ తరహాలో ఒక భారతీయ హిందువు ఒక సంస్థను ప్రారంభించడం అదే మొదటిసారి 1868లో తన ఇంటి దగ్గర ఉన్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చాడు .1869 లో 'పౌరోహిత్యం యొక్క బండారం 'పుస్తక రచన చేశాడు. 1877లో సత్యశోధక సమాజం తరఫున దీనబంధు వారపత్రిక స్థాపించాడు.1880 లో భారత ట్రేడ్ యూనియన్ ఉద్యమ పితామహుడు లోకండేతో కలిసి రైతులను కార్మికులను ఏకం చేశాడు. 1891లో అతని రాసిన సార్వజనిక్ సత్య ధర్మ పుస్తకం ప్రపంచ మొత్తాన్ని ఒక కుటుంబం గా వ్యక్తీకరించాడు. భారతదేశంలో కులం గురించిన సిద్ధాంతాన్ని రూపొందించిన తొలి దర్శానికులు అతనే. దేశమనే దేహానికి శూద్రుల ప్రాణం రక్త నాళాల వంటి వాళ్లని చెప్పాడు. మహాత్మా పూలే ఆధునిక భారతదేశంలో సమాజంలో అందరికంటే గొప్ప శూద్రుడు. అగ్రకులాల ఆధి పత్యంలో బతుకుతున్న అణ గారిన కులాలను చైతన్యపరిచి కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేశాడు. అంబేద్కర్ ఒక మాట అంటూ పూలే తన మొదటి గురువు అని సామాజిక ప్రజాస్వామ్యం సాధించడం ముఖ్యం అనే భావన నేను పూలే నుంచి గ్రహించానని గర్వంగా ప్రకటించాడు. పూలే కేవలం కుల వ్యవస్థ వ్యతిరేకి కాదు, సామ్రాజ్యవాద వ్యతిరేకి కూడా. గాంధీజీ కంటే ముందే మహాత్మునిగా జననీరాజనుల అందుకున్న జ్యోతిరావు పూలే దంపతులు నివసించిన భవనం నేటికీ పూణేలో నిలిచి ఉంది. దక్షిణాఫ్రికా జాతీయ ఉద్యమ నాయకుడు నెల్సన్ మండేలా భారతదేశ పర్యట నకు వస్తున్న సందర్భంలో ఆ మహనీయునికి సమర్పించా లని నిర్ణయించుకున్న గౌరవ కానుక మహాత్మా పూలే రచించిన 'గులాం గిరి' సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజలు మహిళలు అభ్యున్నతి కోసం చేసిన కృషికి ఆయనకు మహాత్మా అనే బిరుదు ఇచ్చారు దీర్ఘకాలం జబ్బుతో బాధపడుతూనిరంత రం సమసమాజ స్థాపన కోసం పరితపించిన మహాత్మ పూలే 1890 నవంబర్ 28న కన్నుమూశాడు.

- ఉమాశేషారావు వైద్య, లెక్చరర్

ఆరోగ్యవంతమైన యువత కోసం ఆరోగ్యవంతమైన దేశం

"మద్యం తాగే అలవాటు సరదాగా మొదలవుతుంది. తర్వాత అది అలవాటుగా మారుతుంది. అప్పుడు మన శరీరంలో ఉత్పత్త అయ్యే డోపమైన్, ఎండార్ఫిన్ లాంటి హార్మోన్ లు మెదడును తాత్కాలికంగా ఉత్తేజపరుస్తుంది. చివరకు పూర్తిగా బానిసను చేస్తుంది. నేటి సమాజంలో మద్యం, మత్తు పదార్థాల వినియోగం విచ్చలవిడిగా పెరుగుతోంది. ధనవంతులు, యువత, సామాన్యులు అనే తేడా లేకుండా దానికి బానిస అవుతున్నారు. మత్తులో హత్యలు, అత్యాచారాలు, ఘర్షణలకు పాల్పడుతున్నారు. చిన్నాపెద్ద, ముసలిముతక, నెలలు నిండిన పసిమొగ్గల నుంచి పండుముదుసలి వాళ్లపై అఘాయిత్యాలకు బరితెగిస్తున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో కిరాణా దుకాణాల మాటున విచ్చలవిడిగా బెల్టు షాపులు నడుపుతున్నారు. దాంతో ఉదయం మొదలుకొని అర్ధరాత్రిదాకా యువత, ప్రజలు జోరుగా తాగుతున్నారు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయడానికి మద్యం నిషేధించాలి. డ్రగ్స్ రవాణాను అరికట్టాలి. కఠిన నిబంధనలు, చట్టాలు అమలు చేయాలి. హత్యలు, అత్యాచారాలు 90% వీటి మూలంగానే జరుగుతున్నాయి. ప్రభుత్వం ధనార్జన ధ్యేయాన్ని పక్కన పెట్టి మద్యాన్ని పూర్తిగా రూపుమాపాలి. దానికి యువత, ప్రజలు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా నడుంబిగించాలి".



పచ్చని పల్లెల్లో కుటుంబాల మధ్య మద్యం మహమ్మారి కలహాలు సృష్టిస్తోంది. సాఫీగా సాగే కాపురాల్లో చిచ్చు పెడుతోంది. ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తోంది. దేశానికి వెన్నెముకయిన యువత గ్రంథాలయాల్లో ఉండాల్సిన వారు.. మద్యం దుకాణాల్లో ఉంటూ మత్తులో తిరుగుతున్నారు. దానికితోడు గంజాయి, డ్రగ్స్ కు బానిస అవుతున్నారు. ఇవి హత్యలు, ఆత్మహత్యలు, అత్యాచారాలు, ఘర్షనలకు దారితీస్తున్నాయి. సమాజ శ్రేయస్సు, గ్రామాల అభివృద్ధి, యువత, ప్రజల భవిష్యత్ దృష్ట్యా బెల్ట్ షాపులు నిషేధించాలి. మద్యం షాపుల నిర్వహణను నిర్వహకులు స్వచ్ఛందంగా విరమించుకోవాలి. ప్రజల ఆర్థిక, ఆరోగ్య అంశాలను దృష్ట్యా మద్యాన్ని ప్రభుత్వం రూపుమాపాలి. దానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలి. మద్యపాన నిషేధం విధించిన గ్రామాలను ఆదర్శంగా తీసుకొని పల్లెలు అభివృద్ధి వైపు బాటలు వేయాలి.

కిరాణం.. మందు పురాణం...

దేశానికి పల్లెలు పట్టుగొమ్మల లాంటివి. దేశాభివృద్ధిలో వాటి భాగస్వామ్యం కీలకం. అలాంటి పచ్చని పల్లెల్లో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టకొస్తున్నాయి. గ్రామాల్లో ఉపాధి పేరిట కిరాణా దుకాణాలు ఏర్పాటు చేసి అందులో విచ్చలవిడిగా అర్ధరాత్రి వరకు మద్యం విక్రయిస్తున్నారు. 'ముందు కిరాణం.. లోన మందు పురాణం' నడిపిస్తున్నారు. ఎప్పుడూ అందుబాటులో ఉండడంతో రాత్రి, పగలు తేడా లేకుండా తాగేసి ఆరోగ్యంపాడు చేసుకుంటున్నారు. అంతేకాక దానివల్ల కొన్ని కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. కుటుంబ, సంసార కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఇతర సమస్యలు ఉన్నవారు వాటిని మర్చిపోవడం కోసం మద్యానికి బానిస అవుతున్నారు. తాగడం వల్ల ఉన్న సమస్యల నుంచి ఉపశమనం కలగవచ్చు, వాటిని మర్చిపోవచ్చు అనుకునేవారు అధికం. అది ఎంత మాత్రం నిజం కాదు. మద్యం అలవాటుతో మరిన్ని ఎక్కువ ఇబ్బందులు, కష్టాలను మనం కొని తెచ్చుకునే ప్రమాదం ఉంటుంది.

అవయవాలు పాడైపోయి...

"రక్తంలో ఆల్కహాల్ పెరిగాక మాటల్లో, నడకలో మార్పు వస్తుంది. అవయవాల మధ్య సమన్వయం తగ్గుతుంది. సోయి లేకుండా కిందపడిపోతాం. ఆలోచన విచక్షణ కోల్పోతాం. జీర్ణాశయంలోని మద్యం సరిగ్గా జీర్ణం అవ్వదు. మెదడు, కాలేయం, శరీర ప్రతి అవయవానికీ చే

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే ఆరు గ్యారంటీలు పక్కా

- ఎంపీ రంజిత్ రెడ్డి సతీమణి గడ్డం సీతారెడ్డి వ్యాఖ్యలు
- శంషాబాద్ మండలం నర్కూడ, చౌదరిగూడ గ్రామాల్లో గడప గడప ప్రచారం

శంషాబాద్ రూరల్ ఏప్రిల్ 10 (జనం సాక్షి)

చేవెళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి.రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తే అర్హులైన ప్రతి ఇంటికి ఆరు గ్యారంటీలను అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటారని ఆయన సతీమణి, టీటీడీ బోర్డు మెంబర్ గడ్డం సీతారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వారు శంషాబాద్ మండలం నర్కూడ, చౌదరిగూడ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. తొలుత ఆమె సీతారామస్వామిని అమ్మపల్లి ఆలయంలో దర్శించుకున్నారు. అనంతరం నర్కూడ, చౌదరిగూడ గ్రామాల్లో గడప గడప తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకం ద్వారా స్త్రీలకు ప్రతి నెల రూ. 2500 ఆర్థిక భరోసా ఉంటుందని అన్నారు. రూ. 500/-లకే గ్యాస్ సిలిండర్‌తో పాటు ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నట్టు వివరించారు. రైతు భరోసా, చేయూత, యువ వికాస్ వంటి పథకాలతో ప్రజలకు లబ్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ప్రచార కార్యక్రమంలో సీతా రెడ్డి వెంట తెలంగాణ రాష్ట్ర పాడిపరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్ యాదవ్, ఎంపీటీసీ గౌతమి తదితర నేతలు పాల్గొన్నారు.

అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ రంగంలో కేబీసీ గ్లోబల్ లిమిటెడ్

ఖైరతాబాద్, ఏప్రిల్ 10 (జనం సాక్షి):

జాతీయ, అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ రంగంలో ప్రధాన పోటీదారుగా కేబీసీ గ్లోబల్ లిమిటెడ్(గతంలో కర్ద కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్) నిలవనుందని కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నరేష్ కర్దా బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకట నలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ నిర్మాణ, రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ రంగాల్లో పేరుగాం చిన కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ జాతీయ, అంతర్జాతీ య మార్కెట్లలో తన వ్యూహాత్మక విస్తరణ ప్రణాళి కలను ప్రకటించినట్లు తెలిపారు. 2007లో ఏర్పాటు చేసిన ఈ కంపెనీ రియల్ ఎస్టేట్ పరిశ్రమలో గణనీయమైన ప్రగతి సాధించిందన్నారు. ముఖ్యంగా దేశంలోని నాసిక్‌లో నివాస, నివాస-కార్యాలయ ప్రాజెక్టుల డెవలప్‌మెంట్, అమ్మకాలలో ప్రత్యేకత సాధించిందని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ముందున్న అవకాశాలు తమకు ఎంతో ఆశాజనకంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు.

సమాన పనికి..సమాన వేతనం చెల్లించండి

తెలంగాణ ఆదర్శ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సభ్యులు

జవహర్ నగర్, ఏప్రిల్ 10, (జనం సాక్షి):

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్మికులు సంఘం అధ్యక్షుడు శివబాబు అన్నారు. తెలంగాణ ఆదర్శ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ తాజ్మోహన్‌రెడ్డిని కలిసి వేతనాలు పెంచాలని కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డిని కలిసి వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ వాటర్మెన్స్, ఎలక్ట్రిషియన్స్, బిల్ కలెక్టర్గా విధులు నిర్వహిస్తున్నామని, పెరిగిన నిత్యవరసరాల ధరలకు అనుగుణంగానైనా మాకు వేతనాలు లేవని. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని వేతనాలు పెంచాలని కోరారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని పేర్కొన్నారు. అనంతరం కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ..ఉన్నతాధికారులకు విన్నవించి వేతనాలు పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శివబాబు, ఉపాధ్యాక్షుడు రాములు, చందర్, ప్రేమకుమార్, తిరుపతి, ప్రకాశ్, పెద్దులు, పరుశురాం, మల్లేష్, జాన్, కరుణమ్మ, రేణుక, వెంకమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

43.57 లక్షల సొత్తు స్వాధీనం

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :

ఆన్లైన్ విధానంలో క్రికెట్ బెట్టింగులను నిర్వహిస్తూ ఎంతోమంది జీవితాలలో చీకట్లను నింపుతున్న నలుగురు సభ్యుల రాకెట్ ముఠాను మాదాపూర్ ఎస్ఓటి విభాగం పోలీస్ అధికారులు అదుపులోకి తీసుకున్న సంఘటన బుధవారం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో చోటుచేసుకుంది. మాదాపూర్ జోన్ డిసిపి వెల్లడించిన వివరాల ప్రకారం... మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి మాతృశ్రీ నగర్‌లోని ఓ ప్రైవేట్ అపార్ట్మెంట్ ఐదవ అంతస్తులో ఆన్లైన్ విధానంలో క్రికెట్ బెట్టింగ్ జరుగుతుందన్న సమాచారం మాదాపూర్ ఎస్ఓటివిభాగం పోలీసులకు అందింది. దీంతో ఎస్ఓటి విభాగం పోలీస్ అధికారులు, మియాపూర్ పోలీస్ అధికారులతో కలిసి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సదరు భవనంపై రైడ్ చేశారు. దీంతో ఆన్లైన్ విధానంలో క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్న పరిస్థితులు స్పష్టంగా కనిపించడంతో పోలీసు అధికారులు 40 లక్షల రూపాయల నగదు, 2 లక్షల 70 వేల రూపాయల విలువ చేసే 8 మొబైల్ ఫోన్లు, 1.5 లక్షల రూపాయల విలువ చేసే 3 ల్యాప్ టాప్ లు, 80 వేల రూపాయల విలువ చేసే రెండు ఖరీదైన ట్యాబ్ లు, 2 కీప్యాడ్ఫోన్లు తదితర 43.57 లక్షల రూపాయల విలువ చేసే సొత్తును సదరు భవనం నుండి స్వాధీనం చేసుకోవడంతో పాటు ఆలూరు త్రినాథ్ (34), మనం రాజేష్ (33), బొల్లె స్వామి (30), మరిపెన్న గణపతి రావు(57) లను పోలీసుల అదుపులోకి తీసుకొని విచారించగా తీగ లాగితే డొంకంతా కదిలినట్టు ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ విధానం మొత్తం పూసగుచ్చినట్టు ఎస్ఓటి అధికారులకు తెలిపారు. కాగా వీరిని ఒక బృందంగా నడిపిస్తున్న ప్రధాన సూత్రధారి శాఖమూరి వెంకటేశ్వరరావు అలియాస్ చిన్ను పరారీలో ఉన్నాడని, త్వరలోనే అతనిని కూడా అరెస్టు చేసి కేసు దర్యాప్తును మరింత ముందుకు తీసుకు వెళ్తామని డిసిపి మీడియాకు తెలియజేశారు. ఈజీ మనీ కోసం తామెంత చెబుతున్నప్పటికీ కొందరిలో మార్పు రావడంలేదని, ఇప్పటికే ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ మోసాలకు తమ జీవితాలను అర్ధాంతరంగా చాలించడంతోపాటు వారిని నమ్ముకున్న కుటుంబాలను నట్టేట ముంచిన సందర్భాలను గుర్తు చేస్తూ ఇలాంటి ఆన్లైన్ మోసాల వైపు ప్రజలు వెళ్లకూడదని కోరారు.

మండుతున్న ఎండల్ని తట్టుకోలేకపోతున్నా..!

- పని గంటలని సర్దుబాటు చేయండి
- మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మల్లేష్

శంషాబాద్, ఏప్రిల్ 10 (జనం సాక్షి)

శంషాబాద్ మున్సిపాలిటీ కార్మికులు ఎండాకాలం నేపథ్యంలో ఎండలు మండుతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సమయం సర్దుబాటు చేయాలని మున్సిపల్ వర్కర్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధక్షులు నీరటి మల్లేష్ ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు నీరటి మల్లేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఎండలకు తట్టుకోలేక కార్మికులు నాన ఇబ్బందులు పడుతున్నారు. భానుడి భగభగతో మున్సిపల్ కార్మికులు నిరసించి అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. వేసవి కాల నేపథ్యంలో రెండు నెలల ఎండాకాలంలో ఉదయం 5 గంటల నుంచి 12:00 వరకు పని చేయించాలన్నారు. రేపటి ఉదయం కోసం శక్తిని కూడగట్టుకుని పనిచేయడానికి ఈ రెండు నెలలు పాటు సమయం సర్దుబాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ శంషాబాద్ అధ్యక్షులు ప్రవీణ్, ఉపాధ్యక్షులు యాదమ్మ, శంషాబాద్ మున్సిపాలిటీ కమిటీ సభ్యులు నాగేష్, నర్సింగ్ రావు, ఇందిరా, సత్తయ్య ,సాయి, దశరథ తదితరులు పాల్గొన్నారు.

ఏరియల్ షేర్ ద లోడ్ ప్రచారం 7వ ఎడిషన్ ప్రారంభం

ఖైరతాబాద్, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :

గత 9 సం వత్సరాలుగా ఏరియల్ ఇండియా గృహాలలో ఇంటి పనుల అసమాన విభజన గురించి నిరంతరం సంభాషణలను రేకెత్తించిందనీ, షేర్ ద లోడ్ కోసం మరింత మంది పురుషులను కోరిందని పీ అండ్ జీ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ ముక్తా మహే శ్వరి, బీబీడీఓ చైర్మన్, క్రియేటివ్ ఆఫీసర్ జోసీ పాల్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందుతున్నప్పుడు, పురుషులు తమ భాగస్వాములకు సమానంగా మద్దతు ఇవ్వడం ప్రాముఖ్యతను ఎక్కువగా గుర్తించామన్నారు. తాము 2015లో ఈ ప్రయాణాన్ని ప్రారంభించినప్పటి నుండి, ఇంటి పనులు, లాండ్రీ వంటివి కేవలం స్త్రీల ఉద్యోగమని నమ్మే పురుషుల శాతం 79 శాతం నుండి 25 శాతంకి బాగా తగ్గిందన్నారు. అయినప్పటికీ, మరింత పురోగతి అవసరాన్ని గుర్తిస్తూ, ఏరియల్ పురుషులను ఇంటి పనుల భౌతిక అంశాన్ని అంగీకరించడమే కాకుండా మానసిక భారాన్ని పంచుకోవడానికి ఇంట్లో జట్టుగా వ్యవహరించేలా ప్రోత్సహిం చడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. ఏరియల్ తాజా చిత్రం, హెూమ్ టీమ్స్ షేర్ ద లోడ్‌లో గృహాలలో ఒక జట్టు చైతన్యాన్ని పెంపొందించడం ఇంటి పనులను సమిష్టి బాధ్యతగా పునరుద్ఘాటించడంపై దృష్టి కేంద్రీకరించబడిందని చెప్పారు.

పండుగలు జాతీయతకు, సంస్కృతి వికాసాన్నికి నిదర్శనం

పెబ్బేరు ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ ఎంపీ, రావుల

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 10 (జనం సాక్షి)

మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పెబ్బేరు మజీద్ నందు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల మౌజాంలను, ఇమామ్‌ను ఘనంగా సన్మానించారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ క్రమశిక్షణ, ధార్మికత, దాతృత్వాన్నికి ప్రతీక అని అన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, సోదర భావంతో ఉండాలని ముస్లిం సోదరులు దీక్ష చేస్తారని వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఛైర్మెన్ వైస్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, కర్రే స్వామీ, మాజీ మార్కెట్ ఛైర్మెన్ బుచ్చిరెడ్డి, వనం రాములు, దిలీప్ రెడ్డి, ఎం రాజశేఖర్, గోల్డ్ బాలస్వామి, మాధవ్ రెడ్డి, ఫజల్, మాజీద్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ఎం.డి.గౌస్, అర్.వెంకటస్వామి, సంతోష్, జోహెబ్ హుస్సేన్ పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన హరి వర్ధన్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి

కాప్రా, ఏప్రిల్ 10 (జనం సాక్షి)

మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. మల్కాజిగిరిలో సీఎం రేవంత్ రెడ్డి గతంలో గెలిచిన విషయాన్ని గుర్తు చేశారు. బుధవారం చర్లపల్లి డివిజన్, చక్రిపురంలోని శ్రీకృష్ణ కన్వెన్షన్‌లో ఉప్పల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఎన్నికల కోఆర్డినేటర్ సిద్దేశ్వర్, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి యాదవ్, స్వర్ణ రాజు శివమణి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికలు జరిగే వరకు కార్యకర్తలందరూ అందుబాటులో ఉండాలన్నారు. అభ్యర్థి ఉన్నా లేకున్నప్పటికీ నియోజకవర్గంలో ఇంటింటికి తిరుగుతూ.. ప్రచారం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధన్ పల్ రెడ్డి, పావని రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవ రెడ్డి, అంజి రెడ్డి, సీత రామ్ రెడ్డి, కృష్ణ రెడ్డి, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారం అరుణ్, జలగం వెంకటేష్, మాజీ కౌన్సిలర్ రాజేందర్, పత్తి కుమార్, మల్లాపూర్, నాచారం కాప్రా, హెచ్‌బి కాలనీ, ఏ.ఎస్.రావు నగర్, చెర్లపల్లి డివిజన్ అధ్యక్షులు ప్రసాద్, అంజయ్య, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, సాయి, శ్రీకాంత్ గౌడ్, నాగ శేషు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్ది శ్రీనివాస్, యాదగిరి, హేచ్ఛర్ మోహన్, పోచయ్య, పెద్ది నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణలను సహించేది లేదు-జెడ్‌సి

కూకట్ పల్లి ఏప్రిల్ 10(జనం సాక్షి):

రోడ్డు ఆక్రమణలు సహించేసి లేదు అని కూకట్ పల్లి జోనల్ కమీషనర్ అభిలాష అభినవ్ అన్నారు. కూకట్ పల్లి నేషనల్ హైవే 65 పక్కన అనుకుని ఉన్న సబ్వేను ఆక్రమించి షాపింగ్ మాళ్లకు పార్కింగ్‌గా వాడుకుంటు బాటసారులకు, వాహన దారుల కు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న నిత్యం రహదారిపై నరకం చూస్తున్న ప్రయాణికులు ఇల్లాంటి పుట్ పత్ ను ఎవరు ఆక్రమించిన మున్సిపల్ అధికారులు సాహించేది లేదు అని కొరడా ఝుళిపించారు. నేషనల్ హైవే అథారిటీ ప్రకారం హైవే రోడ్ల పక్కన ప్రజా సౌకర్యాల నిమిత్తం సబ్వే వదలడం జరుగుతుంది. దానిని పూర్తిగా కబ్జా చేసి షాపింగ్ మళ్ళు ఆక్రమించి ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నరు. తెరాస ప్రభుత్వంలో వాళ్ళ పలుకు బడి ఉపయోగించి అధికారులను అటు వైపు రాకుండా చేసుకున్నారు. ఫిర్యాదులు చాలా అందటంతో జోనల్ కమీషనర్ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు సర్కిల్ సెక్షన్ ఆఫీసర్ సోమేశ్ కుమార్ సిబ్బందితో ట్రాఫిక్ పోలీసుల తో పాటు పాల్గొని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నుండి వివేకానంద నగర్ కామన్ వరకు సబ్ వే పార్కింగ్‌ను ధ్వంసం చేసి రాకపోకలకు అనువుగా మలిచారు.

కష్టాల్లో ఉన్న రైతులను పట్టించుకోని కాంగ్రెస్

- ఎండిపోయిన పంటలను నష్ట పరిహారం ఇవ్వాలి
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని , రైతులు రాజులుగా ఉన్నారని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హన్వాడ మండలం అంబటోని పల్లి గ్రామంలో ఎండిన వరి పంట పొలాలను ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డితో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన పలువురు రైతులతో వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఏప్రిల్ మాసంలో పంటల వద్దకు వాహనాలు పంపించి ధాన్యం సేకరించేవాళ్లమని, ఇప్పుడు పంటలు ఎండిపోవడంతో పశువులు, గొర్రెలు మేపేందుకు రైతులు వదిలేసినా పరిస్థితి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాగు నీరు అందించలేక వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని, ఏ రైతును కదిలించిన కన్నీరుపెట్టుకుంటున్నారని , తొమ్మిదిన్నర సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎప్పుడు ఇలాంటి దుస్థితి లేదన్నారు. సాగునీరు లేక పంటలు ఎండుతున్నాయని, తాగునీరు లేక గ్రామాల్లో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదు అన్నారు. కాంగ్రెస్ కు ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదని ఆయన విమర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు ఎలాంటి అబద్ధపు మాటలు చెప్పాలి , వారిని ఎలా మభ్య పెట్టాలి, ఎలా గెలవాలి అనే ధ్యాస తప్ప మరొకటి లేదన్నారు. ఇప్పటికే గ్రామాల్లో నీటి వినియోగానికి ట్యాంకర్లు కొంటున్నారని పంట పొలాలు ఎండకుండా కాపాడుకునేందుకు రైతులు ట్యాంకర్ల ద్వారా పంటలు తడుపుకుంటున్నారని చెప్పారు. రైతుబంధు పూర్తి స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందించలేకపోయిందన్నారు. రానున్న పార్లమెంట్, మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని, రైతుల సంక్షేమం మరిచిన కాంగ్రెస్, బీజేపీ లకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు. రైతులను రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోని కాంగ్రెస్, బిజెపి ఎంపీ అభ్యర్థులు, పార్టీల నాయకులు ప్రచారానికి గ్రామాల్లోకి వస్తే నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి దేయంగా ప్రజా సంక్షేమమే పరమావధిగా తెలంగాణలో పరిపాలన కొనసాగించిన బిఆర్ఎస్ మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎండిన పంటలకు వెంటనే ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పంటలు పరిశీలించిన వారిలో ఎంపీపీ బాలరాజు, సీనియర్ నాయకులు కరుణాకర్ గౌడ్, రమణ రెడ్డి, కొండా లక్ష్మయ్య, వడ్ల శేఖర్, బసి రెడ్డి, వెంకటేష్, చెన్నయ్య, కృష్ణయ్య గౌడ్, నరేందర్, చెన్నయ్య, టంకార రాజు, నాగన్న, జంబులయ్య మండల పరిధిలోని మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు ఉన్నారు.

మరో హరిత విప్లవానికి నాంది పలికిన నిరంజనుడు

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 10(జనం సాక్షి)

తెలంగాణలో హరితవిప్లవానికి నాంది పలికిన మరో స్వామినాథన్‌గా మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి నిలిచారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత మరో హరిత విప్లవానికి నాంది పలికిన నాయకుడు మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వ్యవసాయ పక్షపాతిగా ఆదునిక వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తూ రాబోవు రోజులలో ఆయిల్ ఫామ్ పంటలను యువతకు, రైతాంగానికి పరిచయం చేసిన ఘనత నిరంజన్ రెడ్డికే దక్కుతుంది. వ్యవసాయ శాఖ మంత్రిగా పంజాబ్ రాష్ట్రంతో పోటీ పడి మూడు కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించే రైతులను కార్యోన్ముఖులను చేసిన ఘనత ఆయనదే. ఈనాడు కొత్తకోట మండలం పాత జంగామాయపాల్లి నందు ఆదర్శ రైతు కృషి పండిట్ లక్ష్మీ కాంత్ రెడ్డి సాగు చేసిన 22ఎకరాల ఆయిల్ ఫామ్ పంటలను పరిశీలించిన మీదట ఆయనకు అందులోని మెళుకువలు , ఆధునిక పద్ధతులు వివరించారు. ప్రతి మొక్కను పరిశీలించి ఆప్యాయతతో తడిమిచూసి అందుకు కావలసిన అవసరం సూచించారు. గతంలో తాను మాట ఇచ్చిన ప్రకారం ఆయిల్ ఫామ్ మొక్కలను నాటి రైతును ఆనందపరిచారు. అలుపు అలసట ఎరుగని నాయకుని చూసి ప్రజలు మేము తప్పు చేశామా అని మదన పడ్డారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేణు, పవన్ కుమార్ రెడ్డి, సంబు యాదయ్య, నాగరాజు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాల వల్లే ప్రజలకు

సాగు, తాగు నీటి కష్టాలు

- రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు
- నిరుద్యోగులను మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ, ధైర్యం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం
- మండు వేసవిలో కూడా పరిశ్రమలకు గృహాలకు 24 గంటలు కరెంటు అందిస్తున్నాం
- 50 హెచ్‌పి మోటార్‌తో ఓ మాజీ మంత్రి బంధువు రిజర్వాయర్ నుండి అక్రమంగా నీళ్లు తరలిస్తున్నారని రైతుల ఆవేదన

వీపనగండ్ల, ఏప్రిల్ 10 (జనం సాక్షి)

వీపనగండ్ల మండల కేంద్రంలోని గోపల్ దిన్నె రిజర్వాయర్ ను తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు మరియు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వైఫల్యాల వలన ఉమ్మడి పాలమూరు జిల్లాలో తాగు మరియు సాగునీటికి రైతులు ప్రజలు ఇబ్బంది పడవలసిన అవసరం వచ్చిందని తెలిపారు. బుధవారం ఉదయం చిన్నంబావి, వీపనగండ్ల, పాన్ గల్ మండలాలకు తాగునీటిని అందించే గోపల్ దీన్నే రిజర్వాయర్ ను మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. వర్షాలు సరిగా లేకపోవడంతో ఎగువ ప్రాంతాల నుండి వచ్చే నీరు లేకపోవడంతో ప్రజలకు సాగు మరియు తాగు నీరుకు ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సాగు మరియు తాగునీరు ఇబ్బందులు కలగకుండా నీటి సరఫరా చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఓ మాజీ మంత్రి బంధువు వ్యవసాయానికి గోపల్ దిన్నె రిజర్వాయర్ నుండి ప్రత్యేక పైపులైన్ ద్వారా 50 హెచ్.పి మోటార్ ద్వారా నీళ్లను తన వ్యవసాయ పొలానికి సరఫరా చేసుకుంటున్న కూడా అధికారులు పట్టించుకోవడంలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి రైతులు తీసుకురాగా వెంటనే స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు జూరాల అధికారులతో, విద్యుత్ ఎస్.ఇ తో చరవాణి ద్వారా మాట్లాడారు. వారు మాట్లాడుతూ రిజర్వాయర్ బ్యాక్ వాటర్‌లో వేసిన 50 హెచ్‌పి మోటర్ ను వెంటనే తొలగించాలని, నిబంధనలకు విరుద్ధంగా మరియు అక్రమంగా మోటార్ వేసినట్లు అయితే కేసు పెట్టి, ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఎస్.ఈ ని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పటికీ నాలుగు నెలలు అయిందని, ప్రజా సమస్యల పరిష్కారం పైన దృష్టి పెడుతున్నామని తెలిపారు. వీపనగండ్ల, చిన్నంబావి, పానగల్ మండలాలకు తాగునీటి కోసం 0.1 టిఎంసి నీళ్లు అవసరం ఉన్నందున జూరాల నుండి నీళ్లు వదిలేలా అధికారులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం జూరాల రిజర్వాయర్లు 0.4 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు జూరాల అధికారులు చెబుతున్నారని తెలిపారు. కొల్లాపూర్ ప్రాంతానికి సింగోటం రిజర్వాయర్ మరియు జొన్నలబగుడ రిజర్వాయర్ ద్వారా తాగునీరు అందిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన నీటిని నిల్వ చేయకుండా ఆంధ్ర ప్రాంతానికి అక్రమంగా తరలించారని దీనితో నీటి సమస్య ఏర్పడిందని తెలిపారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత అధికంగా ఉన్నా కూడా పరిశ్రమలకు, గృహ అవసరాలకు 24 గంటల పాటు విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగు నెలలోనే లక్షల ఉద్యోగాలు భర్తీ చేశామని మరియు ఉపాధ్యాయ, గ్రూప్స్ తదితర నోటిఫికేషన్లు ఇస్తున్నామని తెలిపారు. నిరుద్యోగులను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది అని, నిరుద్యోగులకు భరోసా మరియు ధైర్యం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, పాన్ గల్ సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బాల్ రెడ్డి, వీపనగండ్ల మండల రైతు బంధు సమితి సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య, నారాయణరెడ్డి, వీపనగండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు, మాజీ సర్పంచ్ లు గంగిరెడ్డి, బీచుపల్లి, తిరుపతయ్య రంజిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పాము రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నరసింహ మునిగొండ గోపి, బసవరాజ్ గౌడ్, రవీందర్ రెడ్డి, మహేష్, వెంకటయ్య వెంకట రాజయ్య, వెంకట స్వామి, రాజు, భరత్ రెడ్డి తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మెదక్ గడ్డ గులాబీ అడ్డా

- లోకల్ లీడర్ వెంకట్రామరెడ్డి గెలుపు ఖాయం..
- కాంగ్రెస్ పాలన అభయ హస్తం కాదు..శూన్య హస్తం
- చెడ్డి గ్యాంగ్ లీడర్ లా రేవంత్ రెడ్డి మాటలు
- మాజీ, మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు..

సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 10 (జనం సాక్షి)

పఠాన్ చెరుబీ 6 గ్యారంటీలు అంటూ..అభయ హస్తం అంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ప్రజలకు శూన్యహస్తం అందించిందని మాజీ మంత్రి , సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఎద్దేవా చేశారు. పఠాన్ చెరు మండలంలోని రుద్రారం గ్రామంలోని గణేష్ గడ్డలో గల శ్రీ గణేష్ దేవాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డిలతో కలిసి ప్రచార రథాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి హరీష్ రావు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలో కాంగ్రెస్ నాయకులు ఆచరణ సాధ్యం కాని, అలివి కాని హామీలు ఇచ్చి ప్రజలను డోఖా చేసిందన్నారు. మార్పు మార్పు అని ఉన్న సంక్షేమ పథకాలకు కొత పెట్టారన్నారు. పాల పొంగులా కాంగ్రెస్ పాలన అసలు స్వరూపం భయటపడిందన్నారు. 6 గ్యారంటీల కోసం రాహుల్, ఏఐసీసీ మాట అన్నారని, 120 రోజులు గడుస్తున్నా అమలు చేయడం లేదన్నారు. వరి పంటకు బోనస్ 500 ఇవ్వాలని మాజీ సీఎం కేసీఆర్ అడుగితే సీఎం రేవంత్ రెడ్డి అవాకులు, చెవాకులు పేలుతున్నారని, నువ్ సీఎం వా లేక చెడ్డి గ్యాంగ్ సభ్యుడివా..అని విమర్శించారు. నీకు చేతనైతే 2 లక్షల రుణమాఫీ చెయ్యి, రైతు భరోసా ఇవ్వు కరెంటు బాగా ఇవ్వు..ఫేక్ వార్తలు, లీక్ వార్తలు ఎన్ని రోజులో సాగవన్నారు. మెదక్ గడ్డ బీఆర్ఎస్ పార్టీకి అడ్డ అని, 2001 నుండి ఇక్కడ మెదక్ పార్లమెంటులో బీఆర్ఎస్ హవా కొనసాగుతుందన్నారు. 11 ఏళ్ళు ఉమ్మడి మెదక్ జిల్లాలో పనిచేసిన, విద్యావంతుడు వెంకట్రామరెడ్డిని గెలిపించుకుంటే ఎంతో మేలు జరుగుతుందన్నారు. పార్లమెంటులో తెలంగాణ గళం వినిపిస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కూలీకి వేసవిలో

ఉపాధి కల్పించాలి

జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

ఉపాధి హామీ పనులు ప్రతి కూలీకి కల్పించి వేసవిలో ఉపాధి కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. బుధవారం కోస్గి మండలంలోని చెన్నారం కదంపల్లి గ్రామాలలో జరిగే జాతీయ ఉపాధి హామీ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ వేసవిలో ఉపాధి కల్పించేందుకు ఉపాధి పనులు ప్రారంభించిందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. ప్రతి కూలికి త్రాగునీరు ఇతర సదుపాయాలు కల్పించారు. చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం త్రాగునీటి పనులను పరిశీలించారు. వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామాలలో చేతిపంపులు మరమ్మతులు నిర్వహించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించేందుకు కృషి చేయాలన్నారు. చెన్నారం మండల్ పరిషత్ ప్రైమరీ స్కూల్ తనిఖీ చేశారు.

నకిలీ విత్తనాల విక్రయాలపై ఉక్కు పాదం

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

నకిలీ విత్తనాలు విక్రయిస్తూ రైతులను మోసం చేసే వారిపై ఉక్కు పాదం తప్పవని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం నకిలీ విత్తనాలు పట్టుబడ్డ అంశంపై విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట మండలం సింగారం గ్రామంలో పూజారి మల్లప్ప ఇంట్లో దాదాపు 16 బ్యాగులలో ఎనిమిది క్వింటాళ్ల నకిలీ ఆప్టి కాటన్ విత్తనాలను టాస్క్ ఫోర్స్, లోకల్ పో లీసులు, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి భారీగా నకిలీ పత్తి విత్తనాలు పట్టుకోవడం జరిగిందన్నారు. ఇవి కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా గురు మిట్ కల్ తాలూకా మల్లాపూర్ గ్రామానికి చెందిన జాజాపురం నర్సప్ప అనే వ్యక్తి నకిలీ పత్తి విత్తనాలను రాయచూరు శక్తి నగర్‌కు చెందిన బ్రహ్మయ్య కాటన్ మిల్ వద్ద తక్కువ రేటుకు 9 క్వింటాళ్ల విత్తనాలను కొనుగోలుచేసి బొలెరో ఆటోలో తీసుకువచ్చి సింగారం గ్రామంలో తన మామ పూజారి మల్లప్ప ఇంట్లో నిల్వ చేయడం జరిగిందని తెలిపారు. అందులో ఉట్కూరు మండలం నిడుగుర్తికి చెందిన కురువ బుగ్గప్పకు అమ్మినట్లు తెలిసిందన్నారు. మరి కొంతమంది రైతులకు నకిలీ విత్తనాలను అమ్మే క్రమంలో సమాచారం మేరకు దాడులు నిర్వహించి 8.85 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వాటి విలువ రూ. 8,85,000 ఉంటుందన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలని లైసెన్స్ కలిగిన వ్యాపారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి రసీదులు తప్పకుండా తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎవరైనా నకిలీ విత్తనాలు సరఫరా చేసిన, విక్రయిస్తున్నట్లు తెలిస్తే జిల్లా పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, సీఐలు శివ శంకర్, రామ్ లాల్, ఎస్సై వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ అధికారి శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

పేట ఈద్గాను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి)

నారాయణపేట ఈద్గాను బుధవారం పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి సందర్శించారు. గురువారం రంజాన్ పండుగను పురస్కరించుకొని ఈద్గా లో ముస్లిం సోదరులు ఈదుల్ ఫితర్ నమాజ్ చేసుకునేందుకుగాను ఈద్గాలో చేపట్టిన పలు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈద్గా కమిటీ మరియు మైనారిటీ మున్సిపల్ కౌన్సిలర్ల విన్నపం మేరకు ఎమ్మెల్యే చొరవతీసుకోని గతంలో ఎన్నడు లేని విధంగా వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని నమాజ్ కు వచ్చే ముస్లిం సోదరులు ఎండ వేడిమికి ఇబ్బందులు పడకుండా వారికి టెంట్‌లు మరియు సరిపడ మంచినీటి క్యాన్ లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల కోడ్ కారణంగా ఇంకా పలు పనులు చేపట్టడం వీలు కాలేదని వచ్చే సంవత్సరం ఈద్గాలో మరిన్ని సౌకర్యాలు సమాకూర్చి పండుగను ఆనందమయంగా జరుపుకోనేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, పుర కౌన్సిలర్ ఎండి సలీం, మహిమూద్ ఖురేషి, యూసఫ్ తాజ్, అబ్దుల్ రహమాన్ చాంద్, మైనొద్దీన్, మున్వర్ ఫారుకి, మూర్తుజా చాంద్, ఈద్గా కమిటీ చైర్మన్, కౌన్సిలర్ అమీరుద్దీన్, యంఐఎం నాయకులు అబ్దుల్ ఖాదర్, షాబుద్దీన్, తదితరులు ఉన్నారు.

చిరుత పులిని చంపిన నిందితులు రిమాండ్

దౌల్తాబాద్ ఏప్రిల్ 10(జనం సాక్షి)

సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన దౌల్తాబాద్, మెదక్ జిల్లా చేగుంట మండలంలోని బోనాల అడవి సరిహద్దులో ఇటీవల చిరుత పులిని వలలో వేసి చంపి అవయవాలను తీసుకున్న నిందితులను బుధవారం నిందితులైన సాయికుమార్ అలియాస్ సాయిలు, తన సోదరుడు ఎల్లం, గుండెకాయ రాములు, గుండెకాయ నర్సింలు ను సిద్దిపేట కోర్టులో హాజరపరచామని అడవి శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన్యప్రాణాలను చంపిన వాటికి హాని చేసిన వ్యక్తులు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు.

అమ్మ ఆదర్శ కమిటీలతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మక్తల్, ఏప్రిల్ 10 (జనం సాక్షి)

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం మక్తల్ పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మక్తల్ నియోజక వర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌గా ఆయా గ్రామ సంఘాల అధ్యక్షురాలు వ్యవహరిస్తారని, కో చైర్మన్‌గా ఆ పాఠశాల హెచ్ఎం ఉంటారని, ఈ ఇద్దరితోపాటు కమిటీలో ప్రతి తరగతి నుంచి ముగ్గురు విద్యార్థుల తల్లులు సభ్యులుగా ఉంటారని ఆయన తెలిపారు. అయితే కమిటీలో అన్ని సామాజిక వర్గాల చెందిన మహిళలకు చోటు కల్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు రెండేళ్ల పాటు కొనసాగుతాయని, ఆయా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలలలో మౌలిక సదుపాయాల కల్పనకు తీర్మానాలు చేసి అభివృద్ధి పనులను చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీలు పాఠశాలలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పరిశీలించడంతోపాటు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, పాఠశాల అభివృద్ధి పనులతో పాటు, ప్రభుత్వ పరంగా పాఠశాలలకు మంజూరైన నిధుల వినియోగంలోనూ కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. కాగా ఈ కమిటీల ద్వారా రూ.25 వేల వరకు పాఠశాలల్లో కిటికీలు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల మరమ్మతులు, తరగతి గదిలో ఎలక్ట్రిసిటీ స్విచ్ బోర్డుల ఏర్పాటు పనులను చేసుకోవచ్చని కలెక్టర్ కోయ శ్రీహర్ష చెప్పారు. ఇక రూ.50 నుంచి లక్ష వ్యయం వరకు చేసే అభివృద్ధి పనులకు ఎంపీడీవో అనుమతి తీసుకుని ఎవరైతే తొందరగా పనులు చేస్తారో వాళ్ళకే ఆ పనులు కమిటీ తీర్మానం చేసి అప్పగించాలని ఆయన తెలిపారు. లక్షకు మించి చేసే అభివృద్ధి పనులకు తాను (కలెక్టర్) అనుమతి ఇస్తానని చెప్పారు. కాగా ఈ అభివృద్ధి పనులన్నీ మళ్లీ పాఠశాలలు పున: ప్రారంభమయ్యే లోపు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సదస్సులో పంచాయతీ రాజ్ ఈఈ హీర్యా నాయక్, అడిషనల్ డిఆర్డిఓ అంజయ్య, మక్తల్ ఎంపీడీవో గోవింద్ రావు, తహశీల్దార్ సువర్ణ రాజ్, ఏంఈఓ వెంకటయ్య, సిఎంఓ రాజేంద్ర కుమార్, సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి

- మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

కోహెడ ఏప్రిల్ 10 (జనం సాక్షి)

మండలం కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ అధ్యక్షులు పెరుగు నరేందర్ రెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కరీంనగర్ మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్, హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు వొడితేల సతీష్ కుమార్‌లు పాల్గొన్నారు. త్వరలో జరగబోయే ఎంపీ ఎలక్షన్స్‌కి సంసిద్ధంగా ఉండాలి అని కార్యకర్తలతో వారు చర్చించారు. బిఆర్ఎస్ సత్తా చాటాలని వారు పిలుపునిచ్చారు.పార్టీ మారడంపై ఓ విలేకరి ప్రశ్నించగా కెసిఆర్ నమ్ముకున్న వాళ్ళు పార్టీని వీడుతున్నారు. కెసిఆర్ నమ్ముకున్నవాళ్లు పార్టీ కోసం కొట్లాడుతున్నారు అని జవాబు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు,మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్, సీనియర్ నాయకులు కొక్కుల సురేష్,ఆవుల మహేందర్, పూల బాలయ్య అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ డీకే అరుణ

కాంగ్రెస్ పాలమూరు ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి

మక్తల్, ఏప్రిల్ 10(జనం సాక్షి)

అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీచంద్రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత పదేళ్లుగా కేంద్ర రాష్ట్రాల్లో అధికారాన్ని చెలాయించిన బిజెపి బిఆర్ఎస్ పార్టీలు చేసింది ఏమీ లేదని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి ఐదేళ్లు ఎంపీగా ఉండి ఎక్కడ కనిపించలేదని అన్నారు. ఇక బిజెపి నుండి బరిలో ఉన్న అభ్యర్థి వెన్నుపోటు రాజకీయాలకు బిజెపి నాయకురాలు డీకే అరుణ కేరాఫ్ అడ్రస్ అని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. డీకే అరుణ ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీకి వెన్నుపోటు పొడవడం ఆమె నైజం అని అన్నారు. బుధవారం మక్తల్ పట్టణంలోని ద్వారకా గార్డెన్ ఫంక్షన్ హాల్లో స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి డిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ఎన్నికల నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మక్తల్ అసెంబ్లీ స్థానంలో సొంత పార్టీ అభ్యర్థికి వెన్నుపోటు పొడిచి తన తమ్ముడు బిఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి గెలుపుకు మద్దతు ఇచ్చారని ఆరోపించారు. అదేవిధంగా గద్వాలలో బిసి ముద్దుబిడ్డ కాంగ్రెస్ అభ్యర్థి సరితమ్మ గెలుపును జీర్ణించుకోలేక సొంత పార్టీ అభ్యర్థి వాల్మీకి బోయ శివారెడ్డికి వెన్నుపోటు పొడిచి తన అల్లుడు బిఆర్ఎస్ అభ్యర్థి కృష్ణ మోహన్ రెడ్డికి మద్దతు ఇచ్చారని అన్నారు. అలాంటి వ్యక్తికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని మక్తల్ నియోజకవర్గంలో భారీ మెజార్టీ వచ్చేలా పార్టీ కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ కే. వనజ ఆంజనేయులు గౌడ్, మాజీ జెడ్పిటిసి జి. లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిపి గడ్డంపల్లి హనుమంతు, నాయకులు బోయ రవికుమార్, బి .గణేష్ కుమార్,కట్ట సురేష్ కుమార్, కోళ్ల వెంకటేష్, కావలి శ్రీహరి, రహీం పటేల్, సాలంబిన్ కుమార్, గొల్లపల్లి నారాయణ, చెన్నయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ మహిళల నిరంతర పోరాటం

> "ఆదివాసీ సంప్రదాయాల్లో ఒక్క పూలో-ఝూనో మాత్రమే కాదు, ఆమె పూర్వీకులు, అలాగే ప్రస్తుత కాలంలో కూడా ఆ పోరాటాల్ని కొనసాగిస్తున్న మహిళలు చాలా మంది ఉన్నారు. పోరాటం వారి జీవితంలో ఒక భాగం."
>
> - సీమా ఆజాద్

మన దేశంలో అతిపెద్ద మహిళా సంఘం 'క్రాంతికారి ఆదివాసీ మహిళా సంఘటన్' అని మీకు తెలుసా. దేశంలోని వెనుకబడిన ప్రాంతమైన దండకారణ్యంలో ఉన్న ఈ సంఘ సభ్యుల సంఖ్య కొన్ని సంవత్సరాల క్రితం వరకు తొంభై వేల దాకా ఉండింది.

అన్యాయానికి వ్యతిరేకంగా ఉన్న వారి చైతన్యాన్ని చూసినప్పుడు, "ప్రధాన స్రవంతి" అని పిలవబడే వారు ఆదివాసీల స్రవంతిని అనుసరించడం ద్వారా ప్రకృతిని రక్షించడం, అన్యాయాన్ని ఎదిరించడం లాంటివి నేర్చుకోవాలని చెప్పడం సముచితంగా ఉంటుంది. ఇది కేవలం ఈనాటి విషయమే కాదు, భారతదేశ చరిత్రనే ఆదివాసీల తిరుగుబాట్లతో నిండి ఉంది. వారు ప్రకృతిని తమ పూర్వీకులుగా భావించారు. ఎవరికీ బానిసలుగా వుండడానికి అంగీకరించలేదు. 1857 తిరుగుబాటుకు ముందు, ఆదివాసీలు బ్రిటిష్ పాలన అడవుల్లోకి చొరబడటానికి, వడ్డీ వ్యాపారులు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడారు. వీటిలో -హూల్, -ఉల్గులాన్', -భూమ్ కాల్' వంటి తిరుగుబాట్లు చరిత్రలో నమోదు అయాయి, కానీ దేశవ్యాప్తంగా జరిగిన ఇటువంటి వందలాది తిరుగుబాట్ల ప్రస్తావన ఎక్కడా కనిపించదు.

ఈ తిరుగుబాట్లన్నింటిలోనూ స్త్రీ, పురుషులిద్దరూ సమానంగా పాల్గొన్నారు. ఆదివాసీ సంప్రదాయాల్లో ఒక్క పూలో-ఝూనో మాత్రమే కాదు, ఆమెలాంటి పూర్వీకులు, అలాగే ప్రస్తుత కాలంలో కూడా ఆ పోరాటాల్ని కొనసాగిస్తున్న మహిళలు చాలా మంది ఉన్నారు. పోరాటం వారి జీవితంలో ఒక భాగం. డోంగారియా కోండ్ గిరిజన మహిళలు చాలా అందమైన శైలిలో అలంకరించుకొనే ఏకైక ఆభరణం, ఒక చిన్న పదునైన కొడవలి. వారు దానిని జుంకాతో జుట్టుకు వేలాడదీస్తారు. అవసరమైనప్పుడు వన్యప్రాణుల నుంచి రక్షించుకోడానికి, అడవుల్లోకి చొరబడే వారి మీద దాడి చేయడానికి కూడా సరిగ్గా ఉపయోగిస్తారు.

తమ నీరు-అడవి-భూమి-కొండలు-మైదానాల్ని రక్షించుకొనే పోరాటంలో మహిళలు ఇప్పటికీ చరిత్రలో పోరాడిన విధంగానే పోరాడుతున్నారు. ఆదివాసీ ఉద్యమాల చరిత్ర చాలా తక్కువగా నమోదు జరిగింది, అందులోనూ మహిళల భాగస్వామ్యాన్ని గురించి మరింత తక్కువగా నమోదు అయింది. కానీ ఆ కొద్దిలో కూడా వారి ధైర్యసాహస గాథల పరిమళం వస్తుంది.

కొన్ని చారిత్రక ఆదివాసీ ఉద్యమాలలో స్త్రీల పాత్ర

1767 నుండి 1772 వరకు, తిరిగి 1795 నుండి 1816 వరకు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా కొనసాగిన మొదటి ఆదివాసీ తిరుగుబాటుగా చుహాడ్ తిరుగుబాటును పరిగణిస్తారు. ఇది బెంగాల్ ప్రెసిడెన్సీలోని మేదినీపూర్, బంకురా, బీహార్‌ల వరకు విస్తరించింది. భూమిజ్ తెగ ప్రజలు మెజారిటీగా ఉన్న ఈ తిరుగుబాటులో పాల్గొన్న ఆదివాసీలను బ్రిటీష్ వారు దుష్టులు, దొంగలు అని అర్థమిచ్చే 'చుహాడ్" అని పిలిచి అవమానించారు. ఈ తిరుగుబాటు తీవ్రతరమై భూ రెవెన్యూ, నీరు-అటవీ-భూమిలపై బ్రిటిష్ వారు తమ ఆధిపత్యాన్ని నెలకొల్చుకోవడానికి వ్యతిరేకంగా కూడా జరిగింది. పన్ను వసూలు చేసేందుకు ఆదివాసీల నివాసాల్లోకి చొరబడి ఆదివాసీలను వేధించడం మొదలుపెట్టారు. 1760 నాటికి, మొత్తం మేదినీపూర్ జిల్లాను బ్రిటిష్ ఆక్రమించింది. ఇందుకు వ్యతిరేకంగా ఆదివాసీలు తమ సంప్రదాయ ఆయుధాలతో పోరాడారు. బ్రిటీష్ ప్రయోజనాన్ని నివారించడానికి తమ ప్రాంతాన్నంతా నాశనం చేశారు.

తమ అధీన ప్రాంతంలో మిలటరీ కంటోన్మెంట్ ఏర్పాటు చేసి బ్రిటిష్ పాలకులు క్రూరమైన అణచివేతను ప్రారంభించారు. ఆదివాసీ పురుషులను లక్ష్యంగా చేసుకోవడంతో వారు అడవుల్లో, కొండల్లో తలదాచుకోవాల్సి వచ్చింది. ఆదివాసీ మహిళలు రాత్రిపూట చీకట్లో బ్రిటీష్ సైన్యాన్ని ఏమార్చి పురుషులకు ఆహారాన్ని పదునైన ఆయుధాలను, ముఖ్యమైన సమాచారాన్ని కూడా అందించేవారు. ఈ ఉద్యమంలో ఎందరో ఆదివాసీ స్త్రీలు పట్టుబడి క్రూరమైన చిత్రహింసలకు గురైనా, పర్వతాలలో దాక్కున్న గెరిల్లా యోధుల గురించి పెదవి విప్పలేదు.

సింగి దాయి, చంపూ దాయీ, కయిలీ దాయీ రోహ్తాస్‌గఢ్ యువ రాణులు. కయిలీ దాయీ సేనాపతి కుమార్తె. ముగ్గురూ ఉరావ్ తెగకు చెందినవారు. 14వ శతాబ్దంలో, ఆఫ్ఘన్ టర్కులకు వ్యతిరేకంగా తమ సముదాయానికి చెందిన మహిళలను సంఘటితం చేశారు. పురుషుల వేషధారణలో తలపాగాలు ధరించి, ఖడ్గ ధారణ చేసి గుర్రపు స్వారీ చేస్తూ తమ సైన్యంతో ఒకే రాత్రి మూడుసార్లు శత్రు సైన్యాన్ని సోన్ నది అవతలకి తరిమికొట్టారు. ఈ విజయోత్సవాన్ని ఉరావ్ మహిళలు 'జనీ షికార్' అనే పండుగగా జరుపుకుంటారు. 1827-32 మధ్య కాలంలో, ఛోటానాగ్‌పూర్‌లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా కోల్ తిరుగుబాటు జరిగింది. ఇది సింగ్‌భూమ్, పలాము, హజారీబాగ్, మాన్‌భూమ్ మొదలైన ప్రాంతాలలో విస్తృతంగా వ్యాపించింది. ఈ తిరుగుబాటు పేరును బట్టి కేవలం కోల్ సముదాయం మాత్రమే ఈ తిరుగుబాటులో పాల్గొన్నదని అర్థం కాదు. ఈ ప్రాంతాలలోని ముండా, ఒరాన్, హో, మహాలీ సముదాయాలు కూడా ఈ తిరుగుబాటులో పాల్గొన్నాయి. ఇందులో అత్యంత ప్రసిద్ధ నాయకుడు బుధు భగత్. అతని ఇద్దరు కుమార్తెలు రునియా -జునియా కూడా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడారు. బుధు గ్రామ, గ్రామానికి వెళ్లి ప్రజలను సంఘటితం చేసేవాడు. ఇద్దరు కూతుళ్లు కూడా ఆయన వెంట వెళ్లేవారు. వారు యుద్ధవిద్యలో ప్రవీణులయ్యారు. భూసమస్యకి సంబంధించిన అసంతృప్తి, సాంప్రదాయ వ్యవస్థను దెబ్బతీయడం కారణంగా ఈ తిరుగుబాటు జరిగింది. బ్రిటీష్ వారితో పాటు 'డికుస్' అంటే బయటి వ్యక్తులు లేదా ఆదివాసేతరులకు వ్యతిరేకంగా కూడా ఈ తిరుగుబాటు జరిగింది. ఈ బయటి వ్యక్తులు బ్రిటిష్ దళారీలుగా గ్రామాల్లోకి వసూళ్ళ కోసం వచ్చేవారు. ప్రజలను హింసించడంతో పాటు ఆదివాసీ మహిళలపై లైంగిక అత్యాచారాలు చేసేవారు. ఇది వారిని మరింతగా అవమానం పాలు చేసింది. ఈ కారణంగా, ఈ తిరుగుబాటులో ఆదివాసీ మహిళలు పురుషులతో భుజం భుజం కలిపి పోరాడారు. అరెస్టు అయి జైలుకు కూడా వెళ్లారు. ఈ తిరుగుబాటులో రునియా-జునియా కూడా అమరులయ్యారు. ఈ తిరుగుబాటు ఫలితంగా, 1833లో ఛోటానాగ్‌పూర్ ప్రాంతానికి పాక్షిక స్వయంప్రతిపత్తిని అందించడం ద్వారా ఆదివాసీల సాంప్రదాయ మాన్‌కీ-ముండా పాలనా వ్యవస్థ పునరుత్థానమైంది.

అదే సమయంలో, 1827-33 మధ్య ప్రసిద్ధ ఖాసీ ఆదివాసీల తిరుగుబాటు జరిగింది. ఖాస్ సముదాయం నేటికీ చాలా వరకు మాతృప్రాధాన్య సమాజంగా ప్రసిద్ధి చెందింది. మాతృప్రధాన సమాజాన్ని అధ్యయనం చేసే మానవజాతి శాస్త్రవేత్తలు (ఎథినోగ్రఫి) ఖాసీ సముదాయమున్న గ్రామాలకు తప్పక వెళ్తారు. బెంగాల్‌కి తూర్పున వున్న జయంతియా కొండలు, పశ్చిమాన గారో కొండల మధ్యన ఈ ప్రాంతం ఉంది. బ్రిటిష్ సైన్య కదలికల కోసం తయారు చేసిన రహదారి ప్రణాళికను ఖాసీ సముదాయ నేత వ్యతిరేకించారు. వారిపై తిరుగుబాటు చేసారు. సహజంగానే మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రేపటి సంచికలో

మహిళా జర్నలిస్టులపై దాడులు



"పునాదులుగా నిర్మించుకున్నరాజకీయ సిద్ధాంత పార్టీలు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నాయని అంటున్నారు సామాజిక విశ్లేషకులు. ఇలాంటి ధోరణి పోవాలంటే అందరికీ చదువు కావాలి. చదువు అంటే అక్షరాస్యత కాదు, చైతన్యం. స్త్రీ, పురుష సమానత్వం పట్ల ఎరుక, సామాజిక స్పృహ, రాజకీయ అవగాహన.. ఇదంతా ఉన్న చదువు కావాలి. వాస్తవాలను జీర్ణం చేసుకుని, అంగీకరించే ధైర్యం రావాలి. మార్చుకునే విశాల మనస్తత్వం అలవడాలి.

అప్పుడే స్త్రీకి గౌరవం దక్కుతుంది. మహిళా జర్నలిస్టులకు మన్నన అందుతుంది."

మీడియా సత్యాలనే రిపోర్ట్ చేయాలి. వ్యవస్థలోని అసమానతలను, ప్రభుత్వంలోని అవినీతిని, ఉన్నదున్నట్టుగా ప్రజలకు తెలియజేయాలి. ఈ నిజాలను ప్రకటించే స్వేచ్ఛను రాజ్యాంగమే కల్పించింది. దాని పరిరక్షణకు మీడియాను ఫోర్త్ ఎస్టేట్‌గా నిలబెట్టింది. రాతల్తో, మాటల్లో ఈ భావం బాగుంది. ఎంత గొప్ప ప్రజాస్వామ్యం కదా మనది అని గర్వపడేలా చేస్తుంది. కానీ ప్రాక్టికల్‌గా ఇది సాధ్యమవుతోందా? సాధ్యమైతే జర్నలిస్టుల మీద, మీడియా హౌస్‌ల మీద దాడులు, దాష్టీకాలు ఎందుకు జరుగుతాయి? ఎప్పుడో నిజాం పాలనను నిలదీసిన షోయబుల్లా ఖాన్ గురించి కాదు మనం ఇక్కడ మాట్లాడుకుంటున్నది! రాచరికాలు అంతమై... పరిణతి చెందిన ప్రజాస్వామ్య ప్రభుత్వంలో జర్నలిస్టుల మీద జరుగుతున్న దాడుల గురించి! స్థానికంగా చిన్న పత్రిక ద్వారా హిందూత్వ పార్టీల దురాగతాల గురించి ప్రజలకు తెలియ జేస్తుందన్న కసితో బుద్ధి జీవి, చైతన్య శీలి అయిన జర్నలిస్ట్ గౌరీ లంకేష్ ను దారుణాతి దారుణంగా హతమార్చింది ఆ హిందూత్వ ఏలిక. ఇప్పుడు చెప్పండి రాజ్యాంగ స్ఫూర్తి ఎక్కడ కనిపిస్తుందో! దేశంలోని చైతన్య శీలురంతా ఆ హత్యను నిరసించారు. అయినా జర్నలిస్టుల మీద దాడులు ఆగలేదు. మహిళా జర్నలిస్టుల మీదా అంతకన్నా ఆగలేదు. నిజాన్ని నిర్భయంగా చెప్పిన మహిళా జర్నలిస్టులనంతా మత చాందసులు, మతతత్వ పార్టీలు టార్గెట్ చేస్తూనే వస్తున్నారు.

చత్తీస్ గఢ్‌లో ప్రభుత్వ అండతో కార్పొరేట్ శక్తులు చేస్తున్న అరాచకాలను వెలుగులోకి తెచ్చినందుకు ఆమె దాడులను ఎదుర్కోవాల్సి వచ్చింది.

అయితే సోషల్ మీడియా యాక్టివిటీ పెరగడంతో మహిళా జర్నలిస్టుల మీద దాడులు, హింస కూడా కొత్త రూపు తీసుకున్నాయి. ఆ దాడులు ట్రోలింగ్‌గా మారాయి. వాస్తవ పరిస్థితులను విశ్లేషిస్తున్న మహిళా జర్నలిస్టులను సోషల్‌మీడియాలో దారుణాతి దారుణంగా అవమాన పరుస్తున్నారు. వ్యక్తిగత దూషణకు, వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. ఇంకాస్త ముందుకు వెళ్లి వాళ్ల ఫొటోలను మార్ఫింగ్ చేస్తున్నారు. వాళ్ల ఆత్మాభిమానాన్ని దెబ్బ తీస్తున్నారు. మహిళా జర్నలిస్టులనే కాదు మహిళా యాక్టివిస్టులనూ ఇలాగే అవమాన పరుస్తున్నారు. తద్వారా యావత్ స్త్రీ జాతినే ఒకరకమైన భయంలోకి నెట్టి మళ్లీ వాళ్లను ఇంటికే పరిమితం చేసే కుట్రను పన్నుతున్నారు. ఇలాంటి అవమానాలు, సోషల్ మీడియా దాడులను మన రాష్ట్రంలోని మహిళా జర్నలిస్టులూ ఎదుర్కొన్నారు. రాముడు, సీత మీద కార్టూన్ వేసిందని ప్రముఖ జర్నలిస్ట్, కార్టూనిస్ట్ స్వాతి వడ్లమూడి, ప్రస్తుత వాస్తవ పరిస్థితుల మీద తన గొంతుని వినిపించినందుకు యూట్యూబర్ తులసి చందు, సి. వనజ, అలమూలు సౌమ్య వంటి జర్నలిస్టులూ సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు గురయ్యారు.

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యమైన మన దేశం పత్రికా స్వేచ్ఛలో ప్రపంచ ఇండెక్స్‌లో ఏ స్థానంలో ఉందో తెలుసా? 2022 సంవత్సరం వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్‌లో మన దేశం 150వ స్థానంలో ఉంది. మొత్తం 180 దేశాల్లో మన దేశం అందుకున్న స్థానం అది. అంటే కింది నుంచి ముప్పయ్యవ స్థానంలో ఉందన్నమాట. గ్లోబల్ మీడియా వాచ్‌డాగ్ రిపోర్టర్స్ విత్‌వుట్ బార్డర్స్ (ఆర్ఎస్ఎఫ్) సర్వే చేసి ఈ ర్యాంకులను నిర్ధారించింది. అంతుకు ముందుకన్నా మన పత్రికా స్వేచ్ఛ పదిహేడు స్థానాలకు దిగజారిన వైనం అన్నమాట.

మన దేశంలో మహిళా జర్నలిస్టుల మీద ఈ రకమైన దాడులకు కారణం, స్త్రీ విద్వేషం, పురుషాధిపత్య ధోరణులు ప్రధానకారణాలు. వీటి పునాదులుగా నిర్మించుకున్న రాజకీయ సిద్ధాంత పార్టీలు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నాయని అంటున్నారు సామాజిక విశ్లేషకులు. ఇలాంటి ధోరణి పోవాలంటే అందరికీ చదువు కావాలి. చదువు అంటే అక్షరాస్యత కాదు, చైతన్యం. స్త్రీ పురుష సమానత్వం పట్ల ఎరుక, సామాజిక స్పృహ, రాజకీయ అవగాహన... ఇదంతా ఉన్న చదువు కావాలి. వాస్తవాలను జీర్ణం చేసుకుని, అంగీకరించే ధైర్యం రావాలి. మార్చుకునే విశాల మనస్తత్వం అలవడాలి. అప్పుడే స్త్రీకి గౌరవం దక్కుతుంది. మహిళా జర్నలిస్టులకు మన్నన అందుతుంది.

మత్తు పదార్థాల నుండి యువతను కాపాడుకుందాం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :
నేటి యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా కాపాడుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి మరియు కల్తీ కల్లు వినియోగం జరిగే అనర్థాలపై రూపొందిన వాల్ పోస్టర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం అధికారులతో కల్సి అవిష్కరించారు. రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే రీతి రూపొందించిన ఈ వాల్‌పోస్టర్‌లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్‌తో ఈ అవగాహన పోస్టర్లను రూపొందించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గంజాయి మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. తద్వారా వారి జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని. గంజాయి నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని. అధే విధంగా మత్తు పదార్థాల

కట్టడి కోసం పోలీస్ అధికారులు మరింత శ్రమించించాల్సిన వుందని. గంజాయి రహిత కమిషనరేట్ మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమములో పరిపాలన అదనపు డిసిపి రవి, ట్రైనీ ఐ.పి.ఎస్ శుభం నాగ్, వరంగల్ పోలీస్ కమిషనరేట్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఏసిపి సైదులు, సిసిఆర్‌బి ఏసిపి డేవిడ్, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ సురేష్, సిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్లు గణేష్,శ్రీధర్ రావు పాల్గొన్నారు.

10 వేల ఓట్ల మెజారిటీ ఇస్తే 10 కోట్ల నిధులు ఇస్తా

- లింగాల ఘనపూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో కడియం
- కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా పని చేయాలి
- సీనియిర్ కాంగ్రెస్ నాయకులకు తగు గుర్తింపు ఉంటది
- కడియం కావ్యని భారీ మెజారిటీ తో గెలిపించాలి

జనగామ బ్యూరో, ఏప్రిల్ 10(జనంసాక్షి):
నెల్లుట్ల గ్రామంలో భ్రమరాంబ ఫంక్షన్ హాల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మరియు స్టేషన్ ఘన్పూర్ ఇంచార్జ్ సింగపురం ఇందిర అధ్యక్షతన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని లింగాల ఘనపూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య పాల్గొన్నారు. అనంతరం సభను ఉద్దేశించి సింగపురం ఇందిర మాట్లాడుతూ మనందరం కలిసి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికలలో జెండా ఎగరవేయడం ముఖ్యం కావున ఆనాడు స్థానిక ఎమ్మెల్యే ఎన్నికలలో ఏ విధంగా అయితే కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారో ఈనాడు ఎంపీ ఎలక్షన్లు కూడా అదే విధంగా ముందుండి మన కాంగ్రెస్

పార్టీ అభ్యర్థి ని గెలిపించాల్సిన బాధ్యత అన్నారు.

నాకు 2023 ఎన్నికలలో 95 వేల ఓట్లు వచ్చిందుకు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తకు నా ధన్యవాదాలు మరియు మీకు రానున్న రోజులో తగిన గుర్తింపు వచ్చేలా కృషి చేస్తానని తెలియజేయడం జరిగినది అని, రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గారిని భారీ మెజారిటీతో గెలిపియాలని అన్నారు. ఈ కార్యక్రమం లొ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, సింగపురం ఇందిరా, గుడి వంశీదర్ రెడ్డి, బానుక శివరాజ్ యాదవ్, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హన్మకొండలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరు యువకుల దుర్మరణం

వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :
వడ్డేపల్లి క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. ఈ విషాద ఘటన బుధవారం తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో జరిగింది. వివరాలలోకి వెళితే కాజీపేట నుంచి హనుమకొండ వైపు బైక్ పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు రెవెన్యూ కాలనీ నుండి వడ్డేపల్లి వైపు వెళుతున్న కారును ఢీకొని కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కాజీపేటకు చెందిన సయ్యద్ వహీద్, అశ్రఫ్ గా గుర్తించారు. ఇద్దరూ కాజీపేట నుంచి హనుమకొండ వైపు వస్తుండగా రెవెన్యూ కాలనీ నుంచి వడ్డేపల్లి వైపు వెళ్తున్న కారును ఢీకొంది. ఈ ఘటనపై సుబేదారి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తమ్ముడిని ప్రాణాలను కాపాడిన అక్క

పాలకుర్తి ఏప్రిల్ 10 (జనంసాక్షి) : ఉగాది పండుగ రోజు తమ్ముడు విద్యుత్తు ఘాతకానికి గురికాగా అక్క సాహసం చేసి తమ్ముడు ప్రాణాలు కాపాడిన సంఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలం లోని చెన్నూర్ గ్రామానికి చెందిన అరకల స్రవంతి-రాము దంపతుల కూతురు మధుప్రియ (10)అబ్బాయి మనివర్ధన్ (6) ఈనెల 9న తేదీన ఉగాది పండుగ రోజు తల్లి, తండ్రి ఇంట్లో లేని సమయంలో మనివర్ధన్ వాటర్ హీటర్ ఆన్ లో ఉండగా తెలియక దాన్ని పట్టుకోగా విద్యుత్ షాక్ వచ్చింది. హీటర్ వదలక ఏడుస్తూ ఉండగా స్నానం చేస్తున్న అక్క మధుప్రియ తమ్ముడి ఏడుపును విని అక్కడికి వెళ్లి సమయస్ఫూర్తితో హీటర్ ప్లగ్ తీయడానికి ప్రయత్నించగా అది రాకపోవడంతో కనెక్ట్ చేయబడిన వైర్ ను చేతి చుట్టూ చుట్టుకుని గట్టిగా లాగి అవతల పడవేసి తమ్ముడి ప్రాణాలను కాపాడింది. తల్లిదండ్రులు గ్రామస్తులు వచ్చి ఇంత చిన్న వయసులో మధుప్రియ చేసిన సాహసాని మెచ్చుకున్నారు.

మంచి నీటి పైపు లైన్లు ప్రజా ఆస్తులు

ధ్వంసం చేసినా వారిపై కఠిన చర్యలు

కలెక్టర్ భవేష్ మిశ్రా

మల్లూర్, ఏప్రిల్ 10(జనంసాక్షి) :
ప్రజా ఆస్తులైన మంచినీటి పైపులైన్లు ధ్వంసం చేసినా, దుర్వినియోగం చేసినా పోలీస్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం లో మల్లూర్ మండలంలో లంబాడీ తండా, అన్సార్ పల్లి, నాచారం, రుద్రారం గ్రామాల్లో పర్యటించి మంచినీటి సరఫరా ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశంపై ఐడివఓసి కార్యాలయంలో ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ నిర్మలతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రిటికల్ గ్రామాలను గుర్తించి మంచినీటి సమస్య రాకుండా పకడ్బందీ కార్యాచరణ తయారు చేయాలని ఆదేశించారు. అక్రమంగా నీటిని వినియోగిస్తే పోలీస్ కేస్ నమోదులు చేయాలన్నారు. చివరి పాయింట్ వరకు మిషన్ భగీరథ నీరు చేరాలని ఆయన పేర్కొన్నారు. మంచినీరు అందక ప్రజలు దాహంతో ఇబ్బంది పడకూడదని, ప్రజల సమస్యను పరిష్కరించాలని అన్నారు. నిధుల కొరత లేదని, నిర్లక్ష్యం వహిస్తే షోకాజ్ జారీతో పాటు సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. వచ్చే వారం నుండి గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేస్తానని నీటి సమస్య పరిష్కారంలో అలసత్వం వహిస్తున్నట్లు గుర్తించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. సమస్య ఉంటే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, పట్టనట్లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన సంబంధిత అధికారులను హెచ్చరించారు.

స్వామివారి కృపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు ఏప్రిల్ 10(జనంసాక్షి)
శ్రీ లక్ష్మీనరసింహస్వామి కృపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేద ఆశీర్వచన మంటపంలో అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామికరుణా కటాక్షాలు మీ పై నిండుగా

రంజాన్ ప్రశాంతంగా జరుపుకోవాలి

- బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం
- రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్

కాప్రా, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :
ఉప్పల్ నియోజకవర్గంలోని మస్జిద్‌లకు ఇమామ్ మరియు మోజన్ లకు రంజాన్ సందర్భంగా బి సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా నూతన దుస్తులు అందజేశారు. సందర్భం గా స్పీకర్ మాట్లాడుతూ.. రంజాన్ మాసంలో ఎంతో నిష్ఠగా, కఠోర ఉపవాసాలు ఉండి పండుగ జరుపుకుంటున్న సందర్భం గా ఇమామ్, మోజన్‌లకు సాంప్రదాయ నూతన దుస్తులు అందజే స్తున్న బిల్ఆర్ ట్రస్ట్ వారికి అభినందనలు తెలియ చేసారు. అలాగే రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం దుస్తులు పంపిణీ చేస్తామని గత సంవత్సరం మినిస్టర్ క్వార్టర్స్ లో మాజీ హోం శాఖ మంత్రి మహమ్మద్ అలీ చేతుల మీదుగా అందజేశామని తెలిపారు. ఈ సంవత్సరం స్పీకర్ చేతుల మీదుగా అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ చైర్మన్ మహమ్మద్ బద్రుద్దీన్, నాయకులు ఎస్ ఏ రహీం, మహేమోద్, నయీమ్, సలీం, కరీం తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి రంజాన్ శుభాకాంక్షలు



ఖమ్మం టౌన్, ఏప్రిల్ 10 (జనంసాక్షి):
రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను గురువారం జరుపుకోనున్న సందర్భంగా ఉభయ జిల్లాలతో పాటు రాష్ట్రంలోని ముస్లింలందరికీ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులు ఎంతో నిష్ఠ తో ఉపవాసాలు (రోజా) ఉండి.. ఆకలిదప్పుల విలువ తెలుసుకొని.. పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో..పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇదని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త (స) ఆదేశానుసారం.. అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదని మంత్రి పొంగులేటి అభివర్ణించారు. అంతటా ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంబరంగా జరుపుకోవాలని, ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
పవిత్ర రంజాన్ మాసం చివరి రోజు ఈద్ ఉల్ ఫితర్ పర్వదినం సందర్భంగా ముస్లిం సహోదరులకు మాజీ మంత్రి , సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.నెల రోజుల పాటు జరిగిన రంజాన్ ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలు, పేదలకు సంతర్పణ కార్యాలు తెలంగాణ వ్యాప్తంగా గొప్ప ఆధ్యాత్మిక వాతావారణాన్ని నింపాయన్నారు. త్యాగం, సేవానిరతి, పవిత్రతలకు ప్రతీకైన రంజాన్ ను ఘనంగా జరుపుకోవాలని, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లా ప్రజలకు రంజాన్ పండగ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు.నెలవంక రాకతో ప్రారంభమైన రంజాన్ మాసం మళ్లీ నెలవంక దర్శనంతో ముగుస్తుందని అన్నారు. నెల రోజులు పాటు ముస్లింలు రోజా పాటిస్తారని,దాతృత్వం, ధార్మిక చింతనే పవిత్ర రంజాన్ మాసమని తెలిపారు.ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించిన రంజాన్ మాసమును ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారని, పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక చింతన, దాన ధర్మాలు చేస్తారన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.భక్తి శ్రద్ధలతో ముస్లిం ప్రజలు పండుగను ఘనంగా జరుపుకోవాలని అన్నారు.

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండటౌన్, ఏప్రిల్ 10(జనంసాక్షి)
రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా,నల్గొండ నియోజకవర్గ ముస్లిం సోదర, సోదరీ మణులందరికీ పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అంకుఠిత దీక్ష, ధార్మిక చింతనలతో ముస్లింలంతా నెల రోజులపాటు దీక్షలు చేపట్టారని అన్నారు.జీవితంలో ఎదురయ్యే ప్రతి కష్టాన్ని అధిగమించే శక్తిని అల్లా మీకు ప్రసాదించాలని కోరారు. క్రమశిక్షణ, దాతృత్వం,ధార్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ మాసం అని అన్నారు. అల్లా దీవెనలు ఎల్లవేళలా ఉండాలని, అందరిని చల్లగా చూడాలని, సుఖసంతోషాలు మీ ఇంట నిత్యం నెలవుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారి అభివృద్ధికి కృషి చేస్తుందని పేర్కొన్నారు.పవిత్ర రంజాన్ పండుగను ముస్లింలంతా కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
రంజాన్ పర్వదిన శుభాకాంక్షలను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే బుధవారం తెలిపారు. రంజాన్ పండుగ త్యాగాలకు, మతసామ రస్యానికి ప్రతీక అని అన్నారు. నెలవంక రాకతో ప్రారంభమైన రంజాన్ మాసం మళ్లీ నెలవంక దర్శనంతో ముగుస్తుందని అన్నారు. నెల రోజులు పాటు ముస్లింలు రోజా పాటిస్తారని, దాతృత్వం, ధార్మిక చింతనే పవిత్ర రంజాన్ మాసమని తెలిపారు.ప్రజలందరూ కలిసి మెలిసి పండుగను జరుపుకోవాలని కోరారు.

తెలంగాణ రాష్ట్ర ముస్లిం ప్రజలందరికీ పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు

శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్గొండటౌన్, ఏప్రిల్ 10 (జనంసాక్షి):
ముస్లిం సోదరి,సోదరులందరికీ తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన చెప్పారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ రాష్ట్రం ప్రతీకగా నిలిచిందన్నారు. ఈద్- ఉల్- ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

పల్లె దవాఖానలో వైద్య సిబ్బంది

ప్రజలకు అందుబాటులో ఉండాలి: జిల్లా కలెక్టర్

రఘునాథపాలెం, ఏప్రిల్ 10 (జనంసాక్షి):
పల్లె దవాఖానలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం వి. వెంకటయపాలెం గ్రామంలోని పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. షుగర్, బి పి. వ్యాధిగ్రస్థులకు ప్రతి నెలా మందులు ఇవ్వాలన్నారు. వ్యాధినిరోధక టీకాలు ఎంతమంది పిల్లలకు ఇచ్చినది, ఇంకా ఎంత మందికి ఇవ్వాల్సింది అడిగి తెలుసుకున్నారు. వ్యాధినిరోధక టీకాలు ఇవ్వాల్సిన ప్రతి ఒక్క పిల్లవాడికి అందించాలన్నారు. పాము, కుక్క కాట్లకు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఇడిడి చార్ట్ ప్రదర్శించాల న్నారు. గర్భిణులకు అవసరమైన పరీక్షలు సమయానుసారం చేయించాలని ఆయన తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఎండ వేడి నుంచి కనీస జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పట్టణాలు, గ్రామాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలను వేసవి జాగ్రత్తలపై అవగాహన పరచాలని అధికారులను సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

వ్యవసాయ, ఇర్రిగేషన్ శాఖల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 10 (జనంసాక్షి):
చెరువుల్లో పేరుకుపోయిన చెత్తను పూడిక తీయడం ద్వారా చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు రైతు పొలాల్లో సారవంతమైన ఎరువుకు ఉపయోగపడుతుందని ఇట్టి ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి వ్యవసాయ, ఇర్రిగేషన్ శాఖల అధికారులతో చెరువుల పూడికతీత, రైతుల అవసరాలకు చెరువుమట్టి సరఫరాపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరువులలో పేరుకుపోయిన పూడికను తొలగించడం ద్వారా చెరువు నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు పూడిక ద్వారా తీసిన మట్టిలో పంటలకు కావలసిన పౌష్టికమైన ధాతువులు పంట దిగుబడికి దోహదపడతుందన్నారు. ఇట్టి సమాచారం రైతులకు తెలియజేయాల్సిన అవసరం ఇర్రిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులపై ఉందన్నారు. అవసరమైన రైతులు తమ పరిధిలోని రైతువేదికలలో ఉండే వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి తమ అవసరాలకనుగుణంగా వివరాలను దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులు ఇర్రిగేషన్ శాఖ అధికారుల వద్దకు వెళ్లాల్సిలన అవసరం ఉండదని వ్యవసాయ శాఖ అధికారులు వివరాలను ఇర్రిగేషన్ శాఖ అధికారులకు వివరాలను తెలియజేసి సారవంతమైన, పూడిక తీసిన మట్టిని సమకూర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్ ఎస్.ఇ. నరసింగరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, ఇరిగేషన్ ఇ.ఇ. మంగళంపూడి వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన పై సమీక్ష నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 10(జనంసాక్షి):
ఎన్నికల నోడల్ అధికారులు, తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా చేపట్టాలని, రాబోయే ఎన్నికలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులతో, ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ సహాయక కేంద్రాల ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన పై సమీక్ష నిర్వహించారు. ఎన్నికలకు సబంధించి ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల మేరకు అన్ని ముందస్తు చర్యల్లో వేగం పెంచాలని అన్నారు. ఈ నెల 18 నుండి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నామినేషన్ లకు సంబంధించి సామాగ్రి, ఎలక్షన్ కమిషన్ నుండి నామినేషన్ ప్రింటెడ్ పత్రాలు, ఇట్టి బ్లాంక్ నామినేషన్ పత్రాలు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి, పోటీచేసే అభ్యర్థి, ప్రపోజర్ల ఓటుహక్కు ఉన్నది లేనిది చూడడం, పోస్టల్ బ్యాలెట్లు, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, ఆబ్సెంటీ ఓటర్లు, 85 సంవత్సరాల వయస్సు దాటిన సీనియర్ సిటీజేన్లు, దివ్యాంగులు, ఎస్సెన్షియల్ సర్వీసెస్ లో పనిచేసే వారికి ఫారం 12, 12ఏ లు తీసుకోవాలన్నారు. ఎన్ఐసి పోర్టల్ నుండి ఎవరు, ఎక్కడ పనుచేయుచున్నది నివేదిక తీసుకొని, దాని ప్రకారం చర్యలు చేపట్టారు. గత ఎన్నికలో హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించిన వారికి తిరిగి కల్పించాలన్నారు. మే 3 నుండి హోం ఓటింగ్ చేపట్టనున్నట్లు, దీనికి అన్ని చర్యలు చేపట్టాలన్నారు. సెగ్మెంట్లలో ఇవిఎంల భద్రపర్చుటకు స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్లు భద్రపర్చడానికి మండల స్థాయిలో భద్రతతో కూడిన స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుచేయాలన్నారు. సువిధ అనుమతులు నిర్ణీత కాలవ్యవధిలోగా జారీచేయాలన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్స్ సత్యప్రసాద్, మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్, డిఎఫ్ఓ సిధార్థ విక్రమ్ సింగ్, అదనపు డిసిపి ప్రసాదరావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు నామ రంజాన్ శుభాకాంక్షలు

ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలి

నామ నాగేశ్వరరావు

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 10 (జనంసాక్షి):
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముస్లిం సోదరులందరికీ బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పవిత్ర రంజాన్ (ఈద్ - ఉల్ - ఫితర్) పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఉపవాస దీక్ష మనిషిలో త్యాగం, కరుణ, సానుభూతి, ప్రేమను పెంచి, సర్వ పాపాలు తొలగిపోయేలా చేస్తుందని నమ్ముతారని అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షల ద్వారా పరిఢవిల్లిన క్రమశిక్షణ, పరోకారం, సోదరతత్వం, ద్వైవభక్తి, ఆధ్యాత్మిక చింతన స్ఫూర్తితో ఈద్ -ఉల్ -ఫితర్ పర్వదిన వేడుకలను కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి సంతోషంగా జరుపు కోవాలన్నారు.అల్లా దీవెనలతో తెలంగాణ రాష్ట్రం, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.మంచి వర్షాలు పడి, రైతులు సమృద్ధిగా పంటలు పండేలా వారిని ఆశీర్వదించాలని నామ ఆకాంక్షించారు. అల్లా అందరి జీవితాల్లో ఆనందాలు నింపి,వారి ఆశలు నెరవేర్చాలని అన్నారు. పవిత్ర రంజాన్ మాసం ఓ అద్భుత ప్రయాణమని, అందులో ఈద్ - ఉల్ - ఫితర్ ఓ అద్భుత ఘట్టమన్నారు. రంజాన్ అంటే క్షమాపణ కోరడానికి మరో అవకాశమన్నారు. అల్లా ఆశీస్సులు ,అనుగ్రహం ఎల్లవేళలా సదా అందరిపై ఉండి , ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరికి శాంతి,శ్రేయస్సును ప్రసాదించాలన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి కష్టాన్ని అధిగమించే శక్తి అల్లా ఇవ్వాలని అన్నారు. ప్రేమ,దయ,సహనం, సంతోషాల కలయికే రంజాన్ మాసమని నామ అన్నారు. లోకంలో ఎంతో మంది అభాగ్యులు , నిరుపేదలు ఆకలితో అలమటిస్తూ దుర్భరమైన జీవితాలను వెల్లబుచ్చుతున్న వారి కోసం మానవత్వంతో విధిగా తమ సంపాదనలో కొంత దానం చేయడం ద్వారా ముక్తి ,శుభ ఫలితాలు లభిస్తాయని పవిత్ర ఖురాన్ స్పష్టం చేస్తుందని అన్నారు. మానవీయ విలువలను తెలియజేసే పవిత్ర ఖురాన్‌ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని, చదవాలని, వినాలని నామ అన్నారు. అల్లాపై విశ్వాసం ఉంచి,స్వచ్ఛమైన మనసుతో ఉపవాసం చేయడం ద్వారా నిర్ధేశిత లక్ష్యం ఫలిస్తుందనే విశ్వాసం ఉందని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో అల్లా దీవెనలతో ప్రతి ఒక్కరూ కొత్త లక్ష్యాలను నిర్ధేశించుకుని, అన్ని విధాలా అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. వారికి అల్లా అన్ని విధాలా అండగా ఉండి, వారిని ముందుకు నడిపించాలన్నారు. పవిత్ర రంజాన్ పండుగ వెనుక అద్భుతమైన సందేశం దాగి ఉందని అన్నారు. ప్రపంచ మానవాళికి మంచి చేసే ఉద్ధేశం ఉందన్నారు. ఇది క్రమశిక్షణను, దాతృత్వాన్ని, ధార్మిక చింతనను ప్రజలకు బోధిస్తుందన్నారు. ఖురాన్ పఠనంతో మనస్సు, శరీరం, ఆత్మ అన్నీ పరిశుద్ధమవు తాయని చెప్పారు. పవిత్ర గ్రంధమైన ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవించిందన్నారు. అందుకే ఈ మాసమంటే ముస్లింలకు అత్యంత ప్రవిత్రమైనదిగా భావిస్తారని అన్నారు. దివ్య ఖురాన్ మానవుడు ఎలా బతకాలి? ఎలా బతకవద్దనే విషయాలను చాలా స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. వరాల మాసంగా రంజాన్‌ను పేర్కొంటారని, జీవితాన్ని, జీవిత గమనాన్ని పవిత్రంగా మార్చి మనసుకు ప్రశాంతత ఇచ్చేదే రంజాన్ అని అన్నారు. మనసులోనే స్వర్గం అనుభూతిని కలిగించేది రంజాన్ నెల అని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

నీటీ పొదుపు భవిష్యత్తు తరాలకు మదుపు

- నీరే మానవాళికి జీవనాధారం
- నీరు పంచభూతాల్లో ఒకటి ఆదా చేస్తే అందరికీ ఉపయోగం..
- లీక్ లను అరికట్టి.. నీటిని పొదుపు వాడుకోవాలని
- పబ్లిక్ కుళాయిలు ద్వారా ఎక్కువ నీటి వృధా

మణుగూరు, ఏప్రిల్ 10 (జనంసాక్షి):
భూగర్భ జలాలు అడుగంటి పోతున్న సమయంలో మనమందరం ఏకతాటిపై నిలబడి నీటిని పొదుపు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది..ఎవరికి వారు ఏం కాదులే అని నీటిని వృధా చేస్తుండటంతో భవిష్యత్తు తరాలు వారికి నీటి సమస్య తలెత్తక తప్పదు అంటున్నారు మేధావులు.

మన నిత్య వాడకంలో నీరు ప్రధానమైనది ఉదయం ముఖం కడుక్కుని సమయంలో ట్యాప్ ద్వారా ఉపయోగిస్తారు అలా కాకుండా మగ్గులో నీళ్లు పట్టుకుని పళ్ళు తోముకుని కాళ్లు చేతులు శుభ్రపరచుకోవటం వల్ల నీటి వాడకం తక్కువగా ఉంటుంది. గిన్నెలు కడగటంలో టాప్ ఆన్ చేసి కడుగుతూ ఉంటారు అలా ఎక్కువ నీరు వృధా అవుతుంది. ఒక బకెట్లో నీటిని తీసుకొని శుభ్రపరుచుకోవడం వల్ల నీటి వృధా అరికట్టవచ్చు. స్నానం ఆచరించే సమయంలో షవర్ వాడటం వల్ల ఎక్కువ నీరు ఉపయోగించాల్సి వస్తుంది. బకిట్ లో పట్టుకొని చేయటం వల్ల కొంత ఆదా చేయవచ్చు. ఇంటి అవసరాల కోసం వాటర్ ట్యాంక్ నింపుతాం నిండాక ఆఫ్ చేయటం కొంత ఆలస్యం అవ్వడం వల్ల నీటి వృధా ఎక్కువ అవుతుంది. ఈ మధ్యకాలంలో చాలామంది ట్యాంక్ నిండగానే అలారం ఏర్పాటు చేసుకున్నారు అలా చేయటం వల్ల తక్కువ నీరు వృధా అవుతుంది. కొంతమంది సెన్సార్లు ఉన్న టాపులు పెట్టుకున్నారు. ఇంట్లోనే మోటార్ ఆన్ చేసి మోటార్ సైకిల్ కారులు సర్వీసింగ్ చేసుకుంటున్నారు దీనివల్ల ఎక్కువగా వాటర్ వృధా అవుతుంది. ప్రతి ఒక్కరూ నీటి వృధా గురించి జాగ్రత్తలు పాటిస్తే భవిష్యత్తులో నీటీ సమస్య తలెత్తకుండా ఉంటుంది.

లీకులను వెంటనే పరిష్కరించాలి:
మనం నిత్యం వాడే తాగునీరు మున్సిపల్, గోదావరి, మిషన్ భగీరథ నీరు ఎక్కడైనా ప్రధాన పైప్ లీక్ అవ్వడం చిన్నచిన్న మరమ్మత్తులు ఉన్న చేయకపోవడం వల్ల తెలియకుండానే నీరు వృధా అవుతుంది. అది ఎక్కడ జరిగిందో కనిపెట్టే తీరిక అధికారులకు ఉండదు దీంతో నీరు వృధా అవుతుంది. పట్టణ ప్రాంతాలలో మన కళ్ళముందు పైప్ లైన్ పగిలి వాటర్ పోతున్న పట్టించుకోకపోవడం అధికారులకు చెపితే కాలయాపన చేయటం మనందరికీ తెలిసిందే ప్రజల్లో మార్పు రావాలి ఆ సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా ప్రయత్నం చేయాలి. ఇది మనందరి సమస్యగా భావించి నీతి ప్రధాని అరికట్టాలి.

పబ్లిక్ కుళాయిలు ద్వారా నీటి వృధా :
పబ్లిక్ కుళాయిలు ఇంటింటికి ఏర్పాటు చేయడం జరిగింది అవసరం లేని చోట కుళాయిలు నుంచి నీరు వృధాగా పోతుంది. గోదావరి, మిషన్ భగీరథ పైప్ లైన్లు ఎలాంటి టాపులు లేకుండా ఉండటం వల్ల నీరు వృధాగా పోతుంది అవసరం లేని చోట డమ్మీలు ఏర్పాటు చేయాలి. పబ్లిక్ కులాయిలకు ఆన్ ఆఫ్ లేకపోవడం వల్ల అవసరం ఉన్నంతవరకు వాడుకుని ఒకవేళ అవకాశం ఉన్న నీటి వృధా అవుతుందని తెలిసి అరికట్టలేకపోతున్నారు. ఒక్కొక్క సమయంలో పంపు ఆపరేటర్ ఎక్కువ నీరు విడుదల చేస్తారు ఆ సమయంలో అవసరం ఉన్నంత వాడుకున్న తర్వాత ఆఫ్ చేయలేకపోవడం వల్ల నీరు వృధాగా పోతుంది నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నా.. ప్రజల్లో పెద్దగా మార్పు కనిపించడం లేదు. చాలా కాలనీలు, అపార్ట్‌మెంట్‌లు, బస్తీల్లో రోడ్లపై చిన్నపాటి కాలువలా నీళ్లు వృథాగా పారుతుంటాయి. కొందరైతే తమ ఇంటి బోర్ మీట నొక్కి పైపు పట్టుకొని కారు లేదా ఫ్లోర్ కడుగుతూ యథేచ్ఛగా నీటిని వృథా చేస్తున్నారు. కొన్నిచోట్ల నీళ్లపైపు చేతపట్టుకుని వాకిళ్లను శుభ్రం చేస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకున్న అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవటం వల్ల ప్రజల్లో కొంత మార్పు వస్తోంది.

ఇంకుడు గుంతలు మేలు:
ఇంకుడు గుంతల వల్ల నీటి వృదాను అరికట్టవచ్చు. అడుగంటి పోతున్న భూగర్భ జలాలు వృద్ధి కి ఇంకుడు గుంతలు ఎంతో దోహదం చేస్తాయి. ఇంకుడు గుంతల నిర్మాణం చాలా తక్కువ ఖర్చుతో నిర్మించుకోవచ్చు వీటి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నా క్షేత్ర స్థాయిలో సరైన ప్రచారం, అవగాహన లేక అమలు కావడం లేదు గతంలో సర్పంచులు కొన్ని నిర్మాణాలు చేపట్టారు బిల్లులు రాక వదిలేశారు. అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటే తప్ప ముందుకు సాగదు దీంతో పాటు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

సమిష్టి కృషి తోనే సాధ్యం:
నీటి వినియోగాన్ని పరిమితం చేయటం వల్ల భవిష్యత్తులో నీటి సమస్యతో బాధపడాల్సిన అవసరం ఉండదు. రోజువారి జీవనశైలిలో ప్రతి ఒక్కరు నీటిని వృధా చేయటం గురించి జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి రానున్న రోజుల్లో నీటి వనరులు తగ్గు ముఖం పడుతుంది. జనాభా పెరుగుతున్న కొద్దీ నీటి వాడకం రోజురోజుకు పెరుగుతోంది. నీటి కొరత సమాజంలో మరింతగా ప్రభావితం చూపుతుంది కాలం మారుతున్న కొద్ది పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా తరచుగా నీటి కొరత ఏర్పడి భయాందోళనకు గురిచేస్తుంది. అధికారులు నీటి సంరక్షణ ప్రాముఖ్యత వాడకం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యాన్ని తీసుకురావాలి. మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ పంప్ ఆపరేటర్లు కేవలం నీటిని విడుదల చేయడమే కాదు వృధాగా ఎక్కడైనా వాటర్ పోతున్న వాటిని గుర్తించి వెంటనే మరమ్మతులు చేసి వృధా అరికట్టాలి.

లాభాల్లోనే సూచీలు..

తొలిసారి 75 వేలు ఎగువన సెన్సెక్స్

ముంబయి(జనంసాక్షి): దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగి శాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో రిల యన్స్, ఐటీసీ, ఎయిర్‌టెల్ వంటి షేర్లలో కొనుగోళ్లు..సూచీలకు కలిసొచ్చింది. గత ట్రేడింగ్ సెషన్‌లో 75వేల మార్కును దాటిన సెన్సెక్స్.. ఇవాళ తొలిసారి 75 వేల ఎగువన ముగిసింది. నిఫ్టీ సైతం 22,700 పైన స్థిరపడింది. సెన్సెక్స్ ఉదయం 74,953.96 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 74,807.55 - 75,105.14 మధ్య ట్రేడయిన సూచీ.. చివరికి 354.45 పాయింట్ల లాభంతో 75,038.15 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 111 పాయింట్ల లాభంతో 22,753.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.19గా ఉంది. సెన్సెక్స్‌లో ఐటీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ, ఏషియన్ పెయింట్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మారుతీ సుజుకీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎల్‌అండ్‌టీ, మ హీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ చమురు ధర 89.70 డాలర్లు, బంగారం ఔన్సు ధర 2,365.80 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. వచ్చేవారం వొడాఫోన్ ఎఫ్‌పీఓ!: ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వొడాఫోన్ ఐడియా నిధులు సమీకరించేందుకు సిద్ధమైంది. రూ.20వేల కోట్లతో ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్‌ను (ఈఖూ) వచ్చే వారం తీసుకొచ్చే అవకాశం ఉంది. ఈ మేరకు మార్కెట్ రెగ్యులేటర్‌కు సంబంధిత పత్రాలు సమర్పించనుంది.

సత్తాచాటిన ఇండిగో

ఏకంగా అమెరికా సంస్థను దాటేసి టాప్-3లోకి!

జనంసాక్షి: ఇండిగో పేరిట సేవలందిస్తున్న దేశీయ విమానయాన సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ సరికొత్త మైలురాయిని అందుకుంది. సంవత్సరం క్రితం టాప్-10 ఎయిర్‌లైన్స్ జాబితాలో కూడా లేని సంస్థ..ఏడాది తిరగకముందే ఆ జాబితాలో టాప్-3లో చోటు దక్కించుకుంది. మార్కెట్ వాటా పరంగా ఇప్పటికే దేశీయ అతిపెద్ద ఎయిర్‌లైన్స్‌గా కొనసాగుతున్న ఇండిగో.. మార్కెట్ విలువ పరంగా ప్రపంచంలో మూడో స్థానంలో నిలిచింది. బ్లూమ్‌బెర్గ్ ప్రకారం.. అమెరికాకు చెందిన డెల్టా ఎయిర్‌లైన్స్ మార్కెట్ విలువ పరంగా 30.4 బిలియన్ డాలర్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ర్యానైర్ హోల్డింగ్స్ సంస్థ 26.5 బిలియన్ డాలర్లతో రెండో స్థానంలో ఉంది. అమెరికాకు చెందిన సౌత్ వెస్ట్ ఎయిర్‌లైన్స్ విలువ 17.3 బిలియన్ డాలర్లు కాగా.. 17.6 బిలియన్ డాలర్లతో ఇండిగో మూడో స్థానాన్ని ఆక్రమించింది. ఇండిగో షేరు వరుసగా నాలుగో రోజూ 4.73 శాతం లాభపడి 3,806.00 వద్ద ముగిసింది. ఈ క్రమంలో మార్కెట్ విలువ పరంగా మూడో అతిపెద్ద ఎయిర్‌లైన్‌గా ఇండిగో అవతరించింది. గత ఒక్క నెలలోనే ఇండిగో షేరు విలువ దాదాపు 22 శాతం మేర పెరిగింది. గత ఏడాదిలో దాదాపు రెట్టింపైంది. గతేడాది మార్చిలో ప్రపంచ పౌర విమానయాన సంస్థల జాబితాలో విలువ పరంగా 14వ స్థానంలో ఉన్న ఇండిగో ఏడాదిలోనే 10 స్థానాలను మెరుగుపరుచుకుంది. గతేడాది డిసెంబర్‌లో యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌ను అధిగమించిన ఇండిగో.. జనవరిలో ఎయిర్ చైనా, ఫిబ్రవరిలో సింగపూర్ ఎయిర్‌లైన్స్‌ను సైతం దాటేసింది. తాజాగా సౌత్ వెస్ట్ ఎయిర్‌లైన్స్‌ను కూడా దాటేయడం గమనార్హం.

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 3.75	₹ 3.77

బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్	
₹66,100 (22 క్యారెట్లు)	₹72,110 (24 క్యారెట్లు)
చెన్నై	
₹67,050 (22 క్యారెట్లు)	₹73,150 (24 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹89,000

కాంటాక్టుల్లో లేని నంబర్ల నుంచి వచ్చే కాల్స్‌ను గుర్తించేందుకు ఉపయోగించే ట్రూకాలర్ మరో కొత్త ఫీచర్‌తో ముందుకొచ్చింది. వాట్సప్, టెలిగ్రామ్ తరహాలో 'ట్రూ కాలర్ వెబ్'ను తీసుకొచ్చింది. దీనిద్వారా మీ మొబైల్‌ను డెస్క్‌టాప్/ ల్యాప్‌టాప్‌లోనూ సెర్చ్‌చేసి గుర్తుతెలియని నంబర్ల వివ రాలను తెలుసుకోవచ్చు. ప్రస్తుతానికి ఆండ్రాయిడ్ యూజర్ల కోసం ఈ సదుపాయం అందుబాటులోకి వచ్చింది.

బజాజ్ నుంచి కొత్త పల్సర్ బైక్

జనంసాక్షి: ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో 2024 మోడల్ ఎన్ 250ని మార్కెట్లోకి లాంచ్ చేసింది. దీని ధర రూ.1.50 లక్ష లుగా (ఎక్స్‌షోరూమ్) కంపెనీ నిర్ణయించింది. డిజైన్ పరంగా పెద్దగా మార్పులు చేయనప్పటికీ.. హార్డ్‌వేర్, ఫీచర్ల పరంగా కొన్ని మార్పులు చేపట్టింది. గ్లోసీ రేసింగ్ రెడ్, బ్రూక్లిన్ బ్లాక్, పెరల్ మెటాలిక్ వైట్ రంగుల్లో లభిస్తుంది. నవీకరించిన ఎన్ 250 ఫీచర్ల విషయానికొస్తే.. ఇందులో 249సీసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్ అమర్చారు. ఇది 24 21.5బిఎ పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఫైవ్ స్పీడ్ గేర్ బాక్స్ అమర్చారు. ముందువైపు 300డిస్క్ బ్రేక్, వెనకవైపు 230 రియర్ డిస్క్ బ్రేక్ ఇస్తున్నారు. ముందువైపు టెలిస్కోపిక్‌కు బదులుగా బూఆ ఫోర్క్‌ని అమర్చారు. వెనకవైపు మోనోషాక్ ఇచ్చారు. ఈ కొత్త పల్సర్ డ్యూయల్ ఛానెల్ ఎబిఎ డిస్క్ బ్రేక్‌లతో వస్తోంది. రెయిన్, రోడ్, ఆఫ్-రోడ్ అనే మూడు ఇందులో ఉంటాయి. ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్ ఉంది. ఫోన్ కనెక్ట్ చేసుకొనే సదుపాయంతో కొత్త డిజిటల్ డ్యాష్‌బోర్డ్, ఎలోసీడీ యూనిట్ ఇచ్చారు. ఇందులో టర్న్-బై-టర్న్ నావిగేషన్, నోటిఫికేషన్ అలర్ట్, కాల్, ఎస్సెమ్మెస్ అలెర్ట్ ఉన్నాయి. స్పీడోమీటర్‌తో పాటు ఫ్యూయల్ లెవల్, డిస్టెన్స్ టు ఎంప్టీ, మైలేజ్ వంటివి ఇందులో కనిపిస్తాయని బజాజ్ ఆటో తెలిపింది.

జీప్ కంపాస్‌లో నైట్ ఈగిల్ లిమిటెడ్ ఎడిషన్

జీప్ ఇండియా ఈరోజు కంపాస్ మోడల్‌లో నైట్ ఈగిల్ లిమిటెడ్ ఎడిషన్‌ను విడుదల చేసింది. దీని ధర రూ.20.5 లక్షలు ఇవి పరిమిత సంఖ్యలో మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఆసక్తి గలవారు ఆన్‌లైన్‌లో లేదా దగ్గర్లో ఉన్న డీలర్‌షిప్‌ను సంప్రదించి బుక్ చేసుకోవచ్చు. ఈ నైట్ ఈగిల్ ఎడిషన్‌లో బ్లాక్ డ్యుయల్-టోన్ రూఫ్ ప్రామాణికంగా వస్తోంది. ఎక్స్‌టీరియర్ కోసం నలుపు, తెలుపు, ఎరుపు రంగులను కంపెనీ ఆప్షన్‌గా ఇస్తోంది. గ్రిల్, గ్రిల్ రింగులు, డేలైట్ ఓపెనింగ్‌లు, రూఫ్ రెయిల్స్‌కు గ్లాస్ బ్లాక్ ఫినిష్ ఇచ్చారు. డ్యాష్‌క్యామ్, వెనకభాగంలో ఎంటర్‌టైన్‌మెంట్ యూనిట్, ప్రీమియం కార్పెట్ మ్యాట్స్, అండర్‌బాడీ లైటింగ్, యాంబియెంట్ లైట్లు, ఎయిర్ ప్యూరిఫయర్ వంటి అదనపు ఫీచర్లు ఉన్నాయి. యాపిల్ కార్‌ప్లే/ఆం డ్రాయిడ్ ఆటోతో కూడిన 10.1 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, అనలాగ్ డయల్స్‌తో కూడిన ఏడు అంగుళాల డిజిటల్ క్లస్టర్, వైర్‌లెస్ ఛార్జర్, పనోరమిక్ సన్‌రూఫ్, క్రూజ్ కంట్రోల్, స్టార్ట్/స్టాప్ పుష్‌బటన్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ వంటి ఫీచర్లు కూడా వస్తున్నాయి. కంపాస్ నైట్ ఈగిల్ ఎడిషన్ సింగిల్ ఇంజిన్, టూ గేర్ బాక్స్ ఆప్షన్లతో వస్తోంది. 2.0 లీటర్, 4-సిలిండర్, టర్బోఛార్జ్డ్ డీజిల్ ఇంజిన్‌ను పొందుపర్చారు. ఇది 350 ఎన్ఎం టార్క్, 168 హెచ్‌పీ పవర్‌ను విడుదల చేస్తుంది. 6-స్పీడ్ మాన్యువల్, 9-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఆప్షన్లను ఇచ్చారు.

భవిష్యత్ భారత్‌దే

అమెరికా రాయబారి ప్రశంసలు

దిల్లీ/వాషింగ్టన్(జనంసాక్షి): మన దేశ అభివృద్ధి ప్రయాణంపై అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి ప్రశంసలు కురిపించారు. ప్రపంచ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మీరు భవిష్యత్తును చూసి ఆస్వాదించాలనుకుంటే.. అందుకోసం పనిచేయాలనుకుంటే భారత్‌కు రండి. ఈ దేశంలో అమెరికా దౌత్య కార్యాలయానికి నాయకత్వం వహించే గొప్ప అవకాశం నాకు దక్కినందుకు గర్వపడుతున్నా" అని గార్సెట్టి తెలిపారు. భారత్‌తో భాగస్వామ్య బంధానికి అమెరికా ఎంతో విలువనిస్తుందని తెలిపారు. "మేం ఇక్కడికి పాఠాలు బోధించేందుకు రాలేదు. నేర్చుకోవడానికి వచ్చాం" అంటూ ఇరు దేశాల మధ్య పరస్పర అవగాహనను నొక్కి చెప్పారు. భారత్, అమెరికా మధ్య బంధం కొత్త శిఖరాలకు చేరుకుందని అగ్రరాజ్య జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలివాన్ అన్నారు. సాంకేతికత, భద్రతతో పాటు ఇతర రంగాల్లో ఇరు దేశాల మధ్య పరస్పర సహకారం కొనసాగుతోందని వైట్‌హౌస్ మీడియా సమావేశంలో తెలిపారు. అమెరికా గడ్డపై ఖలిస్థానీ ఉగ్రవాది గురపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర కేసులో భారతీయుడిపై అభియోగాలు రావడం.. ఇరు దేశాల మధ్య బంధంపై ప్రభావం చూపించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల వేళ సలివాన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇటీవల ఈ కేసుపై దిల్లీలోని అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి మాట్లాడుతూ.. దర్యాప్తునకు భారత ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు.

పాక్‌లో మళ్లీ వీవీఐపీ సంస్కృతి

ప్రధాని కోసం విమానం దారి మళ్లింపు

లాహోర్(జనంసాక్షి): ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్‌లో ఇటీవల షహబాజ్ షరీఫ్ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఈ క్రమంలోనే ప్రజా సేవలకు విఘాతం కలగకుండా ఉండేందుకు తమ ప్రభుత్వంలో వీఐపీ సంస్కృతిని తొలగిస్తున్నామని స్వయంగా ప్రధానే వెల్లడించారు. అధికారిక కార్యకలాపాల్లో ఎర్ర తివాచీల వినియోగంపై నిషేధం విధించారు కూడా. అయితే, ఇప్పుడు ఆయన విషయంలోనే వీఐపీ కల్చర్‌ను పాటించడం చర్చనీయాంశంగా మారింది. ప్రధాని దిగడం కోసం విమానాన్ని దారి మళ్లించడంతో వందల మంది ప్రయాణికులు అవస్థలు పడ్డారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తోన్న పాక్ సర్కారు.. ఖర్చులు తగ్గించుకోవడంపై దృష్టి పెట్టింది. ఇందులోభాగంగానే ప్రధాని కూడా సామాన్య ప్రయాణికుల విమానంలోనే ప్రయాణిస్తున్నారు. ఇటీవల షహబాజ్ సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఆయనవెంట ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం ఉంది. వీరు పర్యటన ముగించుకుని తిరిగివస్తుండగా.. ప్రధాని దిగడం కోసం ఇస్లామాబాద్ వెళ్లాల్సిన విమానాన్ని లాహోర్ వైపు దారి మళ్లించినట్లు పాక్ మీడియా కథనాలు వెల్లడించాయి. జెడ్డా నుంచి ఇస్లామాబాద్ వెళ్లే పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ విమానంలో ప్రధాని, ఆయన బృందం ప్రయాణించింది. వీరితో పాటు విమానంలో మొత్తం 393 మంది ప్రయాణికులున్నారు. వాస్తవానికి ఈ విమానం సోమవారం రాత్రి 10.30 గంటలకు ఇస్లామాబాద్‌లో దిగాల్సిఉంది. అయితే, దాన్ని దారి మళ్లించడంతో రాత్రి 9.25 గంటలకే విమానం లాహోర్ ఎయిర్‌పోర్టులో దిగింది. దీంతో ప్రధాని సహా 79 మంది అక్కడ దిగిపోయారు. విమానం ఆలస్యమవడంతో ఇస్లామాబాద్ వెళ్లాల్సిన ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. కానీ చేసేదేం లేక.. అందులోనే ఉండిపోవాల్సివచ్చింది. అనంతరం రాత్రి 11.17 గంటలకు విమానం అసలైన గమ్యస్థానానికి చేరుకుంది.

ఆప్ మంత్రి రాజీనామా

దిల్లీ(జనంసాక్షి): దిల్లీ మద్యం పాలసీ కేసులో తమ అధినేత, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుతో సంక్షోభంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. బుధవారం దిల్లీ మంత్రి రాజ్‌కుమార్ ఆనంద్ రాజీనామా చేశారు. కేబినెట్, పార్టీ పదవులను వదులుకున్నారు. ఆయన ఇప్పటివరకు సంక్షేమశాఖ మంత్రిగా ఉన్నారు. పార్టీపై అవినీతి ఆరోపణలు చేస్తూ ఈ ప్రకటన చేశారు. "ప్రజలకు సేవ చేసేందుకు, అవినీతిపై పోరాడాలన్న బలమైన సంకల్పాన్ని చూసి ఆప్‌లో చేరాను. కానీ ఈరోజు ఆ పార్టీనే అవినీతికి అడ్డాగా మారిపోయింది. అందుకే దీనిని వీడాలని నిర్ణయించుకున్నాను" అని రాజ్‌కుమార్ వెల్లడించారు. ఆప్‌లో నాయకత్వ పదవులకు నియామకాల విషయంలో వివక్ష ఉందని ఆరోపించారు. తాను దళితుల కోసం పని చేయలేనప్పుడు ఆ పార్టీలో ఉండటం వృథా అని వ్యాఖ్యానించారు. ఆయన పటేల్ నగర్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కేజ్రీవాల్ అరెస్టు తర్వాత ఒక మంత్రి రాజీనామా చేయడం ఇదే తొలిసారి. మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు ఆప్‌ను కుదిపేస్తోంది. కేజ్రీవాల్, సీనియర్ నేతలు మనీశ్ సిసోదియా, సంజయ్‌సింగ్‌లు ఈ కేసులో అరెస్టయ్యారు. ఇటీవలే సంజయ్ బెయిల్‌పై బయటకు వచ్చారు. మరో కీలక నేత సత్యేందర్ జైన్ కూడా మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన సంగతి తెలిసిందే. అలాగే అవినీతి ఆరోపణల కింద పలువురు నేతలకు దర్యాప్తు సంస్థలు సమన్లు ఇస్తోన్న విషయం విదితమే. మంత్రి రాజ్ కుమార్ ఆనంద్ తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయడంపై ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ స్పందించారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన ఉద్దేశమే తమ పార్టీని అంతం చేయడానికేనని తాము ఇప్పటికే చెప్పామన్నారు. భాజపా ఈడీ, సీబీఐని ప్రయోగించి తమ మంత్రులను, ఎమ్మెల్యేలను చీల్చుతోందని.. ఇది తమందరికీ ఓ పరీక్షలాంటిదన్నారు. ఆనంద్‌ను గతంలో అవినీతిపరుడని పిలిచిన భాజపాలోనే ఇప్పుడు ఆయన చేరబోతున్నారంటూ వ్యాఖ్యానించారు.

విదేశ పార్టీలకు ఆహ్వానం

భారత్‌లో ఎన్నికల ప్రచారం కోసం భాజపా ప్లాన్

జనంసాక్షి: ఈ ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆయా పార్టీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఎన్నికల నేపథ్యంలో ప్రచార తీరును చూసేందుకు విదేశాలకు చెందిన రాజకీయ పార్టీలు త్వరలో భారత్‌కు రానున్నాయి. 25 దేశాలకు చెందిన ఆయా పార్టీలను కేంద్రంలోని భాజపా ఆహ్వానించింది. ఈ ఆహ్వానం మేరకు పార్టీల ప్రతినిధులు త్వరలో భారత్‌ను సందర్శించనున్నారు. ఈ ఎన్నికల్లో భాజపా హ్యాట్రిక్ కొట్టాలని ఆ పార్టీలు ఆకాంక్షిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల స్థాయి, అధికార పార్టీ వ్యూహాలు వంటి అంశాలను అంచనా వేసుకోనున్నాయి. 25 దేశాల రాజకీయ పార్టీలను ఆహ్వానించగా.. వీటిలో ఇప్పటివరకు 13 ఆహ్వానాన్ని అంగీకరించాయి. జర్మనీ, బ్రిటన్, నేపాల్, బంగ్లాదేశ్ తదితర దేశాల్లోని పార్టీ ప్రతినిధులు రానున్నారు. ఇదే ఏడాది అమెరికాలోనూ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడి పార్టీలను ఆహ్వానించలేదని సమాచారం. బ్రిటన్‌లోని కన్జర్వేటివ్ పార్టీ, లేబర్ పార్టీలతో పాటు జర్మనీకి చెందిన క్రిస్టియన్ డెమోక్రాట్లు, సోషల్ డెమోక్రాట్‌లను భాజపా ఆహ్వానించింది. ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా, భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా చేసే ప్రచారాల్లో ప్రతినిధులు పాల్గొనున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా.. ఏప్రిల్ 19 మొదలు జూన్ 1 వరకు మొత్తం 44 రోజులపాటు ఏడు దశల్లో దేశవ్యాప్తంగా పోలింగ్ నిర్వహించనుంది. ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 400 సీట్లు.. 370 స్థానాలను గెలుచుకునే దిశగా కాషాయ పార్టీ గట్టి కసరత్తు చేస్తోంది.

వివరాలు సరైనవేనా?

కేంద్రమంత్రి ఇచ్చిన అఫిడవిట్‌పై ఈసీ వ్యాఖ్య.. పరిశీలించాలని సీబీడీటీకి ఆదేశాలు

దిల్లీ: తిరువనంతపురం లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న భాజపా అభ్యర్థి, కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అఫిడవిట్‌పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయన అఫిడవిట్‌లో పేర్కొన్న వివరాల్లో ఏమైనా తేడాలు ఉన్నాయేమో పరిశీలించాలని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ)ను మంగళవారం ఆదేశించింది. కాంగ్రెస్ పార్టీ చేసిన ఫిర్యాదు మేరకు ఈ ఆదేశాలు వెలువడ్డాయి. "రాజీవ్ చంద్రశేఖర్.. 2021-2022లో పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం కేవలం రూ.680గా మాత్రమే చూపించారు. ఆయన ఉద్దేశపూర్వకంగానే తప్పుడు సమాచారం అందించారు" అని ఈసీకి ఇచ్చిన ఫిర్యాదులో కాంగ్రెస్ ఆరోపించింది. మరోవైపు కేంద్రమంత్రికి ప్రధాన ప్రత్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్.. తనకు రూ.55 కోట్లకుపైగా ఆస్తులు ఉన్నట్లు నామినేషన్ పత్రాల్లో పేర్కొన్నారు.



డీఎంకే, కాంగ్రెస్‌లవి విద్వేషపు రాజకీయాలట!

మనస్తత్వంతో ఉన్న 'ఇండియా' కూటమి అలా చేయగలదా అని ప్రశ్నించారు. తమిళనాడు అభివృద్ధి కోసం పదేళ్లలో రూ.కోట్ల పెట్టుబడులు పెట్టమన్నారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రాల మధ్య వివక్ష చూపిందని ఆరోపించారు. కానీ.. ఎన్డీయే ప్రభుత్వం 'సబ్‌కా సాత్.. సబ్‌కా వికాస్' విజన్‌తో పనిచేస్తోందన్నారు. కుటుంబ పార్టీలు తమ వారసుల భవిష్యత్తు గురించి తప్ప.. సామాన్యుల గురించి ఆలోచించలేవని విమర్శించారు. పేదరిక నిర్మూలన నినాదమిచ్చిన కాంగ్రెస్ ఎన్ని దశాబ్దాలైనా దాన్ని నిర్మూలించలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఎన్డీయే ప్రభుత్వం 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కలిగించిందన్నారు.

లాస్య నందిత సోదరికే టిక్కెట్

అసెంబ్లీ ఎన్నికల సమయంలో సాయన్న కుమార్తె లాస్య నందితకు కేసీఆర్ టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో లాస్య నందిత విజయం సాధించారు. కానీ, ఎన్నికల ఫలితాలు విడుదలైన మూడు నెలల వ్యవధిలోనే లాస్య నందిత ఓఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.

కాంగ్రెస్‌ను పడగొట్టాల్సిన అవసరం మాకు లేదు

రాహుల్, రేవంత్ రెండు నాలుకలు అని విమర్శించారు ఖచ్చితంగా రేవంత్ రెడ్డి కేసులు తప్పించు కోవడం కోసం బీజేపీలో చేరు తారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక్క సీటు కూడా రాదన్న రేవంత్ రెడ్డి తాను విసిరిన ఛాలెంజ్ పట్ల సప్పుడు చేయలేదన్నారు. ఈటలకు ఓటు వేసినా ఇక్కడ ఉండరు.. హుజురాబాద్ వెళ్ళిపోతారని విమర్శనాస్త్రాలు సంధించారు. బీఆర్ఎస్ తరపున బరిలో నిలిచిన లోకల్ అభ్యర్థి రాగిడిని గెలిపించాలని కోరారు. రాముడిని మొక్కుదాం.. బీజేపీని తొక్కుదాం.. అంటూ నినాదాలు చేశారు. రాముడి పేరు చెప్పుకుని రాజకీయం చేసే బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్, ప్రధాని మోదీ ఇద్దరూ కలిసి తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.

నేతన్నలపై చిత్త శుద్ధి ఈ ఐదేళ్లలో కనబడలేదా

ఏ మొహం పెట్టుకొని వస్తున్నావ్ బండి సంజయ్

స్పైరో జిల్లా అధ్యక్షుడు లింగాల సందీప్

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 10, (జనంసాక్షి): ఈ నెల 10వ తేదిన నేతన్నకు అండగా బండి సంజయ్ దీక్ష కార్యక్రమానికి సిరిసిల్ల పట్టణానికి వస్తున్నటువంటి మాజీ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ రాక పై రాజన్న సిరిసిల్ల స్పైరో జిల్లా అధ్యక్షుడు లింగాల సందీప్ ప్రశ్నలు లేవనెత్తాడు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బుధవారం లింగాల సందీప్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడానికి వస్తున్నటువంటి బండి సంజయ్ ఈ ఐదేళ్ల కాలంలో నేతన్నల సమస్యలు కనబడలేవా, ఒకవేళ కనిపించిన కనిపించినట్టు ఉన్నావా, నీకే గనక నేతన్నల పైన చిత్తశుద్ధి, ప్రేమ ఉంటే సిరిసిల్లలో గడపగడపకు తిరిగి నేతన్నల సమస్యలను పార్లమెంటులో వినిపించేలా చేద్దువు. ఈ ఐదేళ్ల కాలంలో కనపడని నేతన్న కష్టాలు నీ పదవి కాలం పూర్తయ్యాక కనపడ్డాయా మళ్ళీ ఓట్ల కోసం నేతన్నల దీక్ష అని కపట నాటకాలు ఆడుతున్నావు అని అన్నావు. ఖబర్దార్ బండి సంజయ్ ఈ ఐదేళ్ల కాలంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల అభివృద్ధి కోసం నువ్వు మాట్లాడిన దాఖలాలు లేనే లేవు. ఈ ఐదేళ్ల కాలంలో ఏడు నియోజకవర్గాలలో ఒక్క నియోజకవర్గం కూడా అభివృద్ధి జరగలేదు. ఈ ఐదేళ్ల కాలంలో నీవల్ల 10 ఏళ్ల అభివృద్ధి ఆగిపోయింది. నువ్వు పార్లమెంట్ సభ్యులు ఉన్నటువంటి ఈ ఐదేళ్లలో విద్యార్థులకు, ఉద్యోగులకు, నేతన్నలకు, పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి అభివృద్ధి జరగలేదు అనేది ఈ పార్లమెంట్ ప్రజలందరికి తెలిసిన సత్యం. ఏం మొహం పెట్టుకొని మళ్ళీ ఓట్లు అడగడానికి వస్తున్నావ్ బండి సంజయ్, ప్రజల పైన ప్రేమ ఉంటే పార్లమెంట్‌లో నీ గలాన్ని వినిపించి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని సమస్యలు పరిష్కారం దిశగా వెళ్తుండే అన్నారు. కేంద్ర ప్రభుత్వం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని రైల్వే బడ్జెట్లో కోత విధిస్తుంటే నీవు ఏం చేశావు. మిస్టర్ బండి సంజయ్ కుమార్ కనీసం మన వాటా కూడా అడగలేని స్థితిలో ఉన్నావు అన్నారు. ఇప్పుడు మళ్ళీ ఓట్లు అడగడానికి ఏ మొహం పెట్టుకొని వస్తున్నావ్ బండి సంజయ్ నువ్వు సిరిసిల్లలో అడుగు పెట్టాలంటే ముందుగా సిరిసిల్ల ప్రజలందరినీ క్షమాభిక్ష అడిగి అడుగుపెట్టు రాబోవు రోజుల్లో సిరిసిల్ల ప్రజలు నీకు ఓట్ల రూపంలో బుద్ధి చెప్తారు ఖబద్దార్ అన్నారు.

అమర కార్మిక యోధుల స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయాలి..

- టీబీజీకేఎస్ స్టీరింగ్ కమిటి చైర్మన్ మిరియాల రాజిరెడ్డి..

గోదావరిఖని, ఏప్రిల్ 10, (జనంసాక్షి) : సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం ప్రాణాలను త్యాగం చేసిన అమర కార్మిక యోధుల స్మారక చిహ్నాన్ని సింగరేణి యాజమాన్యం నిర్మించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిరియాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.134 సంవత్సరాల సింగరేణి సంస్థలో మినుగురు పురుగుల కాంతిలో బొగ్గు తవ్వకం పనులను ప్రారంభించి నేడు ఎల్ఈడీ లైట్లు ద్వారా 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించే స్థాయికి చేరుకున్నదని అన్నారు. సింగరేణి సంస్థ పురోభివృద్ధికి తమ స్వేదం, రక్తాన్ని చిందించిన కార్మికులను ఎల్లకాలం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రపంచ కార్మిక పోరాటాలను మలుపు తిప్పిన మేడే సందర్భంగా బొగ్గు ఉత్పత్తిలో అసువులుబాసిన సింగరేణి కార్మికుల స్మారక కేంద్రం నిర్మించడం గౌరవప్రదంగా ఉంటుందని ఆయన అన్నారు.భావితరాలకు బొగ్గు గనులలో దుర్భర పని పరిస్థితులు, కార్మికుల త్యాగం, విలువలు తెలియజెప్పడానికి దోహదపడుతుందని అన్నారు.ప్రపంచంలోనే ఇతర పారిశ్రామిక దేశాలలో కార్మిక కేంద్రాల అభివృద్ధి నమూనా ఇక్కడ కూడా అమలుపరచడం సబబుగా ఉంటుందని తెలిపారు. 138వ మేడే సందర్భంగా అమరుల స్మారక కేంద్రానికి భూమి పూజ నిర్వహించి, పనులు ప్రారంభించాలని ఆయన సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్మిక నాయకులు నూనె కొమురయ్య, మాదాసి రామమూర్తి, పర్లపల్లి రవి, జహీద్ పాష, పోలాడి శ్రీనివాసరావు, చల్లా రవీందర్ రెడ్డి, గోపి, రాజ్ కుమార్, పాశం శ్రీనివాసరెడ్డి, పల్లె సురేందర్, పులిపాక శంకర్, శేషగిరి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సహకరించాలి : జిల్లా కలెక్టర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (జనంసాక్షి) : ప్రశాంత వాతావరణంలో పార్లమెంటు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అందరు నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేయవలసినదిగా జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ కోరారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు చంద్రమోహన్, శ్రీనివాస్ రెడ్డి ,అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి లతో కలిసి నోడల్ అధికారులతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి, అనుమతులు, ఫిర్యాదుల పై స్పందించుట, అక్రమ డబ్బు,మద్యం,కానుకల వంటివి స్వాధీన పరచుకొనుట, పోస్టల్ బ్యాలెట్, ఈ.వి.ఏం.ల తరలింపు తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థి చేసే ప్రతి ఖర్చు లెక్కలో చూపవలసి ఉంటుందని అన్నారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలో ప్రధానంగా ముందస్తుగా అనుమతులు లేని వాహనాలు, సభలు, సమావేశాలు, లౌడ్ స్పీకర్ లతో పాటు డబ్బు, మద్యం, బహుమతులు తరలించుటపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కోడ్ ఉలంఘన, అక్రమ డబ్బు, మద్యం తరలింపులపై కేసులు నమోదు చేసి రోజు వారి నివేదికలు సమర్పించాలని సూచించారు. సి విజిల్ యాప్ ద్వారా వస్తున్న ఫిర్యాదులపై తక్షణమే ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలకు సమాచారమందించాలని, కంట్రోల్ రూమ్ సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని అన్నారు. ట్విట్టర్, ఫేస్ బుక్, వాట్స్ ఆప్, యూ ట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాలలో వస్తున్న అసత్య వార్తలకు తక్షణమే స్పందించి అట్టి వార్తలు వ్యాప్తి చెందకుండా చూడాలన్నారు. చెల్లింపు వార్తలపై దృష్టిపెట్టాలని, కరపత్రాలు, ఫ్లెక్సీలు వంటివి ముంద్రించే విషయంలో ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 127-ఏ సూచనలు పాటించాలన్నారు. ఎన్నికల ప్రచార ప్రకటనలు, ప్రచార అంశాలు, ఎల్.ఈ.డి. డిస్ప్లే తదితర వాటికి ఎంసిఎంసి ద్వారా అనుమతులు జారీ చేయాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే డివిజన్ ల వారీగా ఈ.వి.ఏం. లను క్లోస్డ్ కంటైనెర్ లో తరలించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. బ్యాలెట్ యూనిట్ ద్వారా ఓటు వేసే విధానంపై పట్టణ ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, పోలీసు సిబ్బంది తదితరులకు అవసరమైన వాహనాలు సిద్ధం చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబందించిన ప్రక్రియ సోమవారం నాటికి పూర్తిచేయాలన్నారు. ఎన్నికల విధులు కేటాయిచిన వారికి ఎలాంటి మినహాయింపు లేదని, హాజరు కానీ వారికి షో కాజ్ నోటీసులు జారీచేస్తామని. ఉద్యోగులు ఎవ్వరు రాజకీయ పార్టీల సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాలలో పాల్గొనరాదని హెచ్చరించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వికలాంగుల కోసం వీల్ చైర్ సిద్ధంగా ఉంచాలన్నారు. ఎన్నికల నిర్వహణ పై ప్రకటన వెలువడిన నాటి నుండి నేటి వరకు 50 లక్షల నగదుతో పాటు 41 లక్షల విలువగల మద్యం స్వాదీనం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులుగా గోపాల్ జి తివారి, పొలిసు పరిశీలకులుగా దీపక్ భార్గవ్ ను ఎన్నికల కమీషన్ నియమించిందని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు వరదా రెడ్డి , శ్రీనివాస్, అంబాజీ, శ్రీనివాస్ రెడ్డి, రాజారామ్, ఏ..ఓ. మసూర్ అహ్మద్, ఎన్నికల పర్యవేక్షకులు ప్రేమ్ కుమార్, ఇందిరా ప్రియదర్శిని, జ్యోతి, స్వప్న, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాశీ పుణ్య జలాన్ని ఎమ్మెల్యే దంపతులకు అందజేత..

గోదావరిఖని, ఏప్రిల్ 10, (జనంసాక్షి) : ఇటీవల ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దేశంలోని పలు ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించిన విషయం విధితమే. దేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రాల్కెన ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ ఘాట్ వద్ద త్రివేణి సంగమం అయిన గంగ, యమున, సరస్వతీ, హనుమాన్ టెంపుల్, కాశీలోని కాశీవిశ్వేశ్వర స్వామి, కాశీ గంగా, కాల భైరవ టెంపుల్, మహామృత్యుంజయ టెంపుల్, వరాహి మాత టెంపుల్, సాక్షి వినాయక టెంపుల్, గంగా హారతి, హరిశ్చంద్ర ఘాట్, రాజా ఘాట్, మనికర్ణిక ఘాట్‌తోపాటు కాశీ సుమారు అన్ని ఘాట్లను సందర్శించారు. అదేవిధంగా గయాలోని విష్ణు టెంపుల్ వద్ద గల విష్ణు పాదాలను, వటాహవృక్షంను, బుద్ధునికి జ్ఞానోదయం అయిన బుద్ధ గయా టెంపుల్‌కు వెళ్లి బుద్ధిని దర్శించుకొని, బుద్ధునికి జ్ఞానోదయం అయిన వృక్షాన్ని సందర్శించారు. ఆయా ప్రాంతాలను దర్శించుకొని వచ్చిన సందర్భంగా కాశీలోని పుణ్య జలాన్ని, మహా మృత్యుంజయ టెంపుల్ వద్ద గల బావిలోని మృత్యుంజయ జలాన్ని, అక్కడి నుంచి తెచ్చిన తీర్థ ప్రసాదాలను రామ గుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మనాలీ ఠాకూర్ దంపతులకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి దంపతులకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ అందించారు.అదేవిధంగా కార్పొరేటర్లకు, రాజకీయ నాయకులకు, వివిధ కుల సంఘాల నాయకులకు జలాన్ని అందజేసినట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ తెలిపారు.

జిల్లా అధ్యక్షులుగా బెందె నాగభూషణంగౌడ్..

గోదావరిఖని, ఏప్రిల్ 10, (జనంసాక్షి) : గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా గోదావరిఖని పట్టణంలోని మారుతినగర్‌కు చెందిన బెందె నాగభూషణంగౌడ్‌ను రాష్ట్ర కమిటీ నియమించింది.బెందె నాగభూషణం గౌడ్ గత 30 సంవత్సరాల నుండి గౌడ కులస్తుల, గీత కార్మికులు సమస్యల పరిస్కారం కోసం పోరాడుతున్నందున వారి సేవలు మరింత కులం కోసం పనిచేయాలని జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగింది.ఈ నియామకం మళ్లీ జిల్లా మహాసభలు జరిపే వరకు జిల్లా అధ్యక్షులు గా కొనసాగడం జరుగుతుంది.ఇప్పటి వరకు జిల్లా అధ్యక్షులుగా ఉన్న చేపూరి శ్రీనివాస్‌గౌడ్‌ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగింది.

నేడు ఖనిలో పూలే 197వ జయంతి..

గోదావరిఖని, ఏప్రిల్ 10, (జనంసాక్షి) : సామాజిక మార్పు దళిత వర్గాల చైతన్యానికి కృషిచేసిన మహాత్మాజ్యోతి రావు పూలే 197వ జయంతిని గోదావరిఖని పట్టణంలో రాజేష్ థియేటర్ వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నిర్వహిస్తున్నట్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు వెల్లడించారు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు పులిమోహన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ,జాతీయ కార్యదర్శి, కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, జిల్లా కో కన్వీనర్లు, శనిగరపు రామస్వామి ఇరుగురాల కృష్ణయ్య,, దుబాసి బొందయ్య, పోగుల రంగయ్య, గద్దల శశిభూషణ్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్, బూడిద మహేందర్, కో కన్వీనర్లు పంజా అశోక్, గొర్రె నర్సింగరావు తెలిపారు, ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లను రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తుందని, ఈ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ , రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డాక్టర్ బంగి అనిల్ కుమార్ ముఖ్య అతిథులుగా, హాజరవుతున్నారని విశిష్ట అతిథులుగా నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు, కొంకటి లక్ష్మీనారాయణ, తో పాటు, ఈ కార్యక్రమంలో, మాజీ మంత్రి, కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు, కోరు కంటి చందర్, సోమారపు సత్యనారాయణ, కాసిపేట లింగయ్య, మాజీ మేయర్, జాలి రాజమణి, కార్పొరేటర్లు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వివిధ బీసీ కుల సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు, అన్ని వర్గాల నాయకులను ఆహ్వానించినట్లు వారు తెలిపారు. వివిధ దళిత,అణగారిన వర్గాలను, బీసీ సంఘాలను కలుపుకొని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆధ్వర్యంలో,జన సమీకరణ కు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు, ఈ నెల 11న గురువారం ఉదయం 10 గంటలకు గోదావరిఖని పట్టణంలోని రాజేష్ థియేటర్ వద్ద జరిగే మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతో కార్యక్రమానికి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ టికెట్ పై పునర్ పరిశీలన చేయాలి

పెద్దపల్లి,ఏప్రిల్ 10(జంనసాక్షి) : పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ విషయంలో కేసీఆర్ పునర్ పరిశీలించాలి టిఆర్ఎస్ నాయకుడు పార్టీ ఇచ్చిన ప్రతీ కార్యక్రమంలో పాల్గొనే వ్యక్తి పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గంలోని ఏడు నియోజక వర్గాలలో పరిచయాలు ఉన్న వ్యక్తి కెసిఆర్ ఏ పథకం తీసుకొచ్చిన దాన్ని ప్రజలకు తీసుకపోయి బాటల రూపంలో వ్యక్తపరిచే మొదటి నాయకుడు కొంకటి లింగమూర్తి పెద్దపల్లి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ జిల్లా కమిటీ సభ్యునిగా మూడు సంవత్సరాలు పని చేసి జిల్లాలో ఎస్సీలపై జరుగుతున్న అన్యాలపై వ్యక్తి పేపర్ స్టేట్మెంట్ ఇచ్చి ఎందరికో న్యాయం చేసిన వ్యక్తికి కరోనా టైం లో కూడా కూరగాయలు నిత్యవసర వస్తువులు పంచిన వ్యక్తి సురక్ష వికలాంగుల సంఘంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా ఉన్నారు.కెసిఆర్ మరొకసారి ఆలోచించి పెద్దపల్లి ఎంపీ టికెట్ కొంకటి లింగమూర్తి మాదిగ కి ఇవ్వాలని టిఆర్ఎస్ ఉద్యమకారుడు నాగుల మల్యాల నరసింహ చారి అప్పన్నపేట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇరుగురాల అంజయ్య అప్పన్నపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.

ఉచిత శిక్షణ కోసం స్పాట్ అడ్మిషన్లు

- జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి నాగలైశ్వర్

- ఎస్సీ ఉద్యోగార్థులకు మూడు నెలల పాటు ప్రత్యేక శిక్షణ

పెద్దపల్లి, ఏప్రిల్ 09 (జంనసాక్షి) : ఏప్రిల్ 10 నుంచి 16 వరకు ఉద్యోగ నియామకాల కొరకు రెసిడెన్షియల్ ఫౌండేషన్ కోర్సులో ఉచిత శిక్షణ కోసం స్పాట్ అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగలైశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన వివిధ ఉద్యోగ నోటిఫికేషన్ లలో ఉచిత శిక్షణ 100 మంది షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగుల కోసం మూడు నెలల పాటు ప్రత్యేక ఉచిత ఫౌండేషన్ కోర్స్ ఏప్రిల్ 1 నుంచి ప్రారంభించామని, ఇందులో భాగంగా ఏప్రిల్ 10 నుంచి స్పాట్ అడ్మిషన్లు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి, అర్హత గల ఎస్సీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఏప్రిల్ 16 లోపు స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థులకు ప్రవేశం ఉంటుందని, ఆసక్తిగల అభ్యర్థులు స్టడీ, కుల, ఆదాయ సర్టిఫికెట్, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాల కొరకు 9010136407, 9908261045 ఫోన్ నెంబర్ ల నందు సంప్రదించాలని నాగలైశ్వర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వాహనాలు తనఖీ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు

పెద్దపల్లి, ఏప్రిల్ 10 (జంనసాక్షి) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లి వద్ద బుదవారం పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనాల పెండింగ్ చాలావ్ లు, వాహన పేపర్లు, తనిఖీలు చేపట్టి పెండింగ్ ఉన్న చాలాన్ లు కట్టించారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి ట్రాఫిక్ ఎస్ఐలు సహదేవ్ సింగ్, దత్తుప్రసాద్ శర్మ , ఏ ఎస్ ఐ తిరుపతి రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

రుద్రంగి మండల బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్

కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు



రుద్రంగి ఏప్రిల్ 10 (జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీలో చేరిన రుద్రంగి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొమిరె శంకర్,మండల రైతు బంధు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు,సింగిల్ విండో డైరెక్టర్ కేసిరెడ్డి నర్సారెడ్డి వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పార్లమెంట్ ఎన్నికల వేళ రుద్రంగి మండలం బీఆర్ఎస్ కు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. అలాగేమాజీ ఎంపీటీసీలు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిలో మోతే నర్సయ్య, అల్లూరి లచిరెడ్డి,పోగుల నర్సయ్య,నాగులపెల్లి సంతోస్ రెడ్డి,దాసరి గంగారజం, లింగం పల్లి నర్సయ్య,మామిడిపెల్లి నర్సయ్య, గంగం రాజారెడ్డి అనంతరం వారు మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరడం జరిగిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడు తూమ్ జలపతి, గ్రామ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి,తర్రే మనోహర్, చెలుకల తిరుపతి,గండి నారాయణ,ఎర్రం గంగా నర్సయ్య,ఇప్ప మహేష్,సూర యాదయ్య, శ్రీనివాస్, లింగం, సంతోష్ రెడ్డి, సంజీవ్, రవి,జనార్ధన్, గంగాధర్, పడల శ్రీనివాస్, దిలీప్, సన్నీ, వినయ్, అభిలాష్, శ్రీనివాస్, అశోక్,సునీల్, కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

లారీలు.. క్వారీలు నాయన్నోళ్లు ఆధారాలు చూపించాలే..!

- నిరాధార ఆరోపణలు చేసి ప్రజల నుంచి దూరం చేసిండ్లు..!
- వంద రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రజలు ఆలోచించాలే
- ప్రెస్‌మీట్ లో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

మంథని, (జనంసాక్షి) : పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యేగా, జెడ్పీ చైర్మన్‌గా పని చేసిన తనపై కాంగ్రెస్ నాయకులు లేని పోని ఆరోపణలు చేశారని, ఈ ప్రాంతంలోని ఇసుక క్వారీలు, లారీలన్నీ తనవేనని బదనాం చేశారని, ఇసుక క్వారీలు, లారీల ఆధారాలు చూపించాలని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. బుధవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదంలో ఒకసారి ఎమ్మెల్యేగా, మరోసారి జెడ్పీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించానని, ఆనాడు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత హైదరాబాద్‌కు మకాం మార్చకుండా ఇక్కడే ఉంటూ ప్రజలతో కలిసి వారికి తనవంతు సేవలు అందించానని అన్నారు. ప్రజలకు సేవ చేయడాన్ని జీర్ణించు కోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు నాటి నుంచి మొన్నటి వరకు తనపై అసత్యపు ఆరోపణలు చేశారని అన్నారు. ఈ ప్రాంతంలో నడుస్తున్న ఇసుక క్వారీలన్నీ తనవేనని, లారీలన్నీ తనవేనని ప్రచారం చేసి ప్రజలను మభ్య పెట్టారని అన్నారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న క్వారీలే ఇప్పుడు నడుస్తున్నాయని, ఆనాడు ఇసుక క్వారీలు, ఇసుకకు సంబంధించి డబ్బులు ప్రభుత్వ ఖజానాకు చేరేవని, కానీ ఈనాడు అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని అన్నారు. ఇటీవల కాలంలో భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్, కాటారం, మంథని, ముత్తారం మండలాల్లోని ఇసుక క్వారీల నుంచి అక్రమంగా తరలివెళ్లున్న అనేక లారీలను పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నారని ఆయన అన్నారు. అక్రమ ఇసుక రవాణా ఏ ప్రభుత్వం, ఎవరి హయాంలో జరుగుతుందో ప్రజలు అర్థం చేసుకోవాల న్నారు. ఆనాడు తనపై అసత్య ప్రచారం చేశారని, ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో తనపై చేసిన ఆరోపణలను ఎందుకు రుజువు చేయడం లేదని ప్రశ్నించారు. కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించి తనను దూరం చేయాలన్నదే కాంగ్రెస్ నాయకుల లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి అధికారం అప్పగిస్తే వంద రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. తన గన్‌మెన్‌లు పోయిన వెంటనే తనపై దాడులు చేస్తారని ఆరోపించారు. ప్రజలు చైతన్యవంతులై తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించాలని కాంగ్రెస్సోళ్లను ప్రశ్నించాలని ఆయన కోరారు.

నితీశ్‌రెడ్డి ఆదుర్స్

ఆల్‌రౌండర్, తెలుగు ఆటగాడు నితీష్ కుమార్ రెడ్డి సంచలన రికార్డు నమోదు చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో హాఫ్ సెంచరీ, ఓ వికెట్, ఓ క్యాచ్ అందుకున్న తొలి అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా చరిత్ర సృష్టించాడు. గత 16 సీజన్లలో ఈ ఘనతను ఏ అన్‌క్యాప్‌డ్ ప్లేయర్ కూడా సాధించలేకపోయాడు. ఐపీఎల్ 2024లో భాగంగా మంగళవారం ముల్లన్‌పూర్ వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో నితీష్ ఈ రికార్డు నెలకొల్పాడు. పంజాబ్ కింగ్స్‌పై నితీశ్ రెడ్డి 37 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 64 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో మూడు ఓవర్లలో ఓ వికెట్ (జితేష్ శర్మ) పడగొట్టి.. 33 రన్స్ ఇచ్చాడు. ఇక భువనేశ్వర్ కుమార్ బౌలింగ్‌లో ప్రభసిమ్రాన్ సింగ్ ఇచ్చిన క్యాచ్ అందుకున్నాడు. దాంతో ఐపీఎల్‌లో హాఫ్ సెంచరీ, వికెట్, క్యాచ్ అందుకున్న తొలి అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా నిలిచాడు. అంతేకాదు ఐపీఎల్‌లో హాఫ్ సెంచరీ చేసిన రెండో పిన్న వయస్కుడిగా కూడా నిలిచాడు. 20 ఏళ్ల 319 రోజుల వయసులో నితీశ్ ఫిఫ్టీ చేయగా.. ప్రియం గార్గ్ 19 ఏళ్ల 307 రోజుల వయసులో ఈ ఘనత అందుకున్నాడు.

స్పిన్నర్లపై ఎటాక్ చేయాలని ముందే అనుకున్నా.. పంజాబ్ కింగ్స్ పేసర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారని, అందుకే తాను దూకుడగా ఆడేందుకు ఎక్కువగా ప్రయత్నించలేదని సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్, తెలుగు ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి తెలిపాడు. స్పిన్నర్లు వచ్చాక వారిపై ఎటాక్ చేయాలని తాను ముందే అనుకున్నానని చెప్పాడు. దక్షిణాఫ్రికా స్టార్ పేసర్ కగిసో రబాడ బౌలింగ్‌లో తాను సిక్స్ కొట్టడంను ఎప్పటికీ మరిచిపోలేనని నితీశ్ రెడ్డి పేర్కొన్నాడు. ఐపీఎల్ 2024లో భాగంగా మంగళవారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ గెలవడంతో నితీశ్ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. నితీశ్ చెలరేగడంతో 39/3 ఉన్న హైదరాబాద్ స్కోరు చివరికి 182కు చేరుకుంది. పంజాబ్ కింగ్స్‌పై నితీశ్ రెడ్డి 37 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 64 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో ఒక వికెట్ కూడా పడగొట్టాడు. మూడు ఓవర్లలో ఓ వికెట్ పడగొట్టి.. 33 రన్స్ ఇచ్చాడు. ఆల్‌రౌండ్ షో చేసిన నితీశ్.. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. ఈ సందర్భంగా నితీశ్ రెడ్డి మాట్లాడుతూ.. 'సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడం ఆనందంగా ఉంది. ఈ ప్రదర్శన నాకు పెద్ద బూస్ట్ లాంటిది. ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగా. నాపై నాకు పూర్తి నమ్మకం ఉండాలని నాకు నేనే చెప్పుకున్నా' అని తెలిపాడు. 'పంజాబ్ కింగ్స్ సీమర్లు అద్భుతంగా బౌలింగ్ వేశారు. అందుకే దూకుడగా ఆడేందుకు ఎక్కువగా ప్రయత్నించలేదు. స్పిన్నర్లు వస్తారని నాకు తెలుసు. వారిపై దాడి చేయాలని ముందే అనుకున్నా. ఆ ప్రణాళిక ప్రకారమే ఆడాను. కగిసో రబాడ బౌలింగ్‌లో సిక్స్ కొట్టడం ఎప్పటికీ మరిచిపోలేను. టోర్నీలో పేసర్లు స్లో బౌన్సర్లతో ఇబ్బంది పెడుతున్నారు. వాటిని ఎదుర్కోవడం చాలా కష్టం. నేను బౌలింగ్ చేసేటప్పుడు కూడా ఇలానే బంతులేశా. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో ఇలానే ఆడాలనుకుంటున్నా. జట్టు కోసం అత్యుత్తమంగా ఆడేందుకు ప్రయత్నిస్తా' అని నితీశ్ రెడ్డి తెలిపాడు.



ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 2 పరుగుల తేడాతో పంజాబ్ కింగ్స్‌ను ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. నితీశ్ రెడ్డి (64బీ 37 బంతుల్లో 4ఐ4, 5ఐ6) హాఫ్ సెంచరీ చేశాడు. పంజాబ్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ (4/29) నాలుగు వికెట్స్ పడగొట్టాడు. లక్ష్య ఛేదనలో పంజాబ్ 6 వికెట్లకు 180 పరుగులు చేసింది. శశాంక్ సింగ్ (46 నాటౌట్‌బీ 25 బంతుల్లో 6ఐ4, 1ఐ6), అశుతోష్ శర్మ (33 నాటౌట్‌బీ 15 బంతుల్లో 3ఐ4, 2ఐ6) రాణించారు. భువనేశ్వర్ కుమార్ (2/32), ప్యాట్ కమిన్స్ (1/22) కట్టడి చేశారు.

టీ20 వరల్డ్ కప్ టీమ్‌లో విరాట్‌కు స్థానం సుస్తిరమే

విరాట్ కోహ్లీ అభిమానులకు గుడ్ న్యూస్.. ఐపీఎల్ సీజన్ 17లో టాప్ స్కోరర్‌గా వెలుగొందుతున్న టీమిండియా రన్ మెషిన్‌కి రానున్న టీ20 ప్రపంచకప్ జట్టులో చోటు దక్కడం ఖాయమని తెలుస్తోంది. సూపర్ ఫామ్‌లో ఉన్న కోహ్లీని ప్రపంచకప్ జట్టులోకి తీసుకోవాలని బీసీసీఐ నిర్ణయించినట్లు సమాచారం. టీ20 ప్రపంచకప్ నుంచి వైదొలగేందుకు విరాట్ కోహ్లీని ఒప్పించాలని సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్‌కు బీసీసీఐ కార్యదర్శి జే షా సూచించినట్లు గతంలో వచ్చాయి. అయితే ఈ బాధ్యత నుంచి అగార్కర్ వెనక్కి తగ్గారు.

దీని తర్వా త, జై షా రోహిత్ శర్మతో ఈ విషయాన్ని లేవనెత్తినట్లు మాజీ క్రికెటర్ కీర్తి ఆజాద్ వెల్లడించాడు. అయితే కోహ్లీ టీ20 ప్రపంచకప్ జట్టులో కచ్చితంగా ఉండాలని రోహిత్ శర్మ బీసీసీఐకు గట్టిగా చెప్పినట్లు కీర్తి ఆజాద్ తెలిపారు. దీంతో ఐపీఎల్‌లో విరాట్ కోహ్లీ ప్రదర్శన ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని బీసీసీఐ సెలక్షన్ కమిటీ భావించింది. అందుకు తగ్గట్టే ఇప్పటివరకు ఐపీఎల్ లో 5 మ్యాచ్‌ల్లో 316 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, రెండు అర్ధ సెంచరీలు ఉన్నాయి. తద్వారా ఈ సీజన్ లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. మిగిలిన మ్యాచ్‌ల్లోనూ కోహ్లీ రాణిస్తే ఇక టీ 20 ప్రపంచకప్ లో కోహ్లీ స్థానానికి ఢోకా లేదని తెలుస్తోంది.

టీ20 ప్రపంచకప్‌కు విరాట్ కోహ్లీని ఎంపిక చేయాల్సిన అవసరం బీసీసీఐకి ఎదురైంది. ఎందుకంటే సూపర్ ఫామ్ లో ఉన్న కోహ్లీని ఏ కారణం చేతనైనా జట్టు నుంచి తప్పించలేం. అందువల్ల అతడు టీ20 ప్రపంచకప్‌కు ఎంపిక కావడం ఖాయమని బీసీసీఐ వర్గాలు తెలిపాయని క్రిక్‌బజ్ నివేదించింది. ఈ నేపథ్యంలో జూన్ 1 నుంచి ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్‌కు ఎంపికయ్యే భారత జట్టులో విరాట్ కోహ్లీ కనిపిస్తాడని చెప్పొచ్చు. అలాగే కింగ్ కోహ్లీకి ఇదే చివరి టీ20 ప్రపంచకప్. మరి కోహ్లీ ప్రపంచకప్ గెలుస్తాడో లేదో చూడాలి.

ప్రపంచకప్‌లో పాల్గొనే టీమ్ ఇండియా ఆటగాళ్ల పేర్లు (అంచనా): రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా

'క్లాసెన్' మెరుపు స్టంపింగ్..

క్రికెట్‌లో స్పిన్నర్ల బౌలింగ్‌లో కీపర్స్ స్టంపింగ్ చేయడం మాములే. స్పిన్ బౌలింగ్‌లో స్టంప్స్‌కు దగ్గరగా ఉండి.. స్టంపింగ్ చేస్తుంటారు. ఫాస్ట్ బౌలింగ్‌లో స్టంప్స్‌కు దగ్గరగా.. వికెట్ కీపింగ్ చేయడం చాలా అరుదు. అందులోనూ స్టంపింగ్ చేయడం అంటే మామూలు విషయం కాదు. అయితే దక్షిణాఫ్రికా స్టార్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్.. ఫాస్ట్ బౌలింగ్‌లో మెరుపు స్టంపింగ్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఐపీఎల్ 2024లో భాగంగా మంగళవారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కీపర్ క్లాసెన్ మెరుపు వేగంతో స్టంపింగ్ చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ పేసర్ భువనేశ్వర్ కుమార్.. ఇన్నింగ్స్ ఆరంభంలో స్వింగ్‌తో పంజాబ్ కింగ్స్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. భువీ స్వింగ్‌ను ఎదురుకునేందుకు పంజాబ్ కెప్టెన్ శిఖర్ ధావన్ ఫ్రంట్ ఫుట్‌కు వచ్చి షాట్‌లు ఆడాడు. ఇది గమనించిన సన్ రైజర్స్ సారథి ప్యాట్ కమ్మిన్స్.. కీపర్ హెన్రిచ్ క్లాసెన్‌ను స్టంప్స్‌కు దగ్గరగా ఉండమని సూచించాడు.

ఐపీఎల్ 2025 మెగా వేలంలోకి రోహిత్

ఐపీఎల్ 2024 ప్రారంభం నుంచి ముంబై ఇండియన్స్ జట్టులో జరగకూడదని విషయాలు ఎన్నో జరిగాయి. హార్దిక్ పాండ్యా తిరిగి ఎంఐలో చేరడం.. రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తప్పించడం.. జట్టులోని అంతర్గత గొడవలు.. ప్లేయర్లు రెండు విభాగాలుగా విడిపోవడం.. ఇలా ఒకటేమిటి.. చెప్పుకుంటూ పోవాలే గానీ కథలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి తరుణంలో మరో ఆసక్తికర చర్చ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. ఇటీవల లక్నో జట్టు కోచ్ జస్టిన్ లాంగర్ చేసిన కామెంట్స్.. రోహిత్ శర్మ వచ్చే ఏడాది ఐపీఎల్‌కు ఆ ఫ్రాంచైజీ తరపున ఆడతాడనే దానికి ఊతమిస్తున్నాయ్. ముంబై జట్టును విడిచిపెట్టి ఐపీఎల్ 2025 మెగా వేలంలోకి వెళ్లాలని రోహిత్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇక అనూహ్యంగా ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మను వచ్చే సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ దక్కించుకోవాలని ఉవ్విళ్లూరుతున్నట్టు సమాచారం. అతడి కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధమవుతున్నట్టు టాక్. ఆ జట్టు కోచ్ జస్టిన్ లాంగర్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం. ఓ ఇంటర్వ్యూలో లక్నో కోచ్ జస్టిన్ లాంగర్‌ను 'ఐపీఎల్ మెగా వేలంలో ఏ ఆటగాడిని మీరు సొంతం చేసుకోగలరు' అని ఇంటర్వ్యూయర్ అడగ్గా.. రోహిత్ శర్మను కచ్చితంగా ముంబై నుంచి ట్రేడ్ చేసుకుంటామని.. నాకు తెలిసి ఈ డీల్ మీరే కుదుర్చగలరని నవ్వుతూ సమాధానమిచ్చాడు లాంగర్.

ఐయామ్ హాటీ.. ఐయామ్ నాటీ.. రవిశాస్త్రి పోస్టు వైరల్

ముంబై: టీమిండియా మాజీ క్రికెటర్, కోచ్ రవిశాస్త్రి.. తన ఎక్స్ అకౌంట్‌లో చేసిన పోస్టు ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఐయామ్ హాటీ, ఐయామ్ నాటీ, ఐయామ్ సిక్స్‌టీ.. అంటూ ఆ పోస్టుకు క్యాప్షన్ ఇచ్చాడు. దీంతో క్రికెట్ ఫ్యాన్స్ ఆ పోస్టు ఏంటో అర్థం చేసుకోలేక కన్‌ఫ్యూజ్ అవుతున్నారు. ప్రస్తుతం ఐపీఎల్‌కు కామెంట్రీ ఇస్తున్న రవిశాస్త్రీ.. ఫుల్ బిజీగా ఉన్నారు. ఆయన చేసిన ఆ చమత్కారపూరిత పోస్టుపై మాత్రం క్లారిటీ లేదు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆ పోస్టు .. బహుశా ఓ యాడ్‌కు చెంది ఉంటుందని అంచనా వేస్తున్నారు. కొత్తగా ఓ యాడ్ కంపెనీతో రవిశాస్త్రి సంతకం చేశారని, బహుశా ఆ కంపెనీ యాడ్ అయి ఉంటుందని కొందరు భావిస్తున్నారు.

తొలి ప్రయత్నంలో ఎఫ్ఎంజీఈకి అర్హత

- **కిర్గిస్తాన్ లో ఎంజీబీఎస్ పూర్తిచేసిన భారత విద్యార్థులు**
- **ఈ- వింగ్స్, ప్రోసియం ఆధ్వర్యంలో అభినందన**

హైదరాబాద్, ఏప్రిల్ 10 (జనంసాక్షి) : ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ లైసెన్సింగ్ పరీక్ష(ఎఫ్ఎంజిఈ)లో అర్హత సాధించిన భారతీయ విద్యార్థులను ఈ-వింగ్స్ ఎంబీబీఎస్ అబ్రాడ్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో సన్మానించారు. హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హోటల్ లో బుధవారం జరిగిన ఈ అభినందన సభలో తెలంగాణా ఆర్ఎంపీ డాక్టర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.వెంకట్ రెడ్డి, శ్రీ వశిష్ట గ్రూప్ ఏపీ అండ్ తెలంగాణ వంశీ చంద్ర పాల్గొని విద్యార్థులను అభినందించారు. కిర్గిస్థాన్ లో ఎంబీబీఎస్ పూర్తి చేసిన వారిలో 80 శాతం విద్యార్థులు తొలి ప్రయత్నంలోనే అర్హత సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రోసియం సీఈఓ జి. భాను ప్రకాష్ మాట్లాడుతూ.. ఎంబీబీఎస్ లో సీట్ రాని భారతీయ విద్యార్థులకు కిర్గిస్థాన్‌లోని కిర్గిజ్ స్టేట్ మెడికల్ అకాడమీ మంచి అవకాశాలు కల్పిస్తోందని, ఈ ఫలితాలే నిదర్శనమని తెలిపారు. ఎంబీబీఎస్ పట్టాతో స్వదేశానికి వస్తున్న భారతీయ విద్యార్థులను, అందులోను తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను చూసి ఒక తెలుగు వాడిగా గర్వపడుతున్నానని తెలిపారు. అరైజ్ అకాడమీ డైరెక్టర్ ఎండి. ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ.. నిష్ణాతులైన భారతీయ అధ్యాపకులతో కిర్గిస్థాన్ లోని కిర్గిజ్ స్టేట్ మెడికల్ అకాడమీ లో ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థులకు ఎఫ్ఎంజిఈ శిక్షణ ఈ- వింగ్స్ సంస్థ తో కలిసి అందిస్తున్నామని తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం ఎఫ్ఎంజీఈలో అర్హత సాధించిన విద్యార్థులను ఈ-వింగ్స్ సంస్థ జ్ఞాపికలతో సత్కరించింది.

తల్లితండ్రులకు భరోసాను కల్పిస్తూ విదేశాలలో వైద్య విద్యను అభ్యసించడానికి కావాల్సిన అవకాశాలను తమ సంస్థ అందిస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వైద్యవృత్తిలోకి రావాలనుకుంటున్న విద్యార్థులకు అండగా ఉంటామని ఈ-వింగ్స్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. కిర్గిజ్ స్టేట్ మెడికల్ అకాడమీ, కిర్గిస్థాన్‌లో ఎంబీబీఎస్‌తో పాటు ఎఫ్ఎంజిఈ శిక్షణ భారతీయ ప్రొఫెసర్లతో ఇప్పించడం వల్లే ఉత్తమ ఫలితాలు సాధించినట్టు విద్యార్థులు వివరించారు. విదేశాల్లో ఎంజీబీఎస్ పూర్తి చేయడానికి ఇది మంచి వేదికని విద్యార్థులు, తల్లిదండ్రులు వివరించారు.

ముస్లిం సమాజానికి శుభాకాంక్షలు: ఎంపీ రవిచంద్ర

హైదరాబాద్, ఏప్రిల్ 10 (జనంసాక్షి) : రంజాన్ పర్వదినం (రమదాన్,ఈద్ ఉల్ ఫితర్) సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణలోని ముస్లిం సమాజానికి, తెలంగా ణకు చెందిన దేశవిదేశాలలో నివసిస్తున్న,స్థిరపడిన ముస్లిం సోదరసోదరీ మణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల మాసం క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, క్షమ, దయ, ఉపకారం, సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తుందని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.పవిత్ర ఖురాన్ అవతరించిన మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఉంటూ ఆధ్యాత్మిక చింతనతో ప్రత్యేక ప్రార్థనలు, దానధర్మాలు చేస్తుంటారన్నారు.తెలంగాణ సమాజం మత సామరస్యానికి పెట్టినది పేరని ఆయన వివరించారు.ముస్లింలు తమ ఉపవాస దీక్షలు విరమించి భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

పక్కా ప్రణాళికతో త్రాగు నీటి సరఫరా చేపట్టాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

ములుగు ప్రతినిధి,ఏప్రిల్10(జనం సాక్షి): పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలనీ, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు.బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌళిక వసతుల ఏర్పాటుపై, వడదెబ్బ తగలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్‌లు పి.శ్రీజ, సిహెచ్ మహేందర్‌లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, వేసవికాలం పూర్తి చేసుకొని వర్షాలు పడే వరకు త్రాగునీటి సరఫరా అంశంపై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో త్రాగునీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళిక,నీటి సరఫరా లో ఎదురవుతున్న సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలు,నీటి పునరుద్ధరణ వివరాలు తెలియజేయాలని అన్నారు. త్రాగునీటి సంబంధించి ప్రజలు ఎక్కడ ఆందోళనలు చేయాల్సిన అవసరం లేకుండా చూసుకోవాలని సీఎస్ తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు అంశాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధర పై పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు అంశంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే త్వరితగతిన సంబంధిత రైతుకు చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలకు కనీస మౌలిక సదుపాయాల ఏర్పాటు పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని,ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు.వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వడ దెబ్బకు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించామని, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు అవసరమైన మేర అందుబాటు లో ఉంచామని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు హమాలీలను,రవాణా వ్యవస్థను సిద్ధం చేసుకున్నామని అన్నారు.జిల్లా లో త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వడదెబ్బ నియంత్రణకు పాటించాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేస్తున్నామని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చేపట్టాల్సిన పనులపై అంచనా నివేదికలు తయారికి చర్యలు తీసుకోవడం జరుగు తుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు,ఎస్ఈ మల్లేశం,ఎస్పీ డెవలప్మెంట్ ఈడి తుల రవి,సివిల్ సప్లై మేనేజర్ రాంపతి,డిఆర్డిఏ శ్రీనివాస్ కుమార్,డీఈవో పాణిని, డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య,మత్స్యశాఖ అధికారి శ్రీపతి ,డిపిఓ స్వరూప,డిసిఓ సర్దార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్‌గా పొన్నం అశోక్ గౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 10 (జనంసాక్షి) : తనను టీపీసీసీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్‌టిఐ చైర్మన్‌గా నియమించినందుకు ఏఐసీసీ, టీపీసీసీ నాయకత్వానికి పొన్నం అశోక్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఏఐసీసీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కార్యదర్శు లు రోహిత్ చౌదరీ, విష్ణునాథ్, మంత్రులు, జాతీయ కార్యదర్శి విపుల్ మహేశ్వరి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

వంశపారంపర్య కంటి వ్యాధులపై కేంద్రీకరణ

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ అవగాహనా ప్రచారం

హైదరాబాద్, ఏప్రిల్ 10 (జనంసాక్షి) : వంశపారంపర్య కంటి వ్యాధులు (హెరిడిటరీ ఐ డీజీసెస్ - హెచ్ఈడి) పేరు సూచిస్తున్నట్లుగా తల్లితండ్రులనుంచి వారి పిల్లలకు సంక్రమించే జన్యుపర సమస్యలు. ఈ వ్యాధులు రెటీనా, కార్నియా, లెన్స్, మరియు కంటి నరంతో సహా వివిధ కంటి భాగాలను ప్రభావితం చేస్తాయి. హెచ్ఈడి బలహీనమైన దృష్టి, కంటిలో పెరిగిన ఒత్తిడి, లేదా పగలు లేదా రాత్రి సమయాలలో చూడటంలో ఇబ్బందికి దారితీయగల కంటి సమస్యలను ఆవరిస్తుంది. హెచ్ఐడి ఉదాహరణలలో పుట్టుకతో వచ్చే కార్నియా సంబంధిత పారదర్శకతలు కూడా ఉంటాయి. ఇందులో పిల్లలు కార్నియల్ మచ్చలు, జన్మసిద్ధ శుక్లాలు, జన్మసిద్ధ గ్లకోమా, మరియు రెటినిటిస్ పిగ్మెంటోసాతో పుడతారు. చికిత్స చేయకుండా వదిలేస్తే, ఈ సమస్యలు వ్యక్తి జీవన నాణ్యతను ప్రభావితం చేయగలవు, అంధత్వానికి కూడా దారితీయగలవు. తీవ్రతలో మరియు పురోగతిలో వంశపారంపర్య కంటి వ్యాధులు (హెచ్ఈడి) మారుతూ ఉండవచ్చు. ఈ సమస్యలను నిర్వహించడంలో మరియు దృష్టిని పరిరక్షించడంలో త్వరిత గుర్తింపు, చికిత్స, మరియు మార్గనిర్దేశం చాలా కీలకం. వారికి రాగల ప్రమాదాన్ని అంచనా వేయడానికి మరియు వారి కంటి ఆరోగ్యంగురించి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి కుటుంబ చరిత్రలో హెచ్ఈడి ఉన్న వ్యక్తులకు జన్యుపర సలహా సంప్రదింపులు సూచించబడవచ్చు. అదనంగా, భవిష్యత్తులో గర్భధారణలద్వారా వ్యాధి వచ్చే ప్రమాదాన్నిగురించి తల్లితండ్రులకు ఉండే ఆందోళనలను పరిష్కరించడంలో జన్యుపర సలహా సంప్రదింపులు సహాయపడతాయి. రక్తసంబంధీకులలో వివాహాలు సాధారణంగా జరిగే ప్రాంతాలలో, హెచ్ఈడి సంబంధిత జన్యుపర లోపాలు సంక్రమించే ప్రమాదం ఎక్కువగా ఉండవచ్చు. ఇది హెచ్ఈడిగురించి అవగాహన పెంచడం మరియు జీవితకాల పరిణామాలను తగ్గించడానికి త్వరితంగా గుర్తించే పద్ధతులను పాటించడం ప్రాధాన్యతను నొక్కిచెప్తున్నది.

ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్. ఎస్.ఎం.హుసేని

హైదరాబాద్, ఏప్రిల్ 10 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులకు, రాష్ట్ర ప్రజలకు టిఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్. ఎస్.ఎం.హుసేని (ముజీబ్) ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యావత్ భారత దేశంలో నివసించే అన్ని కులమతాల ప్రజలు సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని, భారతదేశం అన్ని రంగంలో మరింత ముందుకు వెళ్లాలని అకాంక్షిచారు.

కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు తథ్యం

కరువుకు కారణం నాటి కెసిఆర్ ప్రభుత్వమే

- కావాలనే తప్పుదోవ పట్టించే నాటకాలు
- బిఆర్ఎస్‌పై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం
- మెదక్ ఎంపీగా నీలం మధు ముదిరాజ్‌ను గెలిపించాలని విన్నపం

మెదక్, ఏప్రిల్10 (జనంసాక్షి) : రైతుల పంటలు ఎండిపోవడానికి కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మంత్రి కొండా సురేఖ విమర్శించారు. గత ఏడాదిగా ప్రణాళిక లేకుండా నాటి ప్రభుత్వం ప్రవర్తించినందువల్లనే కరువు వచ్చిందని అన్నారు. అవినీతి అక్రమాలు వెలుగు చూడడంతో బిఆర్ఎస్ తప్పించుకునే క్రమంలో కరువు డ్రామాలు ఆడుతోందని అన్నారు. రైతులకు కరువు ఎలా, ఎప్పుడు వస్తుందో తెలియని అమాయకులు కారని అన్నారు. కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మెదక్ పార్లమెంట్ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఆమెతోపాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, సంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు నిర్మల గౌడ్ తదితరులు హాజరయ్యారు.

రైతుల పంటలు పండుతున్నాయంటే కారణం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన నాగార్జునసాగర్ సాగర్ ప్రాజెక్టుతోనే అన్నారు. రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. గత కేసీఆర్ ప్రభుత్వం వాళ్ల కుటుంబం, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల కోసమే పని చేసిందన్నారు. గత ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు. మరోసారి మోసం చేసేందుకు కేసీఆర్ ప్రజల వద్దకు వస్తున్నారని, ఆయన మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి తీరుతుందన్నారు. అనంతరం బల్మూరి వెంకట్ మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని, అందుకు ఎన్ఎస్‌యూఐ క్రియాశీలకంగా పని చేయాలని అన్నారు.

పార్లమెంట్ ఎన్నికలో కూడా మనం చేసిన పోరాటాలు, అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన ఉద్యోగాలు, అమలు చేసిన 6 గ్యారెంటీలు, ఇచ్చిన నోటిఫికేషన్స్ ని ప్రజల వరకు చేర్చాలన్నారు. అలాగే కేంద్ర కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టో ని కూడా ప్రజల వరకు చేరేలా పని చేయాలన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

- జనగామ జిల్లా జాయింట్ కలెక్టర్ రోహిత్ సింగ్

పాలకుర్తి ఏప్రిల్ 10 (జనంసాక్షి) : మే నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు వివిధ రాజకీయ పార్టీలు సహక రించాలని జనగామ జిల్లా జాయింట్ కలెక్టర్, బి.రోహిత్ సింగ్ అన్నారు. బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలో గల తాసిల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలతో నాయకులతో ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో రాజకీయ పార్టీలు ఘర్షణ వాతావరణం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకు సహకరించాలని తెలిపారు. 85 సంవత్సరాల వయసు పైబడిన వయోజనులకు వారి ఇంటి వద్దనే బ్యాలెట్ ఓటింగ్ నిర్వహిస్తామని అన్నారు. ఈనెల 22 తర్వాత అర్హులైన వారు దరఖాస్తు చేసుకున్నట్లయితే , మే మూడవ తేదీ వరకు వారికి బ్యాలెట్ ఓటింగు పేపర్ అందిస్తామని తెలిపారు. సభలు సమావేశాలు నిర్వహించుకునేందుకు ముందస్తుగా'సువిధ' లో 48 గంటల ముందు దరఖాస్తు చేసుకుంటే పర్మిషన్ ఇస్తామని అన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు ఈ ఎన్నికలలో తమ విలువైన ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తాసిల్దార్ తీరం దాస్ వెంకటేశం , కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరి భార్గవ్, గోనె మహేందర్, నలమాస రమేష్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, పాము శ్రీనివాస్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చిట్యాల సోమన్న, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు దుంపల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కెటిఆర్ పోస్ట్‌కు సమంత కామెంట్

- వైరల్‌గా మరిన పోస్ట్

హైదరాబాద్, ఏప్రిల్10 (జనంసాక్షి) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియాలో చాలా యాక్టీవ్‌గా ఉంటారు. రాజకీయ పరంగానే కాదు.. సామాజికంగా, అత్యవసరమైన వారి అభ్యర్థనలకు సైతం స్పందిస్తుంటారు. అయితే, తాజాగా కేటీఆర్ ఓ ఇంట్రస్టింగ్ పోస్ట్ చేశారు. ఆ పోస్ట్‌కు సినీ నటి సమంత కామెంట్ చేశారు. దాంతో ఆ పోస్ట్ కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సమంత కామెంట్‌కు నెటిజన్లు సమాధానాలు ఇస్తున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తరువాత కేటీఆర్.. నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు సైతం ఉండటంతో నిత్యం సభలు, సమావేశాల్లో పాల్గొంటున్నారు. మరోవైపు.. అధికార పక్షం నుంచి వస్తున్న విమర్శలు, ఆరోపణలు, కేసులను ఎదుర్కొంటూ బిజీ బిజీగా గడిపేస్తున్నారు. ఈ క్రమంలో ఇన్‌స్టాగ్రమ్‌లో కేటీఆర్ ఒక పోటో షేర్ చేశారు. చుట్టూ జనాల మధ్య తాను చిరునవ్వులు చిందిస్తూ ఉన్న ఫోటోను పోస్ట్ చేశారు కేటీఆర్. ఆ ఫోటోకు క్యాప్షన్ కూడా పెట్టారు. 'జీవితం మిమ్మల్ని ఎలాంటి పరిస్థితుల్లోకి నెట్టినా.. చిరునవ్వుతో ఎదుర్కోవాలి' అంటూ క్యాప్షన్ పెట్టారు. కేటీఆర్ ఫోటోకు ఫస్ట్ కామెంట్ సమంత చేసింది. కేటీఆర్ షేర్ చేసి ఫోటోను లైక్ చేయడమే కాకుండా.. ఆ ఫోటోకు 'నమస్తే' ఎమోజీని కామెంట్‌గా పెట్టింది సమంత. దీంతో ఈ ఫోటో కాస్తా వైరల్ అయ్యింది. సమంత కామెంట్‌పై నెటిజన్లు రకరకాల కామెంట్స్, అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

మాదిగ జాతికి ఒక్క టిక్కెట్ కూడా ఇవ్వరా?

- గతంలో సిఎం మాదిగలను దూరం పెట్టలేదు
- మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు

హైదరాబాద్, ఏప్రిల్10 (జనంసాక్షి) : తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో మాదిగ జాతికి కాంగ్రెస్ పార్టీ ఒక్క టికెట్ కూడా కేటాయించకపోవడం దురదృష్టకరమని ఆ పార్టీ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలను అంటరానివారిగా చూడొద్దని రేవంత్ రెడ్డిని మోత్కుపల్లి హెచ్చరించారు. చాలా బారువెక్కిన హృదయంతో మాట్లాడుతున్నాను. నీతి నిజాయితీగా బతికిన నేను ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని పార్టీలో చేరాను. నాకు ఎమ్మెల్యే టికెట్ రాకపోయినా బాధపడలేదు. కానీ మొత్తం మాదిగ జాతిని దూరం పెట్టడం దురదృష్టకరం. 17 లోక్‌సభ స్థానాల్లో మూడు ఎస్సీలకు రిజర్వ్ చేయబడ్డాయి. వాటిలో ఒక్క సీటు కూడా మాదిగలకు కేటాయించలేదు. మాదిగ కులానికి సీట్లు లేవన్నట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదు. ఇలా మమ్మల్ని దూరం పెడితే కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు ఏంటి..? అని మోత్కుపల్లి ప్రశ్నించారు. నేను చాలా మంది ముఖ్యమంత్రులను చూసాను. కానీ రేవంత్ రెడ్డిలా మాదిగలను దూరం పెట్టినవాళ్లను చూడలేదు. సీఎంను, మంత్రులను అడుగుతున్నా.. మీకిది న్యాయమేనా..? కేసీఆర్ మాదిగలకు టికెట్లు ఇచ్చారు. కానీ కాంగ్రెస్ ఎందుకు మాదిగలను దూరం పెడుతోంది. ఇది కాంగ్రెస్‌కు నష్టం చేస్తుంది. రేవంత్ రెడ్డికి అన్నగా ఈ మాట చెబుతున్న.. ఎవరో చెప్పిన మాటలు విని మాదిగలకు అన్యాయం చేయొద్దు. మాదిగలకు టికెట్లు ఇవ్వకపోవడం చారిత్రాత్మక తప్పు. రేవంత్ రెడ్డి ఆలోచించుకొని, తన తప్పును సరిదిద్దుకోవాలని మోత్కుపల్లి నర్సింహులు సూచించారు. మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై మాట్లాడుదామంటే సీఎం నాకు సమయం ఇవ్వడం లేదు. మాదిగ జాతికి న్యాయం చేయండి. నేను మానసికంగా కృంగిపోతున్నా. మాదిగలకు జరుగుతున్న అన్యాయం చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయి. ఒకే కుటుంబంలో రెండు, మూడు టికెట్లు ఇవ్వాల్సిన అవసరం ఏముంది.? ఒక్క సీటుకు కూడా మా మాదిగలు అర్హులు కారా..? మాదిగ కులానికి పార్లమెంట్‌లో కూర్చునే అవకాశం కల్పించండి. మమ్మల్ని అంటరానివారిగా చూడొద్దు. తాను వరంగల్ ఎంపీ సీటు కోసం దరఖాస్తు చేసుకున్నా అని మోత్కుపల్లి పేర్కొన్నారు.

రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండ సురేఖ

వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 10 (జనం సాక్షి) : రంజాన్ పండుగ (ఈద్-ఉల్-ఫితర్) ను పురస్కరించుకొని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా చేపట్టే ఉపవాస దీక్షలు, ఖురాన్ పఠనం, పేదవారికి దానం వంటి కార్యక్రమాలు స్వీయ క్రమశిక్షణను, జీవితం పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగిస్తాయని మంత్రి అన్నారు. మనుషుల్లో సహనం, కరుణ, త్యాగం, పరోపకారం వంటి మానవీయ విలువలను రంజాన్ పండుగ పెంపొందిస్తుందని మంత్రి తెలిపారు. ముస్లింల సంక్షేమానికి, వారి వికాసానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. తెలంగాణ గంగా జమునా తెహజీబ్ ను కాపాడుకోవటంలో ప్రజలంతా కుల, మతాలకు అతీతంగా ఏకమై విద్వేష రాజకీయాలకు బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా మంత్రి సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు. అల్లా దయతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు.

కాంగ్రెస్‌లో గ్రూపులే రేవంత్‌కు చిక్కులు

- సొంత గ్రూపు ప్రయత్నాల్లో సిఎం రేవంత్
- బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు

హైదరాబాద్, ఏప్రిల్10 (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీలో రేవంత్‌రెడ్డికి కంఫర్ట్‌గా లేదని.. ఆయన సొంత దుకాణం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్‌ని ఓడించే ప్రయత్నం చేస్తున్నారని స్వయంగా సీఎం చెబుతున్నారని.. వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నారని స్వయంగా రేవంత్ అనుకుంటున్నారన్నారు. పీసీసీ పదవి వేరే.. సీఎం పదవి వేరేనన్నారు. సీఎం పదవి కోసం పదిమంది పోటీపడుతున్నారని.. సెకండ్ పొజిషన్ కోసం కాంగ్రెస్‌లో పోటీపడుతున్నారన్నారు. భట్టి బీ ట్యాక్స్ అని కాంగ్రెస్ వాళ్లే లీకులు ఇచ్చారన్నారు. చంద్రబాబుకు, రేవంత్‌కు సేమ్ పోలికలు ఉన్నాయన్నారు. ఎల్లో కాంగ్రెస్, గ్రీన్ కాంగ్రెస్, గాంధీ కాంగ్రెస్ పేరుతో మూడు గ్రూప్‌లు ఉన్నాయని.. 25 మందితో తన వర్గం ఎమ్మెల్యేలకు తోడుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తెచ్చుకోవాలని రేవంత్ చూస్తున్నారన్నారు. రేవంత్‌కు పోటీగా 25 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని ఉత్తమ్ కామెంట్ చేశారని.. సీఎం స్థాయిలో ఉండి కుట్ర చేస్తున్నారనడం ఆయన రేవంత్ అసమర్థతకు నిదర్శనమన్నారు. గేట్లు ఓపెన్ చేసినా, విండోలను ఓపెన్ చేసినా ఎవరు కాంగ్రెస్‌లోకి వెళ్లడం లేదన్నారు. రేవంత్ రెడ్డికి కాంగ్రెస్‌లో కంఫర్ట్ లేదని.. సొంత దుకాణం కోసం రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారన్నారు. గేట్లు ఎత్తేమని చెబుతున్నారు కదా.. ఎక్కడ ఎమ్మెల్యేలు? అంటూ ప్రశ్నించారు. తాము గేట్లు ఎత్తాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ పార్టీని ఎవరు ఏమి చేయాల్సిన అవసరం లేదని.. వాళ్ల మధ్య విభేదాలే వాళ్లను వీక్ చేస్తాయన్నారు. తమ మా ఎమ్మెల్యేలు ఎవరితో టచ్‌లో లేరని.. బీజేపీ ప్రజలను నమ్ముకుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో వాళ్లలో వాళ్లే కొట్టుకుంటారన్నారు. ప్రభుత్వం కూలిపోతుందని.. ముఖ్యమంత్రి వెంట భారీ వ్యవస్థ ఉన్నప్పటికీ కుట్ర జరుగుతుందని రేవంత్ అంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఐదుగురు షిండేలు ఉన్నారని.. రేవంత్ రెడ్డి ప్లాన్ ఏ అంటే పార్టీలో ఉంటే.. నా వెంట ఎంత మంది వస్తారు ప్లాన్ బీ అంటే.. పార్టీ నుంచి బయటకు వచ్చి సొంతంగా దుకాణం పెట్టుకుంటే ఎంత మంది వస్తారు ? అన్నారు.

ఎన్నికలయ్యాక బిఆర్ఎస్‌తో రేవంత్ మిలాఖత్

- బిజెపి ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్10 (జనంసాక్షి) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారబోతున్నాయని అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్‌తో చేతులు కలుపుతారంటూ సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్‌తో కలసి సొంత దుకాణం పెట్టుకోవటానికి రేవంత్ రెడీగా ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు.

నర్సింహులపేట ఎస్ఐ సతీష్‌పై కేసు

- విలేకరిపై దాడి కేసులో మానవహక్కుల కమిషన్ చర్యలు

మహబూబాబాద్, ఏప్రిల్10 (జనంసాక్షి) : తెలంగాణ ఎస్‌హెచ్‌ఆర్‌సిలో నర్సింహులపేట ఎస్ఐ సతీష్ పై కేసు నమోదు అయ్యింది. అకారణంగా ఒక పత్రిక విలేఖరి, అతని సోదరుడిపై దాడి చేసి చేతులు విరగ్గొట్టిన నర్సింహులపేట ఎస్.ఐ గంధ్రాతి సతీష్ పై మానవ హక్కుల కమిషన్ ఎట్టకేలకు కేసు నమోదు చేసింది. నర్సింహులపేట మండలం నర్సింహపురం గ్రామానికి చెందిన మేకరబోయిన నాగేశ్వర్ అయన తమ్ముడు బ్రమ్మేష్ గత నెల 27 నా ఇచ్చిన ఫిర్యాదుపై ఈ మేరకు కేసు నమోదైంది. అలాగే జర్నలిస్ట్ నాగేశ్వర్ చేతులు విరగొట్టినందున మరో కేసును మోదు చేసినట్లు పేర్కొంది. గత నెల 15 తేది రాత్రి ఎస్. ఐ దాడి చేసి గాయపరిచి వారి మీదే అక్రమ కేసు పెట్టడని బాధితులు మేకరబోయిన నాగేశ్వర్, మేకరబోయిన బ్రమ్మేశ్ లు హక్కుల సంఘంనకు ఫిర్యాదు చేశారు. ప్రాథమిక విషయాలు పరిశీంచి మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట ఎస్ఐ గంధ్రాతి సతీష్ పై కేసు మానవ హక్కుల ఉల్లంఘన కేసు నమోదు చేసినట్లు తమకు సమాచారం వచ్చినట్లు బాధితులు తెలిపారు. రాష్ట్ర డిజిపి, జిల్లా ఎస్పీకి ఈ మేరకు సమాచారం ఇచ్చారు. నర్సింహులపేట ఎస్.ఐ గంధ్రాతి సతీష్ ఒక జర్నలిస్ట్, అతని సోదరుడిపై ఇద్దరిపై దాడి చేసి సుమారు 25 రోజులు అయిన ఎలాంటి చర్యలు పోలీస్ శాఖ చేపట్టకపోవడపై తెలంగాణ ప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి. వై. గిరి ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పిర్యాదు చేయడం జరిగింది. తక్షణమే నిందితుడు అయిన ఎస్. ఐ పై పోలీస్ కేసు నమోదు చేసి విచారణ జరుపాలని, బాధితులకు 10 లక్షలు నష్ట పరిహారం ఇచ్చి, పెట్టిన ఆక్రమ కేసును విరామించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మానవ హక్కుల కాలరాసిన ఎస్. ఐ పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఇప్పటికే రాష్ట్ర, జిల్లా పోలీసులను కోరామని డి. వై. గిరి తెలిపారు.

మంచి నీటి సమస్య లేకుండా చూడాలి

- కలెక్టర్ భవేష్ మిశ్రా
- జనంసాక్షి వార్త కు స్పందన

జనంసాక్షి
అయ్యా మంచి నీళ్లు ప్రభో
నాచారం ఎస్సీ కాలనీ వాసుల కష్టాలు

మల్లూర్, ఏప్రిల్ 10 (జనంసాక్షి) : ఏప్రిల్ 08వ తేదీన జనంసాక్షి దిన పత్రికలో ప్రచురించిన అయ్యా మంచినీళ్లు ప్రభో వార్తకు స్పందించి ఈ రోజు నాచారం, అన్సాన్ పల్లి, రుద్రరాం గ్రామాలలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పర్యటించి వేసవి కాలంలో మంచి నీటి సమస్య తాలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి అవినాష్, ఎం పిడివో శ్యాం సుందర్, తహసీల్దార్ రవికుమార్,ఆర్ బ్ల్యూ ఎస్ ఏఇ హారిక,గ్రామ పంచాయతీ కార్యదర్శులు వెన్నెల,రమేష్, రాంచరణ్, తదితరులు పాల్గొన్నారు.

రూ.151 చెల్లిస్తే ఇంటికే రాములోరి కల్యాణ తలంబ్రాలు



ములుగు ప్రతినిధి, ఏప్రిల్10(జనంసాక్షి): శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవ తలంబ్రాలను భక్తులకు అందజేయాలని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది.గతేడాది మాదిరిగానే ఈసారి కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో రాములోరి కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇళ్ల వద్దకు చేరవేసే పవిత్ర కార్యానికి ఆర్టీసీ శ్రీకారం చుట్టింది.ఎంతో విశిష్టత కలిగిన ఈ తలంబ్రాలు కోరుకునే భక్తులు టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల్లో రూ.151 చెల్లించి, వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది అని అధికారులు తెలిపారు.శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు టీఎస్ఆర్టీసీ హెూం డెలివరీ చేస్తుంది. భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను ఆ సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ ఆవిష్కరణ చేసిన విషయం తెలిసిందే.తలంబ్రాల బుకింగ్‌ను ఎండీ సజ్జనార్? ప్రారంభించడం జరిగింది.ములుగు జిల్లా కార్గో రాకేష్ 7396692796,వెంకటాపూర్ జహీర్ భాషా సెల్ 8297237036 ను సంప్రదించండి కార్గో బుక్ చేసుకోండి.

ఎమ్మెల్యే సంజయ్‌కు కెసిఆర్ పరామర్శ

జగిత్యాల, ఏప్రిల్10 (జనంసాక్షి) : జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా సంజయ్ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చారు. ఎమ్మెల్యే తండ్రి, ప్రముఖ న్యాయవాది హనుమంత రావు(85) ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో హనుమంతరావు న్యాయవాదిగా పనిచేశారు. ఎంతోమంది పేదలకు న్యాయ సహాయం అందించారు. ఇక కేసీఆర్ వెంట హరీశ్‌రావు, వేముల ప్రశాంత్ రెడ్డితో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

కొప్పులకు సింగరేణిలో నిరసన సెగ

పెద్దపల్లి, ఏప్రిల్ 10 (జనంసాక్షి) : మాజీ మంత్రి, బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు నిరసన సెగ తగిలింది. రామగుండం సింగరేణి ఏరియా గోదావరిఖని 1వ బొగ్గు గనిపై ఎన్నికల ప్రచారానికి వెళ్లారు కొప్పుల. కార్మికులను కలిసి ఓట్లు అడిగేందుకు వెళ్లిన కొప్పులను సమస్యలపై నిలదీశారు మహిళా కార్మికులు.సింగరేణిలో మహిళా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు సమస్యలు ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించకుండా మళ్ళీ ఎలా ఓట్లు అడిగేందుకు వచ్చారని నిలదీశారు. దీంతో కొప్పుల ఈశ్వర్ అక్కడి నుంచి వెనుదిరిగారు. పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, కాంగ్రెస్ నుంచి గడ్డం వంశీ కృష్ణ పోటీ చేస్తున్నారు. బీజేపీ నుంచి గోమాస శ్రీనివాస్ పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105